REGD No. H 18 విడిప్రతి 0-25 పై. 10-6-66 శుక్రవారం

ఉదయాదిత్య

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 23

ఏ. సి. ది సమస్యేకాదు

ముఖ్యమంత్రి ఎదుర్కోవలసింది, తట్టుకోవలసింది సంజీవరెడ్డినే!

ఎటూ తేల్చుకోలేక కాంగ్రెస్‌వాదుల అయోమయస్థితి!

(మా హైదరాబాదు విలేఖరి)

వ్యవసాయం సిటిపారుదల మంత్రి ఏ. సి. ని మంత్రివర్గంనుండి తొలగిస్తున్నారు, ఇది రేపో ఎల్లుండో జరిగిపోతుందన్న వుకార్లు రాజధానంతటా అది సోమవారాల్లో దట్టంగా వ్యాపింది విలేఖర్లను నానా యాతనలు పెట్టాయంటే నమ్మండి.

దానికితోడు ముఖ్యమంత్రి ఆదివారం మధ్యాహ్నం గవర్నరును రాజభవనంలో కలుసుకొని గంటన్నరకు పైగా సంభాషించారు. అక్కడినుంచి నేరుగా దేవరకొండ వెళ్లిపోయారు.

నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో ఆదివారం సాయంత్రం సభను ఏర్పాటు చేసింది అక్కడి వందాయతీసమితి అధ్యక్షుడు నారాయణరెడ్డి. ఈ నారాయణరెడ్డి



అక్కడి వందాయతీసమితి అధ్యక్షుడు. బహిరంగసభ నేర్పాటు చేసింది సమితి వారైనా అచ్చం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలోనూ వుద్దేశించబడి వినియోగించబడింది. అందులో ప్రసంగించిన వారిలో ముఖ్యమంత్రి మినహా అందరూ కమ్యూనిస్టులను విమర్శిస్తూ దుయ్యబట్టుతూ ప్రసంగాలు చేశారు.

ఈ సభ జరగడానికి రెండురోజులు ముందుగా ప్రభుత్వ సమాచార శాఖవారు విలేఖరులను అనకట్ట కావలసిందనిన్నీ, వారికి సమాచారశాఖావాహనాలు ఏర్పాటు చేస్తున్నామనిన్నీ శెలవడమే కాక ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ఒక ముఖ్యమైన ప్రకటనేదో చేయబోతున్నారనిన్నీ ధ్వనించేటట్టు ఆహ్వానాలు వంపిందారు. భోజనాదిసౌకర్యాలుకూడా ఏర్పాటు చేశారని అందులో పేర్కొనడంవల్ల ఇలాంటి అవకాశాలకొరకే నిరీక్షించే పలువురు

—కొరవ 12 వ పేజీలో

ముఖ్యమంత్రి మొదటి విజయం

సంజీవరెడ్డిగారి ఫోక్ అదేశం: సభ్యుల పెడచెవి!

కౌన్సిల్ అభ్యర్థుల సెలక్షన్‌కథ

(మా రాజకీయ పరిశీలకుడు)

ఆంధ్రకాంగ్రెస్‌లో నూతనాధ్యాయం ప్రారంభమైంది. ముసుగులో వుండిన నీలం సంజీవరెడ్డి–ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారల విభేదాలు బహిరంగమైపోయాయి. సంజీవరెడ్డిగారితో ప్రారంభమైన పర్లపోరాటంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి మొదటివిజయం సాధించారు. కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయంలో హైదరాబాదులో ప్రారంభమైన పోరు, ఇప్పుడు ఢిల్లీకి మారింది.

బ్రహ్మానందరెడ్డిగారితో సామరస్య సంప్రతింపులకు ఢిల్లీకి పిలిచిన శ్రీ సంజీవరెడ్డి: అభ్యర్థుల నిర్ణయంలో కమిటీ సభ్యులకు బెలిఫోక్‌లో అదేశాలిచ్చినట్లు; కొందరు వాటిని పెడచెవిని పెట్టినట్లు ఒకవదంతి వినవస్తున్నది.



అంధ్ర రాజకీయాలలో ఈవారం వరిణామాలు అనూహితమైనవి కాకపోయినా, శరవేగంతో మార్పుచెందినవని మాత్రం చెప్పకతప్పదు. శ్రీ నీలం సంజీవరెడ్డి–ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారల మధ్య అంతరంగికంగా పొడసూపిన విభేదాలు,ఇంత శ్రీఘ్రగతిని బహిరంగసంఘర్షణకుదారితీస్తుందని ఎవ్వరూ వూహించలేకపోయారు. అనూహితమైన విషయాలు సంభవమైనప్పుడు వుండే సంచలనం, మామూలు సంఘటనలప్పుడు వుండదు. అందువల్లే ఈ వారంలో అంధ్రదేశం రాజకీయంగా మంది "పెన్షన్"లో పడిపోయింది.

కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయంసంజీవరెడ్డి వర్గ బలాబలాలనిరూపణకు రంగాన్ని కల్పించింది. వైటకు ఏ. సి. సుబ్బారెడ్డి, నూకలరామచంద్రారెడ్డిగారలు కనవడినా, వారిని వడిపేది నీలం సంజీవరెడ్డిగారే

—కొరవ 6 వ పేజీలో

విద్యార్థులకు గొప్ప అవకాశము

మా ఫ్యాక్టరీ ఆధ్వర్యయిజమెంటుకొరకుగాను విద్యార్థులకు అవసరమగు నోటుబుక్కులు, గ్రాఫ్ బుక్కులు, బౌండుబుక్కులు సరుకు వున్నంతవరకు ఈ క్రింద కనుపరచిన ధరలకు 15–6–66 నుండి మా షో రూములో విక్రయము సకు సిద్ధముగా యున్నవని తెలుపుటకు సంతసించుచున్నాము.

ఎక్సర్‌సైజు నోటుబుక్కులు:

40 పేజీలు బుక్కు 1-కి 0–09 పైసలు
60 పేజీలు బుక్కు 1-కి 0–14 ,,
80 పేజీలు బుక్కు 1-కి 0–18 ,,
120 పేజీలు బుక్కు 1-కి 0–27 ,,

బౌండు నోటుబుక్కులు:

2 క్వయర్లు బుక్కు 1-కి 0-30 పైసలు
3 క్వయర్లు బుక్కు 1-కి 0-40 ,,
4 క్వయర్లు బుక్కు 1-కి 0–50 ,,
5 క్వయర్లు బుక్కు 1-కి 0–60 ,,
6 క్వయర్లు బుక్కు 1-కి 0–70 ,,
200 పేజీలు బుక్కు 1-కి 0–70 ,,
300 పేజీలు బుక్కు 1-కి 1–00 ,,
పెద్ద గ్రాఫు బుక్కు 1-కి 0–30 ,,

రాయలసీమ పౌరులకు మా సేవ

మా కాంట్రాక్టరుల, శ్రేయోభిలాషుల కోర్కెననుసరించి రాయలసీమ ప్రాంతీయులకు ప్రత్యేకించి తిరుపతిపట్టణ పౌరులకు, యాత్రికులకు సేవచేయు నిమిత్తం యీ క్రింద అడ్రస్సున 13–6–66 తేదీన మా జో రూము ప్రారంభించుచున్నామని తెలియచేయుటకు ఎక్కువ సంతసించు చున్నాము. ఈ జో రూమునందు ఖ్యాతివహించిన మా స్పెషల్ బ్రెడ్స్, బన్నులు, కేకులు, రస్కు, డ్రైఫ్రూట్స్, పండ్లరసములు వగైరా అన్నిరకముల ఆహారపదార్థములు లభించగల సదుపాయములు గావింపబడినవి.

పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట – నెల్లూరు. 14/132 టి. పి. వీరియా, తిరుపతి.

జమీన్‌రైతు

సంవత్సరం చందా ... రు. 12-00
6 మాసములకు ,, 7-00
అంతకు తక్కువ కాలమునకు పంపబడదు.

శ్రీ జి. టి. కాలేజి

(శ్రీ గోపాల్స్ ట్యుటోరియల్ కాలేజి)
(స్థాపితం : 1961)
పొగతోట – నెల్లూరు
పునఃప్రారంభము : 10-6-1966

- అయిదు వత్సరములుగ వందలాది విద్యార్థుల యభ్యుదయమునకు దోహదమొసంగినదీ సంస్థ.
- P. U. C, 7th ఫారము:- గ్రూప్సు (Groups)లందు ప్రతి సబ్జక్టునందు స్పెషల్ కోచింగ్ యివ్వబడును.
- 4th ఫారం విద్యార్థులకు – ఒక్క సంవత్సరం మాత్రమే మా యొద్ద శిక్షణ పొంది మెట్రిక్ పరీక్షలో కృతార్థులు గాగలరని హామీ యిచ్చుచున్నాము.
- IIIrd ఫారమువరకు చదివిన బాలికలు (Girls) 1965 మార్చి S.S.L.C. పరీక్షలో మాయొద్ద తర్ఫీదు నంది కృతార్థులై యున్నారని చెప్పుటకు గర్వించుచున్నాము.

రండి! చేరండి!! విద్యార్థుల్లారా!!!
అలసించకండి!!!!
ప్రిన్సిపాల్.

V. R. C. H. Secondary School, NELLORE

6-వ తరగతి ప్రవేశ పరీక్షలు:-
(ప్రయివేటు విద్యార్థులకు అనగా 'ఏ' రెకగ్నయిజుడు పాఠశాలలోగాని చదువనివారికి.)
13, 14 తేదులయందు జరుగును.

TIME TABLE:-
13-6-66 ఉ. 10 గంటలకు తెలుగు.
సా. 2 గంటలకు ఇంగ్లీషు.
14-6-66 ఉ. 10 గంటలకు గణితము.
సా. 2 గంటలకు జనరల్ నాలెడ్జి
ఇంగ్లీషునందు 30% మార్కులు తప్పక రావలయును.
ప్రవేశరుసుము : రూ. 2-00
6-వ తరగతి మొదలు 12-వ తరగతి వరకు అన్ని తరగతులలోను ఇంగ్లీషు మీడియం సెక్షను కలదు.

K. R. REDDY,
HeadMaster.
V. R. C. Hr. Sec. School,
NELLORE;

ఒంగోలు డి॥ ము॥ వారికోర్టులో

O. S. No. 35 of 1966.
ఇంకొల్లు కోటేశ్వరరావు — వాది.
ఇంకొల్లు నాగలింగా దారి వగయిరాలు } — ప్రతివాదులు.

ఈ నెంబరు ప్రతివాదులమీద వాది దావా షెడ్యూలు భూమి స్వాధీనమునకు దావాచేయగా 1-వ ప్రతివాది అయిన ఇంకొల్లు నాగలింగదారికి నోటీసులు జారీకానందున పై కోర్టువారి వుత్తర్వుల ప్రకారం దావానోటీసు నిమిత్తం 4-7-1966 తేదికి వాయిదా అయివున్నది. కావున 1-వ ప్రతివాది అయిన ఇంకొల్లు నాగలింగదారి పై కోర్టునకు పై తేదిన పగలు 11 గంటలకు హాజరై ఆక్షేపణలున్న యెడల తెల్పుకొనవలసింది. లేనియెడల పరోక్షమందు విచారించి తీర్మానించెదరని తెలుసుకునేది.

—కరిచేటి పంతీవరావు, అడ్వకేటు.

★ జమీన్‌రైతు ★

శ్రీ పరాభవ జ్యేష్ఠ బహుళ సప్తమి * శుక్రవారం 10-6-1966

రూపాయ విలువ తగ్గింది!

రూపాయి విలువను తగ్గించేది లేదు అంటూనే తగ్గించివేసింది భారత ప్రభుత్వం. మంచో చెడోకాని, నిర్ణయం మాత్రం సాహసోపేతమైనది. ఇది కొందరిని కలవరపరచింది; కొందరు సమర్థిస్తున్నారు, కొందరు ప్రతిఘటిస్తున్నారు; కొందరు హర్షిస్తున్నారు, కొందరు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ లోపభూయిష్టపాలనవల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించేవారుకూడా, ఈ పరిస్థితుల్లో ఇంతకంటే, గత్యంతరం లేదని చెప్తున్నారు. అందువల్ల గతంలోకి పోకుంటే, ఇప్పుడిది అవసరమైన చర్యగానే మనం భావించవలసివుంటుంది.

రూపాయవిలువ తగ్గిందంటే, దేశంలో రూపాయకు ఇకముందు 63.5 పైసలే నని అర్థంకాదు. ఇకముందుకూడా రూపాయకు నూరుపైసలే. కాని విదేశీ ద్రవ్యంతో పోలిస్తే, మన రూపాయ విలువ తగ్గిపోతుంది. ఇదివరకు 4.76 రూపాయలైతే ఒకడాలరు; ఇప్పుడు 7.50 రూపాయలుకానిదే ఒకడాలరు రాదు. అట్లనే ఒక పౌనుకు యింతకుముందు 13.33 రూపాయలుకాగా, ఇప్పుడు 21 రూపాయలు. ఇదే విధంగా ప్రతిదేశపు ద్రవ్యంతోనూ మన రూపాయి విలువ మారుతుంది. రూపాయి విలువ తగ్గించింది 36.5 శాతమే అయినా, డాలరు–పౌను మారకపురేటును చూచినపుడు, ఈ తగ్గింపు ఇంకా ఎక్కువవుతుంది. అంటే, మన వస్తువును విదేశాలలో చౌకగా అమ్ముకోవలసివుంటుంది; విదేశ వస్తువును మాత్రం ఎక్కువధరపెట్టి కొనుక్కోవలసివుంటుంది. మన ప్రణాళికలకుగా విదేశాలనుండి తెచ్చుకున్న రుణం రూపాయ విలువ తగ్గించకముందు 2,929 కోట్లు వుంటే, అది ఈనాడు మరొక 1500 కోట్లు అధికమవుతుంది.

ఏరకంగా చూచినా నష్టదాయకంగా కనబడే ఈచర్యకు ప్రభుత్వం ఎందుకు పూనుకున్నది? మన రూపాయను విదేశాలు రూపాయగా గుర్తించడం లేదు. విదేశాలేమిటి, మన రామమోహన లోహియా వంటివారే మన రూపాయ విలువ పావలా అంతకూడాలేదు పొమ్మన్నారు. అలాంటప్పుడు విలువ తగ్గిపోయిన రూపాయనుపట్టుకొని, తగ్గలేదంటే ప్రయోజనమేమిటి? మన ప్రణాళికలకు విదేశీసహాయంరాదు; మన పరిశ్రమలకు విదేశీపెట్టుబడిరాదు; నాల్గవ ప్రణాళిక నామరూపాలులేకుండా పోవడమేకాక, నిల్వలోవున్న కార్యాలుకూడా కుంటుపడిపోతాయి. ఆర్థికంగా మనం దాదాపు దివాలాపోయేపరిస్థితి అనన్నమైంది. ఈపరిస్థితినే అమెరికాప్రభుత్వం కాని, ప్రపంచబ్యాంకుకాని, లేక అంతర్జాతీయ ద్రవ్యసహాయనిధిసంస్థకాని– మన ప్రభుత్వందృష్టికి, మన ప్రభుత్వాధిపతులదృష్టికి తెచ్చివుండవచ్చు. వారి ఒత్తిడి వున్నా లేకపోయినా (ఆర్థికమంత్రి లేదనేచెప్తున్నారు), వాస్తవ పరిస్థితుల గుర్తింపు వివేకవంతమని మన ప్రధాని, ప్రణాళికామంత్రి ఇత్యాదులు నిశ్చితాభిప్రాయానికివచ్చి; ఎన్నికల ముందు తీవ్రవ్యతిరేకతకు గురికావలసివుంటుందని స్పష్టంగా తెలిసి, సాహసోపేతమైన ఈ నిర్ణయాన్ని తీసుకొనివుంటారు.

మన ప్రభుత్వం ఆశిస్తున్నట్లు దీనివల్ల మన ఎగుమతులు పెరిగి, విదేశీద్రవ్యసంపాదన ఎక్కువవుతుందో; విదేశీ వస్తుదిగుమతి తగ్గి, మన పరిశ్రమలఅభివృద్ధికి దోహదకరమవుతుందో; నాల్గవ ప్రణాళికకు విదేశీద్రవ్యసహాయం పుష్కలంగా లభిస్తుందో లేదోకాని; దేశంలో వెంటనే అన్ని వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదంమాత్రం కనిపిస్తున్నది. వివిధ నివారణచర్యలద్వారా ధరలను అరికట్టగలమని ప్రభుత్వాధిపతులు ప్రకటిస్తున్నారు; అరికట్టగలమని విశ్వసిస్తున్నారు. ఇంతవరకు ఈ విషయంలో ప్రభుత్వఅశ్రద్ధను, అశక్తతను అనుభవపూర్వకంగా తెలిసికొన్న ప్రజలుమాత్రం ప్రభుత్వం కఠినమైనచర్యలకు పూనుకోగలదనికాని, ధరలను అదుపులోపెట్టుటకు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించగలదని కాని విశ్వసించలేకున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైనపక్షంలో, రూపాయవిలువతగ్గింపు దేశానికి తీవ్ర అనర్థదాయకమని భావించవలసివుంటుంది. ప్రభుత్వం విఫలంకాదని, రూపాయవిలువతగ్గింపులో కోల్పోతున్న ప్రతిష్ఠను దేశ ఆర్థికపరిపుష్టిసాధనలో, ప్రణాళికావిజయంద్వారా పుంజుకోగలదని ఆశిస్తాము. రూపాయ విలువ తగ్గింపుకు దారితీసిన పరిస్థితులను మరచిపోకుండా, లోటుపాట్లను, తప్పులను సవరించుకోగలదనికూడా విశ్వసిస్తాము. ——

ఆక్రమణల తొలగింపు

ఆక్రమణ అనేది నేటికాల దుష్ప్రభావంగా కనబడుతుంది. ఈవిషయంలో పల్లెలు, పట్టణాలనే తేడాలేదు. కాని పట్టణాలలో వీటివల్ల కలిగేనష్టము, అసౌకర్యము మరీఎక్కువ. జనాభా పెరిగిపోవడం, వయోజన ఓటింగు రావడం, స్వార్థ రాజకీయాలు హెచ్చడం, ప్రభుత్వంలో విచ్చలవిడితనం— ఈ ఆక్రమణలు స్వేచ్ఛగా జరగడానికి, మితిమీరి పోవడానికి కారణాలుగా వుంటాయి.

ప్రతి పట్టణాన్ని ఈ ఆక్రమణల సమస్య వేధించుక తింటున్నది. రోడ్లు ఆక్రమణలవల్ల చిన్నవై, రాకపోకలకు ఇబ్బంది యేర్పడడమేకాదు; అనారోగ్యకరమైన వాతావరణం అలముకోవడమే కాదు; పట్టణ అందం చెడడమేకాదు; పౌరులకు అసౌకర్యం కలుగడమేకాదు; జూదం, త్రాగుడు, వ్యభిచారంవంటి దుర్వ్యాపారాలు పెచ్చుపెరిగి, శాంతిభద్రతలకు ముప్పువాటిల్లడంకూడా సంభవిస్తున్నది. ఈ ఆక్రమణలనేవి ఇట్లనే కొనసాగితే, కొంతకాలానికి టవును జీవితం నరకప్రాయమే అవుతుందనుటకు సందేహం లేదు.

ఆక్రమణలను తొలగించడమంటే ఈ రోజుల్లో చిన్నసమస్యకాదు, అత్యంత క్లిష్టసమస్య. ఎంతపెద్ద అధికారికిగూడా సాధ్యమయ్యేపనికాదు. ఇలా అంటున్నామంటే, ప్రభుత్వాధికార్లు చేయలేరని కాదు, ప్రజాప్రతినిధులమని చెప్పుకునే వారు చేయనివ్వరని మాభావం. ఏ విజయవాడవంటి పట్టణంలోనో, ఏ అజిత్‌సింగ్‌వంటి పురపాలకాధికారికో అది సాధ్యమైందికాని, ఇతరపట్టణాలలో ఆ సమస్య అపరిష్కృతంగానే వున్నది. ఆక్రమణల తొలగింపు కేవలం అధికారబలంతో, దౌర్జన్యంతోకాక, ఓర్పుతో, సౌమ్యతతో, సాధ్యమైనంతవరకు ప్రత్యామ్నాయ సౌకర్యాన్ని చూపిస్తూ జరుగవలసినపని. విజయవాడలోనైనా అజిత్‌సింగ్ ఆమార్గాన్ననుసరించబట్టే కొంతవరకు కృతకృత్యుడు కాగలిగాడు.

నెల్లూరు పట్టణంలోకూడా ఈ ఆక్రమణల సమస్య తీవ్రంగానే వున్నది. టవునులో ఏదైనా వుద్యమం చెలరేగి, కాల్పులు జరిగి, ఎవరైనా చచ్చి, శాంతిభద్రతలకు భంగమేర్పడినప్పుడు, ఈఆక్రమణలను తొలగించాలనే ఆలోచనవస్తుంది. అవనికి పూనుకోడానికి, విరమించడానికి మధ్యలో ఎక్కువ వ్యవధికూడా వుండదు. హిందీ వ్యతిరేకోద్యమ సందర్భంలో ఇలాంటి ప్రయత్నమొకటి జరగడం, విరమించబడడం సంభవించింది. ఇప్పుడు తిరుగా ప్రారంభమై, విజయవంతంగా జరుగుతున్నది. ఆత్మకూరు బస్‌స్టాండువద్ద, అక్కడనుండి ట్రంకురోడ్డులో సర్వేపల్లికాల్వ పొడవునా, ఉయ్యాలకాల్వ గట్టునవున్న ఆక్రమణలన్నీ తొలగించబడినవి. ఈవుద్యమాన్ని ఇట్లనే కొనసాగించి టవునుఅంతటా వ్యాపించివున్న ఆక్రమణలను–రైలుకట్టల కిరువైపుల వున్నవాటిని బంకులు వగైరాలనుకూడా తొలగించడం, వీటి న్యూసెన్సు నుండి పౌరులకు విముక్తి కల్గించడం అవసరం. ఈఆక్రమణలన్నీ కేవలం పేదవారివికాదు. వీటిలో ఎక్కువభాగం వ్యాపారాలకు; త్రాగుడు-జూదం–వ్యభిచారగృహాలుగా వినియోగింపబడుతున్నవి. ఇల్లులేని పేదవారికి ప్రత్యామ్నాయంగా చోటుచూపించడం అవసరం. అది ధర్మంకూడా. కాని ఇతరవాటిని సహించడం పట్టణాన్ని సంఘవ్యతిరేకశక్తుల చేతిలోపెట్టడంగానే వుంటుంది. అందువల్ల ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పూర్తి అయ్యేవరకు నిర్దాక్షిణ్యంగా, నిర్మొగమాటంగా కొనసాగించవలసిందిగా మునిసిపల్ స్పెషల్ ఆఫీసరుగారిని కోరుతున్నాము. ఇందులో జోక్యం కల్గించుకోవద్దని రాజకీయనాయకులను, పూర్తి సహాయ సహకారాలు అందజేయవలసిందిగా పోలీస్-రివిన్యూ తదితర అధికార్లను కోరుతున్నాము.

ఆక్రమణల తొలగింపుకు పూనుకొని ప్రశాంతంగా కార్యసాధన చేస్తున్న మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ను, వారి సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ——

ఈవారం విశేషాలు

జాతిపిత-అని వొక్క మహాత్మాగాంధీనే వుదహరిస్తూ వచ్చాం. ఆమాట ఆ మహనీయునికొక్కనికే వర్తిస్తుంది. కాని ప్రతి అనామతి నాయకుణ్ణి ఆపేరుతో పిలవడం ఆత్మహత్యా సదృశం వంటిది. మొన్న మద్రాసులో జరిగిన యువజన కాంగ్రెస్ వుత్సవ సందర్భంలో మునరి కామరాజ్ చిత్రాలను మద్రాసు వీధుల్లో అతికించినప్పుడు ఆ చిత్రాలక్రింద 'జాతిపిత కామరాజ్' అని అభివర్ణించడం ఏమిటంటారు? ప్రతిదున్నంత మాత్రంచేత మన నాయకులకు బ్రహ్మరథంపట్టే అలవాటు మనం యెప్పుడు మానుకొంటామో అప్పుడుగాని మనం బాగుపడం. మంత్రుల ఫోటోలు ఆవిష్కరించడం, వూరేగింపులు జరపడం. యీ వ్యామోహం మనలో ఎప్పుడు తగ్గుతుందో అప్పటికిగాని మనకు మోక్షమనేది వుంటుందా?

* * *

వీళ్ళా మన ప్రజానాయకులు? ప్రజాసేవకులు? పాపం క్షమింతురుగాక! బొంబాయిలో మొన్న ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగినప్పుడు చాలమంది ఎ. ఐ. సి. సి. సభ్యులు ఎక్కడ విడిదిచేశారనుకున్నారు? తాజ్, నటరాజ్ హోటళ్ళలో రోజుకు 250 రూపాయలయ్యే గదుల్లో విడిది సమకూర్చుకొన్నారట! విశాలమైన షణ్ముఖానందహాలును శీతలపర్చేందుకు యెంతో పెద్దపెద్ద ఏర్‌కండిషనింగ్ యంత్రాలను వాడారట. అంతేకాదు, ఎప్పుడూ అత్తరు, సెంటుజల్లులు కురుస్తూవుండేదానికి నిమషానికి వందరూపాయల చొప్పున ఖర్చు చేశారట. ఇకపోతే అక్కడ ఏర్పాటుచేసిన వుచిత ఫలాహారశాలలో విదేశాలనుండి దిగుమతి చేయబడిన ఆధునిక ఆహార పదార్థాలు సైతం భారీయెత్తున పెట్టారట. ఇట్లా జాతిసంపదను మంచినీళ్ళప్రాయంగా ఖర్చుపెడుతున్న కాంగ్రెస్ నాయకులకూ అలనాటి మొగల్ చక్రవర్తులకూ భేదమేమిటి అని ప్రశ్నిస్తున్నది యీ వారం 'ఆర్గనైజర్' పత్రిక. ఇట్లాంటి అలవాట్లకు దాసులమైన మనం రూపాయ విలువ ఎన్నిసార్లు తగ్గించుకొంటేమాత్రం ప్రయోజనం ఏముంటుంది?

* * *

విదేశ మారకం రేట్ల తరుగుదల

రూపాయ విలువ తగ్గించినందువల్ల విదేశద్రవ్య మారకంరేట్లు ఈ క్రిందివిధంగా వుంటాయి.

	క్రితంరేటు: (రూ.)	కొత్తరేటు: (రూ.)
ఒక అమెరికన్ డాలరు	4.76	7.50
ఒకపౌను స్టెర్లింగ్	13.33	21.00
ఒక రూబుల్	5.21	8.33

పంజాబ్-హరియానా రాష్ట్రసరిహద్దుల విషయమై షాకమిషన్ నివేదిక ప్రభుత్వా సమర్పింపబడింది. కాని యింకా పూర్తి వివరాలు తెలియడంలేదు. నివేదికను యధాతథంగా ఆమోదించాలని కాంగ్రెస్ పార్లమెంటరీ సభ్యులలో అధికసంఖ్యాకులు అభిప్రాయపడ్తున్నారు. చండీఘడ్‌కు హరియానా ప్రాంతంలో చేర్చాలని కమిషన్ సభ్యుల్లో ఇద్దరు సూచించారని, వొకరు వ్యతిరేకించారని తెలుస్తున్నది. చండీఘర్ యే రాష్ట్రానికి పోవాలి? లేక రెండుకొత్త రాష్ట్రాలకూ తాత్కాలిక వుమ్మడి రాజధానిగా వుండాలా? అనేది వివాదాంశంగా తయారైయున్నది.

* * *

వచ్చే జనరల్ ఎన్నికలతోపాటుగా గోవాలోను ఎన్నికలు జరిపించాలని, ఈ ఎన్నికలను ఆధారంచేసుకొని గోవాను పిరాష్ట్రంలో చేర్చేది నిర్ణయం తీసుకోబడుతుందని అంటున్నారు. అంటే యీ ఎన్నికలు వొకరంగా 'ప్లెబిసైట్' వంటిదన్నమాట. కాశ్మీర్‌లో మనం ప్లెబిసైట్‌కు విరుద్ధం. గోవాలో అట్లాంటిది జరపబోతున్నాం. ఏమిటీ వైపరీత్యం?

* * *

జనరల్ చౌదరి స్థానంలో కొత్త ప్రధాన సైనికాధికారిగా జనరల్ కుమారమంగళం పదవీస్వీకారం చేశారు.

* * *

అనుకొన్న ప్రకారంగానే అవామీలీగ్ ఆధ్వర్యంలో తూర్పుపాకిస్తాన్‌లో పలుచోట్ల ప్రదర్శనలు జరిగాయి. సమ్మెలు, హర్తాళ్ళు పెద్దఎత్తునే జరిగాయి. అనేక చోట్ల అల్లర్లకు దారితీశాయి, వీటిని అణచివేసేందుకు ఢాకా, నారాయణ గంజ్‌లలో పోలీసులు జరిపిన కాల్పుల్లో పదిమందికి పైగానే మరణించారు. తూర్పుపాకిస్తాన్‌కు స్వయం పాలనాధికారం కావాలనే ఉద్యమానికి క్రమంగా అంతోళనరూపం వస్తున్నది. ——

లోకసంచారి

★ అమెరికా లోకనీతి– మాక్ నమారా అపూర్వభాషణ
★ రష్యాకు ఎదురుతిరిగిన రుమేనియా
★ రష్యా–అమెరికాలు రెండూ లోకోద్ధరణకు పూనుకోడం సాధ్యమా?
★ ప్రజల ధైర్యస్థైర్యాలు కాపాడడానికి బాంబు తయారీ అవసరంకాదా?

మాక్‌నమారా ఒక ప్రసంగం చేశాడు. ఇది అధిక ప్రసంగంకాదు. ఇతడు అమెరికా రక్షణమంత్రి. ఇతడి వాక్యావళి లోని ఒకభాగాన్ని లోకం, ముఖ్యంగా మనదేశం (ఇతరత్రా గందరగోళాలలో పడివుండి) గమనించినట్లుగాలేదు. కాని, మనకీ సమయంలో దాని ప్రాముఖ్యం ఎంతైనావుంది. మనకది కనువిప్పు, మన 'అమెరికన్లకు' జవాబు. మన 'రష్యన్లకూ' ఇట్టి జవాబే తమ వైపునుండి లభిస్తుందని పరిగణించవచ్చును. ఇదీ నిజస్థితి.

ఇంతకూ ఆ ప్రకటన ఏమిటిది? ఎక్కడ, ఎవ్వరు, ఎందుకు పల్కినది? కెనడా (అమెరికా ప్రక్కనున్నసీమ, ఉత్తరాన ఉనికి)లోని మాంట్రియల్ నగరంలో తన ప్రభుత్వ రక్షణనీతినిగూర్చి, చైనాపట్ల తన ప్రభుత్వ వైఖరినిగూర్చీ అపూర్వమైన భాషణ జరిగింది. అమెరికా ప్రక్కన వున్నప్పటికీ, కెనడా స్వతంత్రమైన ప్రాపంచిక రాజనీతిని అనుసరిస్తున్నది. అటువంటి గడ్డమీద ఈ భాషణ జరగడంలో కూడా విశేషం వున్నది. లోకాన్ని తన వైపుకు త్రిప్పుకోవలెననే భావంగానీ, తానై లోకరక్షణకు పూనుకుని లోకంపై తన రక్షణ విధానాన్ని మోపే భావంగానీ అమెరికా ప్రభుత్వానికి లేదని రక్షణమంత్రి మాక్‌నమారా చెప్పదలచుకున్నాడు. ఈ భాషణజరిగి, పాఠకులకిది అందేసరికి, పక్షంరోజులవుతుంది.

మనం ఆ ప్రసంగంలో శ్రద్ధతో గమనించవలసిన భాగం వినండి:

''స్పష్టంగా చెబుతున్నాను, అంతా ఆలకించండి. ఏ దేశమైనా తటస్థవిధానాన్నీ, అలీన విధానాన్నీ అనుసరించదలచితే ఆక్షేపణ ఏమీలేదు. కాని అటువంటిదేశాలు తమలోతాము కూడబలుకుకొని, యిరుగుపొరుగు వారితో మైత్రినిపొంది, ఒప్పందాలు చేసుకుని తమ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవలసి వుంటుంది. వాస్తవమైన పరిస్థితి ఏమంటే, ఎంతబలంగలదేశమైనా తనసీమ హద్దులు దాటివెళ్ళి శాంతిని ఒంటరిగా కాపాడగలస్థితిలో వుండలేని సమయం సమీపిస్తున్నది.''

* * *

అది విన్నారా? ఇక ఇటు మళ్ళండి. కెనడా అమెరికా కెటువంటిదో రుమేనియా రష్యాకావిధంగా, మళ్ళీమాట్లాడితే, అంతకంటె అధికంగా తయారైనది.

అమెరికా–కెనడాలమధ్య రవాణాచీటీల అవసరంలేదు. కెనడా అమెరికాలోని 49 వ రాష్ట్రమని అనేవారు. అమెరికాలోని రాష్ట్రాల సంఖ్య ఇటీవల పెరిగింది. అందువలన కెనడా నెంబర్ మారవచ్చును. ఐనప్పటికీ ఆర్థికంగా సౌభాగ్యవంతమై, స్వతంత్రమైన రాజనీతిని అనుసరిస్తూ కెనడా వర్ధిల్లుతున్నది. ఈ పరిణామం సహజంగా జరిగింది.

ఈ రెండుసీమలు (అ–కె) బ్రిటిష్ పెత్తనం క్రిందవుండి స్వరాజ్యం పొందినవి. అమెరికా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రథమంనుండీ అనుభవించినది. అది నిరీశ ప్రతిపత్తిని కెనడా అనుభవించినది. ఐనప్పటికీ రెండూ సర్వతంత్ర స్వతంత్ర రాజ్యాలుగానే వుంటున్నవి. కెనడాలో పీటంవేసి అనేక అమెరికన్ కంపెనీలు పైకివచ్చినవి. 'లాటిన్ అమెరికా' ను స్వప్రయోజనాలకోసం పీడించినారనే బాపతుమాట కెనడా విషయంలో రాలేదు. కెనడా ప్రజల, నాయకుల స్వాతంత్ర్యపిపాస ఆ సీమను స్వతంత్రంగా వుంచి, కాపాడింది.

రుమేనియాలో అట్టి పిపాస యిప్పుడు కలిగింది. రష్యా విప్లవానంతరం లెనిన్ బెస్సరేబియా ప్రాంతాన్ని రుమేనియాకిచ్చివేసినాడు; ఆ తర్వాత స్టాలిన్ రష్యాలో మళ్ళీ కల్పివేసుకున్నాడు. అది స్మరణకు వచ్చిందిప్పుడు. రాగా, రుమేనియా కమ్యూనిస్టుపార్టీకి ఎవరు కార్యదర్శులు కావాలనే అంశంకూడా రష్యా జోక్యంవలన లోగడ జరిగినసంగతి తలపుకు వచ్చింది. అన్ని విధాలా రష్యానుండి స్వేచ్ఛను రుమేనియా ప్రకటించుకున్నది. ఎరుపురంగును మార్చలేదు, మార్చవలెననే సంకల్పం వున్నట్లు కన్పించదు. ఎర్రగావుంటూనే అలీన విధానాన్ని అవలంబించింది. దీనిని వివరంగా లోగడ పేర్కొని వుంటిమి.

ఇప్పుడీ రుమేనియా ఏమంటున్నదంటే ''ఓ! రష్యా! అన్నయ్యా! మీ రక్షణ మాకవసరంలేదు. స్వేచ్ఛగావుండనియ్యండి.''

యుగోస్లావియా, పోలాండ్, జెకోస్లోవేకియాలలో జరుగుతూవుండే మార్పులు పాఠకులిదివరకే గమనించారు. రుమేనియాతీరు ఇట్లావుంది.

ఇట్టి పరిస్థితులలో రష్యా లోకోద్ధరణకు పూనుకుంటుందా?

పాక్–భారత జగడంలో రష్యా–అమెరికాలవలంబించిన వైఖరినిబట్టి, అలీన

—తరువాయి 10 వ పేజీలో

పాఠం... పాఠం... దేశభ్రమ్మరి

* అన్నిప్రాంతాలవారు విశ్వసించే నాయకులున్నారా మనకు?
* శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిత్వానికి పంజాబ్ ప్రథమ పరీక్ష!
* దేశరక్షణ, రాజ్యాంగ స్వరూపందృష్ట్యా జయప్రకాశ్ సూచన ప్రమాదకరం!
* నాయకులనేర్పు, నడవడిఎట్లుండాలె?

భారతి విలపిస్తున్నది: ''నాబిడ్డలిట్టి కలహప్రియులు, కిరాతకులైనారా?'' అని. కాదంటారా?

ఒకే మహారాష్ట్ర ఏకీకరణసమితివారి గడబిడ, అందుకు ప్రతికూలంగా మైసూర్ ప్రాంతాలలో హడావిడి వగైరాలకు తాత్పర్యం? సిటివంపకాలలో ఆంధ్ర, మైసూర్, మహారాష్ట్రప్రాంతాలకు జగడాలేమిటి? మనం ఒకదేశంలో వుండేవారి వలెనే ప్రవర్తిస్తున్నామా?

ఒకగ్రామం ఈ భాషాప్రాంతంలో వుండవలెనా లేక ఆ భాషాప్రాంతంలో వుండవలెనా అనేదొకగొప్పసమస్య! నీళ్లు ఎవరికిలభ్యమైతే దేశానికి సస్యశ్యామలఫలం అధికంగావస్తుందో తేల్చడంకూడా ఒక పెద్దసమస్య!

ఈదేశంలో ప్రాంతీయనాయకులనేకమంది – నాయకులనిపించుకునేవారేనను కొంది–వున్నారుగాని ఏప్రాంతంవారైనా విశ్వసించే నాయకులున్నారా లేరా అనిపిస్తున్నది.

ఇందిరాగాంధి హయాంలో ఈ గొడవలు పరిష్కారమై దేశానికొక నేతృత్వం, స్థిరమైననడవడి లభ్యమైతే భారతి కన్నీరు తుడుచుకుంటుంది.

* * *

ఈ ప్రాంతీయ దుర్భావన ఎంతవరకు వచ్చిందో చూడారా? తారాసింగ్ పాకిస్తాన్‌తో సంప్రతింపులకు సంకల్పించాడట–సిఖిస్తాన్‌కోసం! ఈ ఆరోపణను చేసిన పెద్దమనిషి దానిని రుజువు చేసుకోవలసి వుంటుంది. కాని, యిట్టి ఆరోపణ పత్రికలకెక్కడమంటే, పరిస్థితి ఎంతవరకు విషమించిందో గమనించండి.

పాకిస్తాన్‌తో మళ్ళీ సమరాదారాన్ని మనం యెదురుచూస్తువుండే యీ సమయంలో పంజాబ్ (వీర భారతుల సీమ)లో హిందూ – సిఖ్ వైషమ్యాలా? సిఖులలో మళ్ళీ నాయకుల జగడాలా? పూర్వం తారాసింగ్–కైరోన్ పోటాపోటీ అయితే యిప్పుడు తారాసింగ్–ఫతేసింగ్ స్పర్థ?

పంజాబ్ ఆవల పాక్‌సేనల సమీకరణ పెద్దమెత్తున జరుగుతున్నదని ధృవమైన వార్తలందిన ఈ సమయంలోనే ఈ గొడవంతా?

ఇందిరాగాంధి హయాముకు పంజాబ్ ప్రథమపరీక్ష!

* * *

ఇదేసమయంలో కాశ్మీర్ సమస్యను మన జయప్రకాశనారాయణగారు లేవనెత్తుతున్నారు! ప్రపంచసంస్థలో కాశ్మీర్ సమస్యను పాక్‌వారు లేవనెత్తదలచినారు– వెన్వెంటనే ఇండియాకు ఆయుధాలనివ్వదలచిన రష్యాకు పాక్ హెచ్చరికకూడా అందినది!

జయప్రకాశ్‌కీ సమ్మతం కాశ్మీర్ ఇండియాలో భాగమని– అందులో సందేహం లేదు. కాని, ఎన్నికలు దేశంలో రానున్నపుడు దేశంలోని అభిప్రాయాలన్నీ ప్రకటనకు స్వేచ్ఛవుండవలెనుగదా! అందు

—తరువాయి 10 వ పేజీలో

ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభ
నాయకులురాకపోయినా ప్రతినిధులొచ్చారు

రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ సభలు కావలిలో జరుగుతున్నాయనగానే ఒక అనుమానం కల్గింది. మనరాష్ట్రంలో ఈ ప్రజాసోషలిస్టుపార్టీఅనేది ఒకటివున్నదా? ఉంటే, జిల్లాలోగాకపోయినా అసలు రాష్ట్రస్థాయిలోనైనా పార్టీ ఆఫీసు అంటూ వొకటి వుండేదిగదా, కాని అట్లాంటి దెక్కడాలేదే–అనే సందేహాలు కల్గాయి. కాని తీరా కావలి సభలకు అనేక యితర జిల్లాలనుండి దాదాపు నూరుమందికిపైగా ప్రతినిధులు తమతమ సొంతఖర్చులుపెట్టుకొని వచ్చినప్పుడు; ఆ ప్రతినిధుల్లో కొట్టొచ్చినట్లు కనపడిన వొక సిద్ధాంత ఆరాధనాపరమైన వ్యక్తిత్వం చూసినప్పుడు ఆశ్చర్యం కల్గింది–ఇదుగో ఆంధ్రలో వీళ్ల హృదయాల్లో వున్నది ప్రజాసోషలిస్టు పార్టీ అని అనుకోవల్సవచ్చింది.

అయినా దేశ వ్యాప్తంగా వర్ధిల్లిపోయిన కాంగ్రెస్‌పార్టీ అనే బ్రహ్మాండమైన వటవృక్షంక్రింద మరో ప్రతిపక్ష పార్టీ అనేది బ్రతకడం, బ్రతికి బలపడగలగడం చాల కష్టమని మనకుతెల్సు. కాంగ్రెస్‌పార్టీని ''దేవుడు''తో పోల్చవచ్చు; అదొక బ్రహ్మపదార్థంవంటిదని చెప్పవచ్చు; పార్టీ కార్యాలయాలు, పార్టీగా పకడ్బందీ యేర్పాట్లేవీ స్పష్టమైనవి లేకపోయినా; చెరువులో నీళ్ళున్నంతకాలం కప్పలు బెకబెకమని అంటూ వుంటాయన్నట్లు, అధికారం అందలమెక్కి ప్రభుత్వపగ్గాలు పట్టుకొని వున్నంతవరకు కాంగ్రెస్‌పార్టీ వేయిపడగలతో విరాజిల్లుతుంటుంది. ''దేవుడు''ఎక్కడున్నాడంటే ఎక్కడున్నాడని చెప్పగలం? అట్లనే కాంగ్రెస్ ఎక్కడున్నదంటే ఎక్కడున్నదని చెప్పగలుగుతాం? ఇందుగలడందు లేడని సందేహమువలదు చక్రి–అన్నట్లు దేశంలో ఎక్కడబడితే అక్కడ కాంగ్రెస్ రూపం, కాంగ్రెస్‌నామం, కాంగ్రెస్‌నాదం! కాంగ్రెస్ అనుయాయులు, అభిమానులు, అభిరాములు; ఎలక్షనొస్తే ఓట్లిచ్చేవాళ్లు, ఓట్లిప్పించేవాళ్లు ఎక్కడబడితే అక్కడ కనపడుతుంటారు. అందుకే వొక భావుకుడన్నాడు – కమ్యూనిస్టుదేశాల్లో కనపడే 'ఇనుపతెర' మాదిరి యిక్కడ ఖద్దరుతెర వొకటి దట్టంగా కనపడుతుంటుంది. ఈ తెరవెనుక ఎన్ని జరుగుతున్నా ఆ తెరను చీల్చడం యే పార్టీకైనా సాధ్యమా? ప్రజాసోషలిస్టు పార్టీకి యిప్పట్లో సాధ్యంగానివని అనేది స్పష్టం. అయితే ప్రజాసోషలిస్టుపార్టీ మనకు వొక విషయంలోమాత్రం ఆరాధనీయం. హేమ్‌బారువా, నాథ్‌పాయ్, హెచ్. వి. కామత్‌వంటి ప్ర. సో. పా. నాయకులు పార్లమెంటులోచేరి వొక్కొ ప్రశ్నతో బ్రహ్మరాక్షసంత ప్రభుత్వాన్నే వూపివేసే బలంకలిగిన అభిమన్యప్రాయులున్నారంటే, అట్లాంటివార్ని ప్రసాదించినందుకైనా ప్ర. సో. పా. ని మనం కళ్లకద్దుకోవచ్చు. దరదృష్టవశాత్తు మన దేశంలో సోషలిస్టు వుద్యమం చీలికలై, పేలికలై సం. సో. పా., ప్ర. సో. పా. లనే ధృవాలుగా : డిపోయి, 'ప్రాక్టికల్ పాలిటిక్స్'కు దూరంగావుంటూ కేవలం భావమయ రాజకీయ జగత్తులోపడి నవ్వులపాలవుతున్నా యిట్లాంటి కొందరు పార

—తరువాయి 8 వ పేజీలో

గత 16 సంవత్సరములుగా దృఢసంకల్పంతో నిర్విరామంగా విద్యాసేవ చేస్తూ ఈ నెల్లూరుజిల్లాలో విజయవంతంగా నడుపబడుతున్న ట్యుటోరియల్ కాలేజి ఒకటేవుందని మీకు తెలుసు. అన్ని విధాలుగా అత్యుత్తమ శిక్షణకు, క్రమశిక్షణకు అది నిలయమనికూడ మీకుతెల్సు- మరి వేరేఆలోచనఎందుకు?

శ్రీ వాణీ
ట్యుటోరియల్ కాలేజి,
51, (మంటపాలు) ఆచారివీధి - నెల్లూరు (స్థా : 1950)

లో నిస్సంకోచంగా వెంటనే చేరండి! విజయం పొందండి!!

—— కోర్సులు ——

మెట్రిక్యులేషన్ : ఆంధ్ర - శ్రీ వెంకటేశ్వర మెట్రిక్ కోర్సులకు అన్ని సబ్జక్టులలో మంచి శిక్షణ - వెంకటేశ్వర మెట్రిక్. ఈ జిల్లావారికి మిక్కిలి అనుకూలము - నెల్లూరే సెంటరు - హాస్టలువసతి గలదు.

S. S. L. C: ప్రైవేటుగా చదువదలచిన బాలికలకు మంచి అవకాశము - 1 నుండి 6 ఫారంలలో తప్పినవారు S. S. L. C. కి పోవచ్చును. మంచి శిక్షణ ఇవ్వబడును. బాలికలకు ప్రత్యేక తరగతులు గలవు – లేబొరేటరీ కూడ గలదు.

—డి. శ్రీనివాసరావు - ప్రిన్సిపాల్.

బాపట్ల జపాన్ వరిసాగు ప్రయోగాత్మక క్షేత్రం

మూడేళ్లలో మంచిఫలితాలుసాధ్యమా?

"జమీన్‌రైతు" పాఠకులకు బాపట్లలోని ఇండో-జపాను వరిసాగు ప్రయోగాత్మకక్షేత్రం సాధించిన ప్రగతిని తెలియజేసేందుకు మార్చినెలలో ప్రాజెక్టు నాయకులు శ్రీ హెచ్. నానును కలుసుకున్నపుడు జరిగిన చర్చలో తెలిసిన ముఖ్య విషయాలు యా ది గు వ పొందువరుస్తున్నాను-

బాపట్ల పట్టణ పొలిమేర్లలోనున్న వ్యవసాయ కళాశాల క్షేత్రంలోని వడెరరాల ప్రదేశంలో యీ వరిసాగు ప్రయోగాత్మక క్షేత్రం నిర్వహింపబడుతున్నది. భారత దేశంలో పేదరికం, నిరక్షరాస్యత, వ్యాధులను నిర్మూలించు నిమిత్తం పీర్పరచుకున్న బృహత్ప్రణాళికకు, ముఖ్యంగా ఆహార ధాన్యాలను విరివిగా పండించుకొనిస్వయం సమృద్ధిని సాధించుకొనుటకు జపాను దేశం అన్నివిధాల సహకరిస్తున్నందుకు మనం ఎంతో సంతోషిందాలె.

రత్నాలకోసం

క్షేత్రాలు పీర్పరచబడ్డాయి. అయా రాష్ట్రాలలో జపాను వ్యవసాయ వర్ధతులద్వారా, అదునాతనమైన వనిముట్లతో పంటలను ఒకటికి మూడింతలుగా చేయుటకు నర్వ ప్రయత్నాలు జరుగుచున్నది. ఒరిస్సా రాష్ట్రంలోని సంబల్‌పూర్‌లోను, పశ్చిమ బెంగాల్‌లోని రానాఘాట్‌లోను, బీహార్ లోనషాబాద్‌లోను, గుజరాత్‌లోనినూరత్ లోను ఇట్టి క్షేత్రాలు వనిచేస్తున్నవి. అవి సాధిస్తున్న ఫలితాలను దృష్టిలోపెట్టుకుని 1965 సంవత్సరములో మరల ఇండియా-జపానుదేశాలమధ్య రెండవ ఒప్పందం జరిగింది. రెండవ ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్లలోను, మైసూర్‌లోని మంగ్యాలోను, కేరళలోని ఎర్నాకుళంలోను, మహారాష్ట్రలోని కొలాదాలోను ప్రయోగాత్మక క్షేత్రాలు పీర్పాటు చేయబడ్డాయి.

పై ప్రయోగాత్మక క్షేత్రాలలో జపాన్ వ్యవసాయ వనిముట్లు, ముఖ్యంగా మను ష్యులుపయోగించేవి, పశువులచేత లాగించేవి, విద్యుచ్ఛక్తి ద్వారా నడుపబడే వాటిని ఉపయోగిస్తారు. బాపట్ల క్షేత్రంలో అన్నిరకాల వనిముట్లు వుపయోగించబడుతున్నాయి.

1965 వ సంవత్సరము మేనెల 30 వ తేది నుండి చేసిన ప్రయత్నాలవల్ల గత సవంబరు 7 తేది ప్రారంభోత్సవం చేసుకో గల్గింది. ఆ సందర్భంలో కలకత్తాలోని జపాను కాన్సుల్ జనరల్ శ్రీ ఎన్. తకాసే బాపట్లకొచ్చారు. వారిరాకను పుర స్కరించుకొని స్థానిక ప్రముఖులు కొందరు ఇండో-జపాను మిత్రమండలికి ప్రారంభోత్సవము చేయించుకున్నారు.

బాపట్ల క్షేత్రంలో ప్రాజెక్టు నాయకులు శ్రీ హెచ్. నాను, యం. వి., ఉపనాయకులు శ్రీ బి. నిషికా కా; ఇంజనీరింగ్ టెక్నిషియన్ శ్రీ హెచ్. యమకావా; అగ్రోనమిస్ట్ శ్రీ యస్. దయామరు అను జపానుదేశ ప్రతినిధులున్నారు. మన ప్రభుత్వం తరపున ఒక మేనేజరు, ఒక ఇంజనీరింగ్ సూపర్‌వైజరు వున్నారు. మూడు సంవత్సరాల కాలంలో ఫలితాలు సాధించాలి. తరువాత జపాను సామగ్రి అంతాకూడా మన ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది.

మూడు సంవత్సరాలలో అభివృద్ధిని సాధించగలరాయని ప్రాజెక్టు నాయకులు శ్రీ వాను ను వ్రశ్నించగా, గొప్ప ఫలితాలు సాధించకపోవచ్చునన్నారు. "మొదటి సంవత్సరం వరిశీలనతోను, రెండవ సంవత్సరం ప్రయోగాలతోను గడచిపోతుంది. ఇక మూడవ సంవత్సరం ఒక్కటే మిగుల్తుంది. ఆ ఒక్క సంవత్సరంలో ఫలితాలను సాధించాలంటే చాలా కష్టం" అన్నారు. "భారతదేశపు వాతావరణందృష్ట్యా వందలాది సంవత్సరాలలో జరుగని అభివృద్ధిని మూడేండ్లలో పొందడం సామాన్యమా?" అనికూడా అన్నారు. అయితే కనీసం ఎన్ని సంవత్సరాలుపడ్తుందని అడుగగా, కనీసం రెండు మూడుసంవత్సరాలైనా కావలసియుంటుందన్నారు శ్రీ నాను.

మంట చెదిపోకుండా వుండేందుకు ముఖ్యంగా విత్తనాలను వువ్వుసిబిలోను, పిడిసిబిలోను భద్రవరచాలన్నారు. నర్సరీ స్టేజిలో చాలా జాగ్రత్త వహించాలన్నారు. జపానులో విత్తనాలు చెడకుండా 'నికెల్ కొంపాన్' అనే మందు వాడబడుతున్నదని, భారతదేశంలో అంత శక్తివంతమైనమందు తయారు చేయడానికి యింకా కొద్దినంవత్సరాలు పట్టవచ్చునని అన్నారు. ఇప్పుడిప్పుడు ఫిలిప్పైన్స్ విత్తనాలుకూడా వాడుతున్నారు. ఎక్కువ భాగం భారతదేశంలో లభించే విత్తనాలే వాడుకంలో వున్నాయి.

జపానులో రెండవ ప్రపంచయుద్ధానంతరం వరిసాగు గొప్ప విజయాలను సాధించింది. రైతుల బలమైనకోర్కెతో పాటు వ్యవసాయ నంస్కరణలు, భూమి, ఇరిగేషన్‌లలో అభివృద్ధి, క్రొత్త వ్యవసాయ పద్ధతులు, అదునాతన వనిముట్ల ద్వారా అట్టి విజయాలను సాధించగలిగారు. తుపాన్లు,వరదలు,వ్యాధులనుండి వంటలను చాలావరకు కాపాడగలిగారు. నరిగ్గాలేని భూములను సాగులోనికి తీసికొనివచ్చుటకు మూడు పదినంవత్సరాలనుండి చేసిన ప్రయత్నాలలో నఫలీకృతులైనారు.

——

నీరుల్లి అధికోత్పత్తి

నీరుల్లి పాయలను అధికంగా వండించడానికి ఎటువంటి స్థలం ఎన్నుకోవాలో, ఎటువంటి సారవంతమైన నేలలు కావాలో మొదలగు విషయాలనుగూర్చిన వివరాలు తెలునుకోడానికి ఆర్. ఎమ్. పి. వ్యవసాయ కళాశాల క్షేత్రము, (నెల్సన్)లో

—కొరవ 11 వ పేజీలో



రాజస్థాన్ ఎడారి దృశ్యం ఇది. ఇక్కడ ఉష్ణోగ్రతను, దుమ్మును కంట్రోలు చేసి పంటలను పండించడం సాధ్యమని, అమెరికానుండివచ్చిన శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇది ఎప్పటికి సాధ్యమౌతుంది!

జనవాణి

జిల్లాపంచాయతీ ఛేంబర్‌గొడవ

జిల్లా పంచాయతీ ఛేంబర్ అధ్యక్షుడు శ్రీ అనం భక్తవత్సలరెడ్డిమీద అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ 16 మంది సభ్యులు సంతకాలు చేసినట్లు మీపత్రికలో చదివాము. మీరు సంతకాలు చేసినవారి పేర్లుకూడా ప్రకటించారు. వారిలో ఎవ్వరూ తాము సంతకం చేయలేదని ఖండించలేదు. అందువల్ల అధిక సంఖ్యాకులు భక్తవత్సలరెడ్డిగారికి వ్యతిరేకులనేది స్పష్టం. ఈ అవిశ్వాస విషయం కాకినాడలో జరిగిన పంచాయతీ రాజ్య సభలో శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రస్తావించినట్లుకూడా విన్నాం. 16 మంది సభ్యులు ఇచ్చిన అనోటీసు ఏమైంది? దాని మీదపిమిచర్యజరిగింది? మీకుతెలిసివుంటే, దయచేసి పత్రికా ముఖంగా ప్రకటించవలసిందిగా కోరుతున్నాము.

ఇంకో విషయము: ఎన్. సి. కి భక్తవత్సలరెడ్డిని దించేబలం లేదని, చంద్రశేఖరరెడ్డి మాదిరిగా శ్రీ భక్తవత్సలరెడ్డి 'వద్దుపొమ్మన్నా' అంటిపెట్టుకొని వుండే వాడుకూడా కాదని ఒక పత్రికలో ఒక ప్రకటన వచ్చింది. పదవి అంటే భక్తవత్సలరెడ్డిగారికి వ్యామోహం లేదని, ఎక్కువ మంది సభ్యులు తనకు వ్యతిరేకమని తెలిస్తేనే వారు వదలుకుంటారని దాని అర్థం. పదవులవట్ల ఇలాంటి వుదారవైఖరి ప్రశంసనీయమైనది. కాని 16 మంది సంతకాలుపెట్టి కాగితంపంపి నెలరోజులైతే ఇప్పటికి వారు రాజీనామా యిచ్చినట్లు ఎక్కడా ప్రకటన రాలేదు. అలాంటప్పుడు చంద్రశేఖరరెడ్డిగారు పట్టండే పట్టుకొని వూగులాడిందేది; భక్తవత్సలురెడ్డిగారు వదలి పెట్టిందేది?

ఇంతకూ ఈ విషయం ప్రస్తుతం ఏ దశలోవుండేది మీకు తెలిస్తే చెప్తారా?

—16 మందిలో ఒకరు

(మేము విచారించగా తెలిసిందిది: భక్తవత్సలురెడ్డిగారు ఇంతవరకు రాజీనామా ఇవ్వనిమాట వాస్తవంగానే కనబడుతుంది. పంచాయతీ ఛేంబర్ నిబంధనావళిలో అవిశ్వాస తీర్మానానికి అవకాశం లేదని, అందువల్ల 16 మంది సంతకాల కాగితం చెల్లదని పొదలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి జిల్లా పంచాయతీ అధికారులకు ఒక నివేదిక సమర్పించాడట. కాని ఒకసారి ఎన్నికైన కార్యవర్గం కాలపరిమితి రెండేళ్లేనని, ఇప్పుడు భక్తవత్సలురెడ్డి ఎన్నికై రెండేళ్లవుతుందని, ఆ విధంగానైనా ఛేంబర్‌కు కొత్త ఎన్నికలు జరుగవలసి వుంటుందని చెప్తారు. పంచాయతీల కాలపరిమితి ఐదేళ్లుకాగా, ఛేంబర్ అయిను రెండేళ్లుగా ఎందుకు నిర్ణయమైందో తెలియదు. ఈ అవిశ్వాస కాగితాన్నిగూర్చి, తదితర విషయాలనుగూర్చి ఏమిచేయాలో జిల్లా పంచాయతీ అధికారులు ప్రభుత్వానికి వ్రాసివున్నారట. ఇదీ మాకు అనధికారికంగా తెలిసిన వర్తమానం. దీనిని బట్టి భక్తవత్సలురెడ్డిగారు ఛేంబర్ నిబంధనావళి ప్రకారం పోదలదారేకాని; ఎవరో వ్రాసినట్లు, అధికసంఖ్యాకులు అవిశ్వాసతీర్మానం మీద సంతకం పెట్టినంతమాత్రంచేతనే పదవిని వదలుకోదలచలేదనేది తేలుతుంది గదా!

—సం. జ. రై.]

జమీన్‌రైతుపై విమర్శారోపణ

3-6-66 సంచికలో ఒంగోలు పాఠకుడు జమీన్‌రైతుపైచేసిన విమర్శలో కొంత యదార్థమున్నవ్యక్తికి వ్రస్తుతం రాష్ట్ర జిల్లాస్థాయిలో కల్గుతున్న, కల్గబోతున్న రాజకీయ వాతావరణమార్పులకు సంబంధించి దినవత్రికలుసైతం యివ్వలేని సమాచారాన్ని వాటికంటే ఎంతో ముందుగానే ప్రజలకు అనేక సూక్ష్మవిషయాలను సమగ్రంగా అందజేస్తున్న 'జమీన్‌రైతు'ను విమర్శించడంకన్నా అభినందించడం మందిదని వావుద్దేశ్యం.

జమీన్‌రైతులో యిటీవల స్థానిక రాజకీయవ్యాఖ్యలకు కొంత ప్రాధాన్యత పెరిగినమాట వాస్తవం కావచ్చుగాని, వాటితోబాటు యింకా అనేక ప్రయోజనమైన వివిధ శీర్షికలను, వివిధ సంస్థాగత విషయాలను చర్చిస్తూ, వార్తలనుఇస్తూ పాఠకులను తృప్తిపరుస్తున్నది. రాష్ట్ర రాజకీయాలతో బాటు నెల్లూరుజిల్లా రాజకీయాలుకూడా అందరి నోళ్లలోపడి అన్ని వార్తావత్రికలకు ఎక్కుతూవుండే ఒంగోలుపాఠకుడు దాన్ని బొత్తిగా గమనించినట్లేలేదు. ప్రైగా నేడు సంఘంలోని ప్రతినమస్యకు రాజకీయాలు ముడిపడివున్నాయని అయన గుర్తించినట్లుకూడాలేదు.

అందరు కాంగ్రెసునంత్రకు చెందినవారైవుండికూడా ఒక మంత్రిగారిహయాంలో కొన్ని అభివృద్ధికార్యాలకు, ప్రాజక్టులకు వేయబడిన పునాదిరాళ్ళు ఇంకోమంత్రిగారి హయాంలో మాలబడిపోవడం అందరికి తెల్సినవిషయమేకదా! మన అభివృద్ధికార్య

—కొరవ 8 వ పేజీలో

కావలి

వాణీ ట్యుటోరియల్ కాలేజి

మెట్రిక్. S.S.L.C., పి. యు. సి. లకు ఉత్తమ శిక్షణ.

1966 మార్చి ఆంధ్ర మెట్రిక్ 36 మందికి 26 మంది ఉత్తీర్ణులు 72%

4 ఫస్టుక్లాసులు. — 8 సెకండుక్లాసులు.

ఫస్టుక్లాసు:- డి. రమణారెడ్డి 9324, డి. కనకదుర్గమ్మ 9628, సి. హరగోపాలకృష్ణ 9193, సి. నరసింహం 9502. సెకండుక్లాసు:- డి. శ్రీరాం 9369, బి. సీతారాంరెడ్డి 9349, ఎ. కల్లయ్య 9257, పి. రమణయ్య 9724, వై. అంకయ్య 9569, యం. అంధోసిస్వామి 9570, కె. కోశేశ్వరరావు 9640, వై. అనందకుమారి 9563. థర్డుక్లాసు:- డి. వి. శేషారెడ్డి 9353, వి. నారాయణ 9298, యస్. వెంకశేశ్వర్లు 9437, బి. వెంకయ్య 9425, సి. వెంకశేశ్వర్లు 9430, అమ్మాదుల్లాఖాన్ 9214, కె. బసవయ్య 9190, జి. వ్యకాశరావు 9201, జి. విజయశంకర్ 9203, ఎం. వి. రావు 9560, పి. సుశీల 9399, సి. రామదాసు 9712, ఎ. శంకరయ్య 9746, డి. భాస్కరరావు 9889

రోజుకు 8 గంటలు విద్యాబోధన - విద్యార్థులను రాత్రులందు, వేకువన చదివించుట, కొద్దిరోజులు మాత్రమే శెలవులు, వెనుకబడినవారివట్ల విశేష శ్రద్ధ - మా ప్రత్యేకతలు. 3, 4, 5 ఫారముల వరకు చదివినవారిని 1 సంవత్సరములోను - అంతకులోపు చదివినవారిని రెండు సంవత్సరములలోను మెట్రిక్‌పాస్ గ్యారంటీ.

బాలికలకు ప్రత్యేక తరగతులు - హాస్టలు వసతి గలదు.

కె. వి. నరసింహారావు, M.A., L.L.B. ఆర్. సుందరరావు.



* మారెళ్లవారిపాళెంలో అగ్నిప్రమాదం: లక్ష రూపాయల నష్టం
* చిన్నచెరుకూరుకు హైస్కూలు– శ్రీ తిక్కవరపు రామరెడ్డి ఔదార్యం
* రాపూరులో బియ్యం కొరత?
* నాగమాంబాపురం రోడ్డు పుత్సవం
* మడమనూరు సహాయం–కృతజ్ఞత
* పొదిలి స్థాయీసంఘాల గొడవ

మారెళ్ళ వారిపాళెం

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా మారెళ్ళవారిపాళెంలో గత 31 శేది 47 వూరిళ్లు, రెండు మిద్దెఇళ్ళు కాలిపోయాయి. 550 బస్తాలధాన్యం, 260 బండ్ల వళువుల మేత, 6 బండ్లు, 1500 బండ్లఎరువు, 400 రూపాయల విలువగల కరెన్సీ బూడిదై నవి. ఒకలవు, 4 బర్రెలు, 2 గొర్రెలు, 80 కోళ్ళు కూడా ఆహుతైనవి. నష్టం రూ 1,29,600 లుంటుంది. కట్టుగుడ్డలు తప్ప ఇంకేమీ మిగలలేదు. వ్యవసాయ వరికరం ఒక్కటీ దక్కలేదు. విత్తనాల మొదలు, ఎరువువరకు; నాగేలుమొదలు నారవరకు అంతా కొత్తగా సంపాదించుకోనిదే ఈవీడు వ్యవసాయంకూడాసాగదు.

నిరాశ్రయులైన అగ్నిప్రమాద బాధితులకు దర్శితాలూకా బొవ్వూడివారిపాళెం, కొమ్మవరం గ్రామస్తులు గంపలతో అన్నం తెచ్చి అదుకున్నారు. మంటల నార్పుటలో కూడా సహాయపడినారు. గ్రామస్తుల వళువులను తమ గ్రామాలకు తోలుకొనిపోయి మేపుతున్నారు. సరసారావు పేటనుండి ఫైర్ ఇంజన్‌వచ్చి మంటలనార్పుటలో సహాయపడింది.

ఈ సంవత్సరం కరవువల్ల ప్రభుత్వం ఈ గ్రామానికి పూర్తిగా రెమిషన్ ఇచ్చింది. గోరుచుట్టుమీద రోకటిపోటన్నట్లు ఈ విపత్తు సంభవించింది. ప్రభుత్వం సహాయపడకుండే ప్రజలు వస్తులు వుండవలసి రావడమేకాదు, చెట్లక్రింద బ్రతకవలసి రావడమేకాదు, వ్యవసాయంకూడా చేయలేరని మనవి చేస్తున్నాను.

—బక్కంపూడి విశ్వరూపాదారి

చిన్నచెరుకూరు హైస్కూలు

సీనియర్ బేసిక్‌స్కూలు, మూడు హాస్టళ్ళు,హాస్పిటలు, కీవిలేజి నర్స్ సెంటరు, పాడర్ సెంటరు... ఇంకా అనేక ఆధునిక సౌకర్యాలను సమకూర్చుకున్న ఆదర్శగ్రామం చిన్నచెరుకూరుకు ఒక్క కొరత వుండినది. ఉన్నత విద్యావకాశాలు లేకుండడమే ఆకొరత.గ్రామస్తులకృషితో, శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి వదాన్యతతో ఆ కొరతకూడా తీరిపోయింది. ఈనెలలో రెండు తరగతులతో హైస్కూలు ప్రారంభం కాబోతున్నది. జూన్ 20 శేది కాబోలు అడ్మిషన్లుకూడా వుండవచ్చు.

శ్రీ రామరెడ్డిగారు 20 వేల రూపాయలిచ్చారు. గ్రామస్తులు యిప్పటికి అంతకు సమానమైన మొత్తాన్ని వేసుకున్నారు. ఊరుకు వుత్తరంగా, రోడ్డుప్రక్కన, తటాకతీరాన ఆరెకరాలస్థలం తీసుకున్నారు. మట్టితోలి దాన్ని ఎత్తుచేసుకున్నారు. నేడో రేపో తాత్కాలిక భవనాలకు వునాదిరాయికూడా వేయించుకోబోతున్నారు స్కూలుమాత్రం ప్రస్తుతం వూళ్ళోని ఒకఇంటిలో ప్రారంభించబడుతుంది. తర్వాత క్రొత్తప్రదేశానికి మారుతుంది. స్కూలుకు ఎన్నుకున్నప్రదేశం సౌకర్యానికి, ఆరోగ్యానికేగాక, వూరి అందానికికూడా దోహదకారిగా వుండబోతుంది. హైస్కూలు నంపాదించుకోడంలో, దానికి తగిన వవతులు నమకూర్చుకోడంలో, అ వసులను చకచకా చేసుకొన్నారు. మట్టితోలి దాన్ని ఎత్తుచేసుకున్నారు. నేడో రేపో తాత్కాలిక భవనాలకు వునాదిరాయికూడా వేయించుకోబోతున్నారు స్కూలుమాత్రం ప్రస్తుతం వూళ్ళోని ఒకఇంటిలో ప్రారంభించబడుతుంది. తర్వాత క్రొత్తప్రదేశానికి మారుతుంది. స్కూలుకు ఎన్నుకున్నప్రదేశం సౌకర్యానికి, ఆరోగ్యానికేగాక, వూరి అందానికికూడా దోహదకారిగా వుండబోతుంది. హైస్కూలు నంపాదించుకోడంలో, దానికి తగిన వవతులు నమకూర్చుకోడంలో, అ వసులను చకచకా చేసుకొన్నారు.

—కొరవ 12 వ పేజీలో

తోవగుంటలో ఐ.ఎల్.టి.డి. దగ్ధం: 10 లక్షలు నష్టం

పెదకొత్తపల్లిలో హరిజనులు – రైతులమధ్య ఘర్షణ

అగ్నిప్రమాదాలు


30 శేది తోవగుంట ఐ.ఎల్.టి.డి.కి సంభవించిన అగ్నిప్రమాదంలోమంటలను అర్పుటకువూర్తిగా మూడురోజులువట్టింది. సిద్ధపడుమైళ్లనుండితినుకరావలసినరావడమే ఈ అలస్యానికి కారణమంటున్నారు. తప్పువ్వగేడు పొగాకు, నాటుపొగాకు పూర్తిగా తగులబడిపోయిందట. నష్టం 10, 12 లక్షల రూపాయలు వుంటుందని అంచనా. ప్రక్కనున్న పొగాకుకరంపెనికి పొరపాటున అంటుకున్న నిప్పు ఐ.ఎల్.టి.డి.కి వ్యాపించి, ఇంత ఘోరమైన ప్రమాదానికి దారితీసినట్లు చెప్తున్నారు.

దీనికుర్తి సమీపగ్రామమైన లక్ష్మీపురంలో 20 వూరిళ్ళు, 20 గడ్డివామూలు వరకురామప్రతిభయినది. నష్టం నాలుగు వేలరూపాయలకుపైగావుంటుంది.

30 శేది మేదరమెట్లలో మూడుఇళ్ళు, 4 గడ్డివామూలు తగులబడి, వెయ్యి రూపాయలు నష్టం సంభవించింది.

పేర్నమెట్లలో 31 శేది రెండవసారి అగ్నిప్రమాదం జరిగింది. మాదిగ, వడ్డెకులాలకుచెందిన 30 ఇళ్ళు దహనమై పోయినవి. నష్టం రూ 6,300 లు.

చందలూరులోకూడా గత 29 శేది 80 ఇండ్లు కాలిపోయ్యాయి. 50 వేలు నష్టం. ఒంగోలు తాసిల్దారు శ్రీ మాధవరావు బాధితులకు పదిబస్తాల ధాన్యం యిప్పించారు. కొరిశపాడు సమితి అధ్యక్షుడు శ్రీ గోరంట్ల రామయ్య, వి. డి. ఓ. శ్రీ నల్లారి శ్రీరామమూర్తిగారలు చందిలారుకు పోయి ప్రమాదస్థలాన్ని తిలకించి, బాధితులను పరామర్శించివచ్చారు.



ఈ అగ్నిప్రమాదాలలో ఒంగోలు ఫైర్ సర్వీస్‌వాళ్లు, శ్రీ కె. పాండురంగారావు నాయకత్వాన చేసినకృషి ప్రశంసనీయం.

పెదకొత్తపల్లి కొట్లాట

చెరువునీరు తెచ్చుకొనువిషయంలో హరిజనులు–రైతులమధ్య 2 శేది పెద్ద కొట్లాట జరిగింది. 14 మంది హరిజనులు, 6 మంది రైతులు గాయపడినారని; గ్రామంలో 144 సెక్షన్ విధించబడిందని తెలుస్తున్నది. హరిజనులు చెరువునుండి నీరుతెచ్చుకొనుటను రైతులు ప్రతిఘటించకుండా ఒంగోలు మునిసిపల్‌మేజిస్ట్రేట్ శ్రీ ఎం. శ్రీరామరావుగారు తాత్కాలిక ఇంజక్షన్‌కూడా యిచ్చివున్నట్లు తెలుస్తున్నది.

గ్రామంలో శాంతిభద్రతల రక్షణకు వదిమందితోకూడిన రిజర్వు పోలీస్ దళం కావలావుంది. హరిజనులు ఆ కుంటనుండే నీరు తెచ్చుకోవలసిన అవసరంలేదని, హరిజనవాడ సమీపంలో ఒకచెరువు, ఒక బావికూడా వున్నవని రైతుల వాదం. ఇందులో రాజకీయాలుకూడా ప్రవేశించినట్లుంది. హరిజనులను కమ్యూనిస్టులు ప్రోత్సహిస్తున్నారని, రైతులకు కాంగ్రెస్ వారు సహాయంగావున్నారని వదంతి.

గ్రామాలకు నీటిసరఫరా

వెలంవల్లి-ఒంగోలు మధ్యగల మద్దిపాడు, వెంకట్రాజుపాళెం, వీడుగుండ్లపాడు, తోవగుంట, ఐ. ఎల్. టి. డి. రంపెని వగైరా గ్రామాలకు నీటినరఫరా నిమిత్తం ప్రతిగ్రామంవద్ద ఒకపైపుపెట్టి నీరు నరఫరాచేసేపథకాన్ని ప్రభుత్వం ఆమోదించి ఉత్తరువులుపంపినట్లు తెలుస్తున్నది. దీనివల్ల ఒంగోలువట్టణ నీటినరఫరాకు ఎట్టిఆటంకమూ వుండదని తెలుస్తున్నది.

ఈవిషయంలో మునిసిపాలిటీలమంత్రి శ్రీ వెంకురామానాయుడుగారికృషి ప్రశంసనీయము. వారు గత 18 శేది వెలంపల్లి వద్దకల ఒంగోలు నీటినరఫరా హెడ్ వర్క్సును తనిఖీచేసినప్పుడు, మద్దిపాడు సమితిఅధ్యక్షుడు శ్రీ మోపర్తి వున్నయ్య చౌదరి ప్రభృతులు మధ్యమున్న ఈగ్రామాలకు నీటినరఫరా అవసరాన్నిగూర్చి విజ్ఞప్తిచేశారు. మంత్రిగారు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధానక్తులనుప్రదర్శించి, సత్వర చర్యలుగైకొన్నారు.

నీటి కొరత

గుండ్లకమ్మ పూర్తిగా ఎండిపోయినందున, ఒంగోలువట్టణ నీటినరఫరాలో కొరతయేర్పడింది. నదిలో కొలబనకోట దగ్గరనుండి వెలంవల్లివరకు కాలువత్రవ్వి, బావులకు ఒక్కపూట సిరు వరవరాచేయగలుగుతున్నారు. మునిసిపల్ స్పెషల్

వచ్చేవారం
నాగార్జునసాగర్ క్రింద పారుదల
నాగార్జునసాగర్ కుడికాల్వ క్రింద ఒంగోలు తాలూకాకు సంబంధించి ఏ గ్రామాంలో ఎన్ని ఎకరాలు సాగయ్యేది వివరాలు మరువారం.

ఆఫీసరు శ్రీ కె. రామనాథంగారు అహర్నిశలు అచ్చటేవుండి పాడులకు ఇబ్బంది లేకుండాచూస్తున్నారు. ఈ విషయంలో వారిశ్రద్ధ, కృషి అభినందనీయాలు.

వడగాడ్పులు

ఒంగోలువట్టణంలో వేనవి దాల్చివున్నది. ఉష్ణోగ్రత 116 డిగ్రీల వరకుపోయింది. వర్షాలలో వ్రజలు సిళ్లకు ఇక్కట్లువడుతున్నారు. మైళ్లదూరంనుండి తెచ్చుకోవలసివస్తున్నది. ప్రభుత్వం లారీల ద్వారానైనా నరవరాచేయడం అవసరం.

వడదెబ్బకు చావు

మాజీ మునిసిపల్‌కౌన్సిలర్ శ్రీమతి జి. అన్నమ్మ వడదెబ్బతగిలి గత 31 శేది మరణించింది.

—కొరవ 11 వ పేజీలో



కావలి కాలేజి – 'జ్యూబ్లీ భారతి' 'క్రయిసిస్'లో పడిందా?

ప్రిన్సిపాల్ ఎవరు రావాలి? పెట్టుకున్నఆదర్శాలు ఏంకావాలి?

నేను అర్థం చేసుకొన్నంతవరకు కావలి కాలేజి యీనాడు వొక 'క్రయిసిస్'లో వుందని గట్టిగా చెప్పగలను. ఇంకోరకంగా చెప్పాలంటే కావలి కాలేజి వొక నిజమైన విద్యాకేంద్రంగా నిలబడడమో లేక కూలిపోవడమో రుజువు కాబోయే సంక్షుభిత సమయం అత్యంత సమీపంలోనే వున్నదని కూడా చెప్పవచ్చు. సంకల్పశుద్ధి అనేది వున్నవాడు సంకల్పసిద్ధికూడా సాధ్యమే నని నమ్మేవాళ్ళలో వొకణ్ణి కనుక సంకల్పబలం సమృద్ధిగావున్న కావలి విద్యోదయ విద్యావంస్థలు నిలిచి, తప్పక విజయం పొందగలవనే ఆశిద్దాం.

గత సంవత్సరం మార్చిలో అనుకోకుండా,కాలేజి స్టాఫ్ మీటింగ్‌లో విద్యోదయ సెక్రటర్, ప్రాణవాయువు అయిన శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి మాట్లాడుతూయీనాలుగు మాటలూ చెప్పారు: "మనం కాలేజిని స్థాపించుకొని వొక దశాబ్దం పూర్తయి రెండో దశాబ్దంలోకూడా నడుపుకొచ్చాం. విద్యోదయను స్థాపించేటప్పుడు కొన్ని ఆదర్శాలు, కొన్నిలక్ష్యాలు పెట్టుకున్నాం. కాలేజిని కేవలం కాలేజిగానే గాకుండా, డిగ్రీలువంచేవదువుల కర్మాగారానేగాకుండా వొక వున్నతమైన విద్యాకేంద్రంగా,విశాలమైన సాంస్కృతిక కేంద్రంగా రూపొందించాలని అదర్శంగా పెట్టుకున్నాం. విద్యార్థులు, అధ్యాపకులమధ్య నజీవమైన సంబంధాలు నెలకొల్పుకుని; జీవితంపట్ల, విజ్ఞాననముపార్జనపట్ల నద్విజ్ఞాసను రేకెత్తించే వాతావరణాన్ని నెలకొల్పాలనుకున్నాం. ఏదీ? మనమీలక్ష్యాన్ని చేరుకోగల్గుతున్నామా? కనీసం మనమీ లక్ష్యం వైవు పయనిస్తున్నామా? సెమినార్ల విధానమని ప్రవేశపెట్టాంగాని దాన్ని చిత్తశుద్ధితో అమలుజరుపుటకు ప్రయత్నిస్తున్నామా? అన్నికాలేజిలమాదిరిగా విద్యోదయను వట్టి డిగ్రీలప్యాక్టరీగా గాకుండా ఒక నుదిరాలమైన సాంస్కృతిక శాస్త్ర కళాకేంద్రంగా రూపొందించే ఆదర్శాన్ని మనం చేరుకోలేకుంటే, కనీసం ఆ మార్గంలో మనం గట్టి ప్రయత్నాలైనా చేయలేకపోతే – చెప్పండి, ఎందుకు మనవునికి, ఎందుకు వనకీప్రయాన, ఎందుకు మనమీ విద్యోదయ నిర్వహించడం??? ప్రభుత్వాన్ని పిల్చుకొచ్చి ఈ కాలేజిని తీసుకోండనిచెప్పేద్దాం. మా ఆదర్శాలు రుజువుచేసుకోలేకపోయామని చెప్పేసుకొందాం. మా కలలు చేరుకోలేకపోయాం

—కొరవ 11 వ పేజీలో

సామ్యూల్స్ ట్యుటోరియల్ కాలేజి
9/199, రైల్వేఫీడరురోడ్డు – నెల్లూరు.
S. S. L. C., Matric., VII Form, P. U. C.
లకు, ఉత్తమ శిక్షణ యివ్వబడును.
క్లాసులు 10-6-66 నుండి ప్రారంభం
3-వ ఫారము చదువుకొన్నవారిని, లేక 4, 5 ఫారములు తప్పినవారిని ఒక సంవత్సరములో మెట్రిక్ పరీక్షకుపంపి పాస్‌అగునట్లు చేయుదుము.
నెల్లూరులో నూతనముగా స్థాపింపబడిన మా కాలేజి
ముఖ్యలక్షణములు:-
(1) అనుభవముగల ఉపాధ్యాయుల ద్వారా ఉత్తమ శిక్షణ (2) ఇంగ్లీషు, లెక్కలకు, సైన్సుకు హెచ్చు ప్రాముఖ్యత (3) పరీక్షకు వెళ్ళే బాలికలకు ప్రత్యేక సౌకర్యములు (4) వ్యక్తిగతమైన శ్రద్ధ (5) మంచి ఖరీదు శిక్షణ.
పూర్తివివరములకు:-
ఎ. మోజెస్ నెల్సన్, B. A. ప్రిన్సిపాల్.



నిరల వక్కపొడి

0-03 పై. పొట్లములు

ప్యాకింగు పేపరులో

మార్పు

గ్రేడ్ పేరు దొరకనందువల్ల

ఖర్చు పేపరు వేయడమైనది.

మా కాతాదార్లు గమనించ

ప్రార్థన.

నిర్మల కాఫీవర్క్సు

ట్రంరోడ్డు-నెల్లూరు

ఫోన్ : 280

పశుగణాభివృద్ధి శాఖ

టెండరు ప్రకటన

నెల్లూరుజిల్లా, కావలికి సంబంధించిన మిట్ పెక్నాలజీ వర్తకం తాలూకు అసిస్టెంటు రిసర్చి ఆఫీసరు కార్యాలయంలో గల వస్తువులకు 1966-67 సంవత్సర కాలానికి వసుగ్రాసాన్ని సరఫరాచేసే నిమిత్తం సీలువేసిన టెండర్లు కోరబడినవి.

(1) మహారుగా సరఫరా చేయవలసిన గ్రాసం 50,000 కి. గ్రా.

(2) మహారుగా అంచనా ధర రూ. 25,000/- లు.

(3) కంట్రాక్టుకాలం టెండరు అనుమతించబడిన తేదీనుండి 31-7-67 వరకు.

(4) టెండరువత్రం ఖరీదు రు. 5-10 (డబ్బు తిరిగి యివ్వబడదు.)

(5) హామీ ధనం ఒక్క రకానికి రూ. 500/- లు. ఒకటికన్న యెక్కువ రకాలకు రూ. 1000/- లు.

(6) టెండర్లు చేరవలసిన గడువు 30-6-1966 తేదిన సాయంకాలము 3 గంటల వరకు.

(7) టెండర్లను తెరిచేతేది, సమయము 30-6-1966-వ తేదిన సాయంకాలము 3-30 గంటలకు.

ఒకరి టెండరు పత్రాలు మరొకరికి ఇవ్వరాదు. ఇతర వివరాలను ఆఫీసు వని చేసే వేళల్లో కావలిలోని మిట్ పెక్నాలజీ వర్తకానికి సంబంధించిన అసిస్టెంటు రిసర్చి ఆఫీసరు కార్యాలయంనుండితెల్సుకోవచ్చు. టెండరు పత్రాలు పైనపేర్కొన్న కార్యాలయంలో ఆఫీసు వని చేసే ఏ రోజునైనా పనివేళల్లో లభిస్తాయి.

తక్కువ టెండరును తప్పనిసరిగా అంగీకరించాలన్న నియమానికి కావలిలోని మిట్ పెక్నాలజీ వర్తకం తాలూకు అసిస్టెంటు రిసర్చి ఆఫీసరు బద్ధుడైవుండాలనేమీ లేదు. ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లనూ తగిన కారణం చెప్పకుండా త్రోసివుచ్చే అధికారం లేదా ఒకటిగాని, అంతకు ఎక్కువగాని టెండర్లను అంగీకరించే అధికారం ఆయనకు వుంది.

అసిస్టెంటు రిసర్చి ఆఫీసరు,

మిట్ పెక్నాలజీ వర్తకం - కావలి.

బందరు సబ్ కోర్టులో

S. C. No. 7 of 1966.

కుంభం సోమలు ... —వాది.

గుత్తికొండ వెంకటరత్నం —ప్రతివాది.

ఈ నెంబరులోని ప్రతివాదికి దావా నోటీసునిమిత్తం 18-6-66 తేదికి వాయిదా అయియున్నది. గాన ఆ తేదిన వ్యక్తియే లేదా ప్లీడరు ద్వారా కోర్టులో సరిగా 11 గంటలకు హాజరై తెలియపర్చుకోవచ్చును.

—భోగరాజు వెంకటస్వామి - అడ్వకేటు.

వెల్మారు వలుచ్చట్లు

వివరణ

వి. బి. రాజు

రాష్ట్ర రోడ్డురవాణానంత్ర చేర్మెన్ శ్రీ వి. బి. రాజుగారు 9 తేది రాత్రి కావలిలో నిర్మించబడిన ఆర్. బి. సి. వారి బస్ డిపోకు ప్రారంభోత్సవంజరిపి, నెల్లూరుకు చేరుకున్నారు. ఈరోజు సాయంత్రం జిల్లా కాంగ్రెస్ అధ్వర్యాన నెల్లూరులో జరుగు సభలో వుపన్యసించబోతున్నారు.

పాకీపనివారి సామరస్యం

తమకోర్కెలు తీర్చకుంటే 6 తేది నుండి సమ్మెచేస్తాం అని శ్రీ ఆనం వెంకటరెడ్డి గారి అధ్యక్షతనవుండే మునిసిపల్ వర్కర్స్ కాంగ్రెస్ యూనియన్ స్పెషల్ ఆఫీసరుకు నోటీసుయిచ్చి వుండినది. లేబర్ కాంట్రాక్టర్ల సామరస్యకృషితో మునిసిపాలిటీ-వర్కర్లమధ్య రాజీకుదిరింది. సమ్మె విరమింపబడింది.

సమ్మె ప్రారంభం కాకముందే రాజీ జరిగినందుకు సంతోషమే కాని; ఆనం వెంకటరెడ్డిగారు సమ్మె నోటీసు ఇప్పించడంలోని ఔచిత్యాన్ని అవగాహనచేసుకోలేకున్నాము.

ఏ. ఆర్. కాలేజి కమిటీ

శ్రీ కాకాని సుబ్బరామయ్య వగైరాలిచ్చిన నోటీసుకు కాలేజి కమిటీకార్యదర్శి శ్రీ మేనకూరు అదిశేషారెడ్డిగారు జవాబిచ్చారు-"మీరిచ్చిన నోటీసును 19 తేది జరిగే కమిటీ సమావేశం ముందు వుంచుతున్నాను. తర్వాత జవాబివ్వబడుతుంది. పాత విద్యార్థుల ఓటర్లలిస్టు రూ 30 లు చెల్లిస్తే ఇవ్వబడుతుంది" -ఇదీ జవాబు.

19 తేది జరిగే కమిటీ సమావేశంలో ఇక ఈ వివాదానికి, విమర్శలకు అస్కారం లేకుండా నిర్ణయం తీసుకోబడుతుందని ఆశిస్తాము.

ఎస్. ఎస్. ఎల్. సి.

కొమ్మూరు హైస్కూలులో 32 మంది విద్యార్థులు పరీక్షకు కూర్చోగా 30 మంది వుత్తీర్ణులయ్యారు. అంటే 94 శాతం పాస్ అయ్యారన్నమాట.

వాకాడులో 134 మందికిగా 81 మంది వుత్తీర్ణులయ్యారు. 61 శాతం ఫలితం.

మిగత స్కూళ్లవారుకూడా తమ ఫలితాలు పంపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఏటికి సీళ్లు

అనంతపురం మొదలు సిద్ధవటంవరకు పెన్నతీరాన మంది వర్షం కురిసింది. తత్ఫలితంగా ఏటికి నీళ్లు వచ్చాయి. ఈరోజు సాయంకాలం నంగం అనకట్టవద్ద ప్రవాహం 4900 క్యూసెక్కులున్నది. అంటే అనకట్టమీద 2.2 అ. నీరున్నదన్న మాట. ఇది యింకా పెరగవచ్చు.

కావలికాల్వ రాయబారం

9 తేది కావలిలో కావలికాల్వ రైతు సభజరిగింది. జిల్లాకాంగ్రెస్ విప్లవనాయకులందరితోపాటు, శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ వి. బి. రాజు ప్రభృతులుకూడా పాల్గొని వుపన్యసించారు. ఈ విషయంలో 26 తేది ముఖ్యమంత్రివద్దకు రాయబారం పోవుటకు 20 మందితోకూడిన ప్రతినిధివర్గంఎన్నుకోబడింది. సభల విశేషాలు తర్వాత.

సంగీతం

'యువభారతి' యే ఆశయ నముద్దాయంతో స్థాపించబడిందోగాని నెల్లూరు పౌరులకు చక్కని శాస్త్రీయ సంప్రదాయ సంగీతాలను వినేభాగ్యాన్ని కల్గిస్తున్నది. మొన్న ఆదివారం కొండాపల్లో న్యర్తీయ ద్వారంవెంకటస్వామినాయుడుగారిమనుమరాలు కుమారి ద్వారం మనోరమ, విజయవాడ సంగీత కళాశాల అధ్యాపకులు శ్రీ కె. వి. రెడ్డిగారల వయొలిన్‌కచ్చేరి సంగీత ప్రియులను రసప్లావితం చేసింది. ద్వారంవారి సంగీత ప్రతిభను వుణికి పుచ్చుకొన్నది. వయస్సులో చాల చిన్న దైనా ప్రతిభలో చాలపెద్దరికాన్నే ప్రదర్శించింది. 'మాధవల్కవేడిరా మామనో రమణా' కీర్తన 'శ్రీరంజని' రాగాలాపనలోను, నగుమోము కీర్తన 'అభేరి' రాగ ప్రస్తారంలోను, హిందోళ, కదన కుతూహళ మొదలైన రాగాల అరోహణ అవరోహణల్లోను అప్రయత్నంగా ద్వారంవార్ని తలపింపజేసింది. ఒక స్వతంత్రమైన,పరిణతమైన వలుకును అలవర్చుకోగలిగింది. రెండు మూడేళ్లు పోతే ద్వారంవారులేని లోటును ఈమె తీర్చగలదనే 'హామీ' ధ్వనింపజేయగలిగింది. శ్రీ కె.వి. రెడ్డిగారు సైతం సామాన్యులుగా కన్పించలేదు.

—కొరవ 7 వ పేజీలో

సంజీవరెడ్డి ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

నానేది నిష్టమైపోయింది. అందువల్లే నంజీవరెడ్డి-బ్రహ్మానందరెడ్డి వర్గాలని వ్యవహరిస్తున్నాము.

కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయంలో ముఖ్యమంత్రిని దెబ్బతీయాలని సంజీవరెడ్డి వర్గీయులు నలుగురూ-పి. సి., రామచంద్రారెడ్డి, రుక్మిణమ్మ, మీర్ అహమ్మదాలీఖాన్-మాట్లాడుకొని మీటింగుకు పోఁజూరని వినిపించింది. విళ్లు అనలు తమకు మెజారిటీ వుండగలదనే విశ్వాసంతోనే పోయారేమోనని కూడాఅంటారు. శ్రీ తోట రామస్వామిగారు తమపక్షం వహిస్తాడని, అప్పుడు తమకు 5 ఓట్లు, ముఖ్యమంత్రికి 4 ఓట్లువచ్చి, తాము విజయం పొందగలమని వీరు ఆశించారని, తీరా చూడబోతే రామస్వామిగారు ముఖ్యమంత్రివైపే గట్టిగా వుండినారని తెలుస్తున్నది. శ్రీ సంజీవరెడ్డిగారు ఢిల్లీ నుండి రామస్వామిగారికి ఫోన్‌చేశారని, ఏ. సి. వగైరాలతో కలసి వ్యవహరించవలసిందిగా ఆదేశించారని, అందువల్లనే రామస్వామి సహకారం తమకు వుండగలదని సంజీవరెడ్డి వర్గీయులు ఆశించివుంటారని రాజకీయవర్గాలు వూహించడంజరుగుతున్నది. రామస్వామిగారు మాత్రం సంజీవరెడ్డిగారి ఆదేశాన్ని పెడచెవినిపెట్టి, ముఖ్యమంత్రికి విశ్వాసపాత్రుడుగా వుండడం జరిగింది.

బ్రహ్మానందరెడ్డివర్గీయులు ఐదుమంది-బ్రహ్మానందరెడ్డి, తిమ్మారెడ్డి, చెన్నారెడ్డి, రామస్వామి, వి. బి. రాజుగారలు-కమిటీ సమావేశంలో సంజీవరెడ్డి వర్గీయులు అనునరించబోయే ధోరణిని వూహించకుండా పోలేదంటారు. అభ్యర్థుల నిర్ణయ బాధ్యతను సంజీవరెడ్డిగారికి వదలిపెడదామనే ప్రతిపాదన వారినుండి రావచ్చునేమోనని వూహించారని, అట్లరాలా అదే విధంగా జరిగిందని రాజకీయ వర్గాలలో అనుకొంటున్నారు. అభ్యర్థుల ప్రశ్నవచ్చినపుడు రామచంద్రారెడ్డిగారు ఆ ప్రతిపాదన చేశారని, దానితో బ్రహ్మానంద రెడ్డిగారు విశ్వరూపాన్ని దాల్చారని చెప్పున్నారు. తమందరిని సంకటస్థితిలో పెట్టాలనే రామచంద్రారెడ్డి ధోరణిని గట్టిగా నిరసించారని; నిర్ణయ బాధ్యత ఎవరిలో వదలిపెట్టేట్లుంటే, ఈ కమిటీ ఎందుకని వారు వ్రశ్నించారని; ఎవరికో వదలిపెట్టాలన్నపుడు కాంగ్రెస్ అధ్యక్షుడికో, లేక ప్రధానికో ఎందుకు వదలిపెట్టి గూడదనే ప్రస్తావనకూడా వచ్చినట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి ఇంత శీఘ్రమైన వైఖరి అవలంబిస్తారని ఎవ్వరూ వూహించినట్లులేదు. ఇంత జరుగుతున్నా వి. సి. మాత్రం వివాదంలోకి దిగలేదని అంటున్నారు.

తర్వాతహోదాలైన రెండుమూడిమంది నామ్యులను, 7 స్థానాలకు తాము ప్రతిపాదించే అభ్యర్థుల పేర్లను ఒక కాగితంమీదవ్రాసి కార్యదర్శివద్ద యివ్వవలసిందిగా ముఖ్యమంత్రి కోరారని, అందరూ అవిధంగానే చేశారని తెలుస్తున్నది. అందులో ముఖ్యమంత్రివర్గానికి చెందిన ఐదుమంది వ్రాసిన పేర్లు ఒకటేనని; సంజీవరెడ్డి వర్గీయులు నలుగురు యిచ్చిన జాబితాలలో వివేదిందాయని తెలుస్తున్నది. శ్రీ మతి అల్లూరు అన్నపూర్ణమ్మగారిపేరుమాత్రం రెండుమూడిమంది జాబితాలలో వున్నదని; షంషేర్‌బేగ్ పేరును ఒక్కరుతప్ప తక్కిన 8 మంది వ్రాశారని; శ్రీమతి వాణి రమణరావు అభ్యర్థిత్వాన్ని బ్రహ్మానందరెడ్డి వర్గీయులైదుమందికాక, శ్రీమతి రుక్మిణమ్మగారు వ్యాగ్రూపంగా నమర్థించారని తెలుస్తున్నది. అయితే రుక్మిణమ్మగారు వ్రాతపూర్వకంగా యిచ్చిన జాబితాలో వాణి రమణరావు పేరు వుదహరించిందో లేదో తెలియదంటున్నారు. అభ్యర్థుల సెలక్షన్ యావిధంగా ప్రతినధ్యుడు రహస్య జాబితాలు యివ్వడంద్వారా జరిగిందేకాని, ప్రత్యక్షంగా ఓటింగే మీ జరగలేదని, అలాంటప్పుడు తిమ్మారెడ్డిగారు తన క్యాస్టింగు ఓటువేశాడనేవార్త నిరాధారమని చెప్తున్నారు. ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కువ అపిషియో నామ్యులుకాబట్టి, వారికి ఓటింగు హక్కు లేదనడంకూడా నిబంధనావళి తెలియకనే మాట అని, కాంగ్రెస్ నిబంధనావళి ప్రకారం వారూ ఓటింగు హక్కువున్న నామ్యులే నని అనుభవజ్ఞుడైన ఒక కాంగ్రెస్‌వాది వ్యాఖ్యానించారు. మొత్తానికి బ్రహ్మానంద రెడ్డివర్గంవారు ఐదుమందీ ఏకగ్రీవంగా 7 పేర్లు ప్రతిపాదించగా; మిగిలిన నలుగురు గందరగోళంలో పడిపోయారు. దీన్నుబట్టి ఆ నలుగురు తమ అభ్యర్థుల విషయంలో ముందుగా ఒక నిర్ణయానికి రాలేదనేది స్పష్టమవుతుంది. బహుశా వారు కమిటీలో ఈ పరిస్థితి పీర్చుతుందని వూహించలేదేమో?

రెండుమూడిమంది నామ్యులు వ్రాసిన పేర్లు కేంద్రపార్లమెంటరీబోర్డుకు పంపబడునని తెలుస్తున్నది. పార్లమెంటరీ బోర్డు మెజారిటీ సూచనను యథాతథంగా ఆమోదిస్తుందో; లేక కొన్నిమార్పులేమైనా చేస్తుందో చూడవలసివుంది. రిపబ్లిమంత్రి మాత్రం అప్పుడే ఢిల్లీకిపోయాడు. ముఖ్యమంత్రి పోబోతున్నాడు. రెండవ 'యుద్ధం' ఢిల్లీలో జరుగుతుందన్నమాట! ఇక్కడ వూహించడం పార్లమెంటరీబోర్డు చూచుచేయడమంటూ జరిగితే వొక్కలింగంగారిని తినివేసి, బుచ్చయ్యగారిని చేయవచ్చునంటారు. సంజీవరెడ్డిగారు, వి. సి. వగైరాలు వట్టుబట్టే విలియమ్సు విషయం ఏమవుతుందో తెలియదు.

ముఖ్యమంత్రివర్గం నూదించిన వ్యవసాయ మంత్రివాయకుడు మోసెస్‌గారి అభ్యర్థిత్వం విషయంలో, కేంద్రపార్లమెంటరీబోర్డులోని ఒక నామ్యుడికి అనక్తి వున్నదని తెలుస్తున్నది. అటువంటప్పుడు ఇదివరకు రెండు సార్లు నామ్యుడుగావుండిన విలియమ్సు విషయంలో సంజీవరెడ్డి వర్గీయులు పట్టుబట్టినా ప్రయోజనం వుంటుందా అని అనుమానం వెలిబుచ్చుతున్నారు. శ్రీ సంజీవరెడ్డిగారు రేపు జనరల్ ఎలక్షన్లలో అభ్యర్థులను నిర్ణయించే ఎన్నిక సంఘంలో నామ్యుడేకాని, ఇప్పుడు విడిని వరిశీలించే పార్లమెంటరీబోర్డు నామ్యుడు కాదనేది గమనార్హమైనవిషయం.

కౌన్సిల్ అభ్యర్థుల సెలక్షన్ మార్పు చెందిన రాష్ట్ర రాజకీయాలలో ప్రథమాధ్యాయం మాత్రమే. ఇవి ఇట్లనే కొనసాగితే ముందుండబోతుంది మునళ్ల వండుగ.

* * *

ఒకవైపు సంజీవయ్య బ్రహ్మానందరెడ్డిగారిపైన పి. సి., రామచంద్రారెడ్డి ప్రభృతులను వుసికొల్పుతూ, ఇంకోవైపు దగ్గరచేర్చుకొనుటకు ప్రయత్నిస్తున్నారా అనిపిస్తున్నది. కాకినాడ మహానభల అనంతరం ఢిల్లీకి పోయిన శ్రీ సంజీవరెడ్డి బ్రహ్మానందరెడ్డిగారికి ఒక వుత్తరం వ్రాశారని; రాష్ట్రంలోని రాజకీయపరిస్థితులు తనకు బేదాన్ని కల్గిస్తున్నాయని, ప్రశాంతంగా చర్చించుకొనుటకు ఢిల్లీకి రావలసిందిగా అందులో కోరారని తెలుస్తున్నది. బ్రహ్మానందరెడ్డిగారు దానికి జవాబిచ్చారో లేదో తెలియదు. బ్రహ్మానందరెడ్డిగారు రేపు ఢిల్లీకి పోయినపుడు మర్యాద కొరకు సంజీవరెడ్డిగారిని కలసుకోవచ్చునేమోకాని, ఇక విరిదువురిమధ్య పూర్వపు స్నేహ సంబంధాలు నెలకొనడంకష్టమంటున్నారు. చూద్దాం!

* * *

వి. సి. ని మంత్రివర్గంనుండి తొలగిస్తారని, కనీసం వారి శాఖలైనా మార్పు తారని ఈవారంలో వదంతులు విస్తృతంగా వ్యాపించాయి. కాని తెలిసినవారు మంత్రివర్గంనుండి తొలగించడంకంటే, శాఖలు మార్చే అవకాశమే ఎక్కువని చెప్తున్నారు. మొత్తానికి ఏదోఒకటి జరిగితీరేట్టేవుంది. నాలుగురోజులనాడు హిందూ పత్రికలో ఢిల్లీవార్తావ్యాఖ్య ఒకటి వచ్చింది. అందులో ఒక వాక్యం అందరి దృష్టిని ఆకర్షించింది. వి. సి. సుబ్బారెడ్డిగారు ప్రతి ముఖ్యమంత్రితోనూ మర్యాద వహరించేది దానిసారాంశం. వి. సి. నిగూర్చి అందరూ విభిన్నంగా అభిప్రాయపడుతున్నారనుటకు ఇదొక దిన్ను సాదృశ్యం.

తనకు వ్యతిరేకంగా తన మంత్రివర్గ సహచరులైన శ్రీ రామచంద్రారెడ్డి వ్యవహరించడాన్ని ముఖ్యమంత్రి ఏదృష్టితో పరిగణిస్తారోనని ప్రశ్న క్రొత్తగా వుత్పన్నమైంది. దీని పరిణామాలు వేచిచూడవలసివుంది.



సింహపురి లలితకళానమితివారు యిటీవల సంగీత దర్శకుడు శ్రీ ఎన్. రాజేశ్వరరావుగారిని సన్మానించిన సందర్భంలో, శ్రీ వి. కృష్ణమూర్తి రచించిన 'అనురాగాలు' నాటికను నెల్లూరు రెవిన్యూ కేంద్రంవారు ప్రదర్శించారు-చిత్రంలో ఎడమనుండి: కృష్ణమూర్తి (రచయిత), నటీనటులు: ఇ. వి. ఎల్. నరసింహారావు, కె. కృష్ణయ్య, జి. రామమూర్తి, శ్రీమతి వుప్పలత, వి. వి. సుబ్బారెడ్డి.

రూపాయవిలువ తగ్గింపువల్ల

మైకావాణిజ్యానికి విరుద్ధమైన ముప్పు

రూపాయలలో మైకాఫ్లోర్‌ధరలు పెంచాలని విజ్ఞప్తి

మొత్తానికి రూపాయవిలువ తగ్గింపు ఎన్నో అనర్థాలకు దారితీసేటట్టేవున్నది. దేశాన్ని మరింత దివాలాతీయించేటట్టేవున్నది. దాని ప్రభావం అప్పుడే గూడూరు మైకా మీద బాగా కనపడుతున్నది. నెల్లూరు జిల్లాలో విదేశమారక ద్రవ్య సాధకవరిశ్రమ ఏమాత్రం గూడూరు మైకా మాత్రమే. సంవత్సరానికి కోట్ల కొద్దీ విదేశమారక ద్రవ్యాన్ని సంపాదించి పెడ్తున్నది.

మన రూపాయవిలువ తగ్గింపువల్ల ప్రస్తుతం మైకానరఖులకు వుండేధరలు పడిపోయి విదేశమారక ద్రవ్యంలో మనం దాల నష్టపడిపోవల్సి వస్తుందని యిక్కడి మైకా వాణిజ్యవర్గాలవారు బాల అందోళన పడ్తున్నారు. ఉదాహరణకు 6 శేదికి పూర్వం ఇండియాలోని మైకా ఫ్లోర్ ధరల ప్రకారం రు 10 ల మైకా విదేశాల్లో 15షిల్లింగులు. అట్టాంటిది ఈనాడు అదేరు 10 ల మైకా విదేశాల్లో 9½ షిల్లింగులే అవుతున్నది. అంటే మైకా ఎగుమతి దారునికి ప్రతి రు 10 ల మైకాపు 5½ షిల్లింగుల నష్టం వాటిల్లుతున్నది. అంటే 50 శాతం కంటే ప్లైగానే నష్టం కల్గుతున్నదన్నమాట. ఈ విధంగా రూపాయవిలువ తగ్గింపు మైకా వాణిజ్యానికి తీవ్ర అశనిపాతంలా తయారైందన్నమాట.

ఈ అందోళనను వ్యక్తంచేయడానికి గాను గూడూరు మైకాచేంబర్ అసోసియేషన్ వారు 6 శేది సాయంత్రం ఎం. ఎన్. రెడ్డి అండ్ కంపెనీ భవనంలో శ్రీ దొడ్డ భాస్కరరెడ్డి అధ్యక్షతన సమావేశమై చర్చించుకొన్నారు. మనకు జరిగే నష్టాన్ని నివారించేందుకు విదేశస్తులకుకూడా నష్టం వాటిల్లేటట్లు చేయకుండా 6 శేదికిపూర్వం వారిద్రవ్యంలో (అంటే స్టెర్లింగులు, డాలర్లు, రూబిల్స్ వగైరాలలో) యేధరలకు కొనుగోలు చేస్తుండినారో ఆ ధరలకు సమానంగా వచ్చేటట్లు మైకా కనీసధరలను (Floor prices) రూపాయలలో పెందాల్సిందిగా కోరుతూ అత్యవసర తీర్మానంగావించారు. ఇతర యేదేశంవారుకూడా మైకానరుకును మనరంటే తక్కువధరలకు యిస్తారనే భయం వుండాల్సిన పనిలేదుగనుక, రూపాయవిలువ తగ్గించుకొన్నందువల్ల విదేశ మారకద్రవ్యంలో వచ్చే నష్టాన్ని భర్తీచేసి నరిపోయేధరలు (రూపాయి విలువలో) తక్షణం పెంచడం అవసరమని కూడా కోరారు.

అంతేగాకుండా ఈ డీవాల్యూయేషన్ వలితంగా 1 కిలోకు 50 పైసల నుంకం విధించారు. మైకాలో టన్నుకు రు. 300 మొదలుకొని రూ. 500 దాక ధరలు వుండే అనేక రకాలున్నాయి. వీటిపైన తూకంఆధారంచేసుకొనినుంకంవిధించడం సక్రమంకాదనీ, 6 శేదీలోగా వొప్పందాన్నట్టి ఆర్డర్లపైన ఎగుమతి నుంకం వేయకూడదనికూడా తీర్మానాలుచేశారు. చేంబర్ కార్యదర్శి శ్రీ నెలబల్లి సుబ్బారెడ్డి పైతీర్మానాలను ప్రతిపాదించగా చర్చించబడి యేకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి. ఈతీర్మానాలను కేంద్ర ఆర్థిక వాణిజ్య శాఖామాత్యులకు, కలకత్తాలోని మైకా ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్ చేర్మాకు తంతులద్వారా పంపడంకూడా జరిగింది.

సంస్కృతీ సమ్మేళనం

గూడూరు సంస్కృతి సమ్మేళనం యేర్పడి 12 యేళ్లు గడిచాయి. ఆ తొలి నాటి పరిస్థితులువేరు, ఇప్పటి పరిస్థితులు వేరు. ఇప్పుడు 5 వేల జనాభా కలిగిన గ్రామాల్లో సైతం నాటిక, నాటక పోటీల పేరుతో పరిషత్తులు వెలసి ప్రయిజులు వెదజల్లుతున్నాయి. ఎద్దిపిద్ది నాటకాలన్నీ ప్రదర్శింపబడుతూ వున్నాయి. వాటికే ప్రయిజులివ్వబడుతున్నాయి. ఈ బాపతు పరిషత్తుల్లో ప్రదర్శింపబడే నాటకాల్లో బాలవరకు బాలా పేలంగానే వుంటున్నాయి. 40 పేజీల వున్నకముంచే బాల అణాకాణీ రచయితకూడా నాటకం వ్రాసి పడేస్తున్నాడు. నూనూగు మీసాలు వస్తున్నాయంటేచాలు ప్రతివొక్కడూ నటకుడై పోతున్నాడు. ఊరకంగా ఆంధ్రలో నాటకాలదండు బయలుదేరుతున్నది. ఈ దుస్పరిణామానికి కారణం ఎవరు? అని అడిగితే ఎవరని చెప్పగలం? ఈపోటీలు నిర్వహించే సంస్థలే అనిపిస్తుంది వొక రకంగా. వది చెత్తనాటకాలను పోటీలకు ఆహ్వానించడం, ఆ వది చెత్తల్లో వొక వుత్తమ చెత్తకు బహుమతి ఇవ్వడం, వాళ్లు పోటీలేనుకొని తిరగడం, దురభిమానాన్ని పెంచుగోవడం; రాశి పెరుగుతున్నంతగా గుణం పెరగకపోవడం, ఎన్ని అవశ్యంశాలున్నా పోటీ నిర్వాహకులకు ఎలాంటి వట్టింపూ లేకపోవడం– ఈ పరమచండాల మైన దోరణి ప్రతిచోటా కనపడుతున్నది.

12 యేళ్లనాడు సంస్కృతీ సమ్మేళనం యేర్పడిననాటి పరిస్థితి వేరు, ఇప్పటి పరిస్థితివేరు. తామరతంపరగా ప్రతిచోటా యీ పోటీలు నిర్వహించే సంస్థలు బయలుదేరినప్పుడు, 'సంస్కృతి సమ్మేళనం' యీ బాపతువాటిల్లో చేరిపోకుండా తన ధ్యేయాన్ని మార్చుకొని మరో పరిధిలో నాటకకళకు నిజమైన సేవచేయడం బాగుంటుందేమో అనిపిస్తుంటుంది వొక్కోసారి. గూడూర్లో గత 26 శేది మండి 29 శేది దాకా జరిగిన సంస్కృతీ సమ్మేళనం పోటీల్లో మొత్తం 3 నాటకాలు, 7 నాటికలు, 7 ఏకపాత్రాభినయాలు ప్రదర్శింపబడ్డాయి. ఈ ప్రదర్శింపబడినవన్నీ చెత్త అనడానికి లేదుగాని, వీటిల్లో బాల వరకు చెత్తేఅని చెప్పవచ్చు. న్యాయ నిర్ణేతల అభిప్రాయంకూడా యిదేననిపిస్తుంది. ఒకటి రెండు మాత్రమే వుత్తమంగా వుండినాయి. ప్రయిజులురాని కొందరు న్యాయనిర్ణేతలను, నిర్వాహకులను గూడూరు వీధుల్లో బహిరంగంగానే దుయ్యబట్టడం ప్రారంభించారట. ఈ ధోరణులు వున్నప్పుడు 'సంస్కృతి సమ్మేళనం'వారు యేపేటా యీ పోటీలపేరుతో హైరానా పడడం నేనికి? ఇది మానుకొని మరో మంది పనేదైనా తలపెట్టడం మంచిది కాదా?

—మా. వి.

నీరుల్లి పంట

(4 వ పేజీ తరువాయి)

భూసారప్రయోగాలు జరిపారు. 55 కోజులు పెరిగిన ఉల్లినారును తీసి ఇంకొకచోట వేయడం ఆ విధంగా వేసిన తరువాత 3 నెలలకు పంటను త్రవ్వి తీశాడు.

ఈ ప్రయోగ వలితముగా ఎకరానికి 50 మరియు 100 పొవ్వ నత్రజని వేయగా అనలు ఎరువులు వేయని నేలకంటె 22 మరియు 37 శాతము ఎక్కువ వండినట్లు తేలింది. 6''×6'' ఎడంలో నాటిన నారు ఎకరానికి గరిష్ఠ ప్రమాణంలో పంట ఇచ్చినట్లు తేలింది. మరియు 6''×6'' దూరంలో ఎకరానికి 100 పొవ్వ వంతున నత్రజని వేసిన నేలలో అత్యధికమైనపంట వండినట్లు తేలింది.

[ఎ. ఐ. ఎస్.]

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

ఒక్క మార్పంగికుశే నరితూగలేక పోయారు కచ్చేరి అనంతరం డాక్టరు వెలవాడ గోపాలరెడ్డి నూతన వస్త్రాలతో చందన తాంబూలాలతో నంగీతకాంతలను శాస్త్రీయంగా నన్మానించారు. ప్రారంభంలో యువభారతి అధ్యక్షులు శ్రీ యం. వట్టాలిరామరెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పౌరులనుండి ప్రోత్సాహం దిగజారిపోతున్నదనే అవేదనను వ్యక్తం చేశారు. జనం తగినంత రాలేదని కాదు గాని, ఇంత పెద్ద టౌన్‌హాలులో గాకుండా యే వండాఫీసో లేక జి.వి. హాల్లో అయి వుంటే బాగుండేదనిపించింది.

లక్ష రెమిషన్

వెంకటగిరి తాలూకాలో ప్లేగు ఎండి పోయిన వలితంగా ఈ నంవత్సరం లక్ష రూపాయల రెమ్తురెమిషన్ ఇచ్చినట్లు గూడూరు నబ్‌కలెక్టరు శ్రీ అర్. పార్థసారథిగారు చెప్పారు.

బంగారుధర

రూపాయవిలువతగ్గింపబడిన వలితంగా బంగారుధర పెరిగింది. రూపాయ విలువ తగ్గకముందు నవర రూ 114 లు వుండినది రూ 120 లకు పెరిగింది. 146 రూపాయలుండిన 10 గ్రాముల అవరంతిధర 170 రూపాయలకు పెరిగి, 150 వరకు తగ్గి, 9 శేది 161 రూపాయలకు వచ్చింది.

నెల్లూరు బజారు

మొలగొలుకులు 8½ కి (వట్టి)		440–00
జి. వి.	,,	440–00
కేనర్లు	,,	340–00
తెల్లకేనర్లు	,,	360–00
ఈశ్వర్లు	,,	320–00

CALGAS

కాల్‌గ్యాస్ స్టవ్‌లు

ఇటీవల కొద్దిరోజులనుండి స్టాకులో లేనందువల్ల చాలమంది అనంతృప్తితో నిర్మూరంగా తిరిగి వెళ్తూ వచ్చారు. ఇప్పుడు మీరు ఆశాభంగం చెందనక్కరలేదు. కాల్‌గ్యాస్ స్టవ్‌లు రెడీగా వచ్చివున్నాయి.

త్వరపడండి!

తిరిగి నిర్మూరపెట్టకండి-

రెడ్డి అండ్ రెడ్డి

కేడియో ఇంజనీర్లు.

ఫోన్ :: 264.

విద్యార్థులకు ఉచితభోజనం

దిబ్బమూరు హైస్కూలులో 17-6-66 శేది మొదలుకొని బడవ పారము పెట్టబడును. చేనవారికి ఉచిత భోజన వసతి సౌకర్యములు కలుగజేయబడును. కావున వెంటనే వచ్చి సీట్లు రిజర్వుచేనికోవలెను.

జి. మార్కండేయనాయుడు,
సర్పంచ్ – దిబ్బమూరు.

Nedurumalli Balakrishna Reddy Science and Arts College,

"Vidyanagar" Vakadu, Nellore Dt.

ADMISSION 1966-'67.

The college reopens for admission for P. U. C., B. Sc., and B. A., Courses from June 13th 1966. Applications for the said courses and the prospectus can be obtained on payment of Rs. 3-00 at the college office or on a remittance of the same by M. O. or Postal order addressed to the Principal, "Vidyanagar", Kota P. O. Nellore Dt. besides, an amount of Rs. 2-00 is to be remitted along with the application form duly filled in towards registration fee.

The Courses Offered Are:-

P. U. C.
i Mathematics and Physical Sciences.
ii Biological Sciences and Physical sciences
iii Elements of Economics and Civics and World History.
iv World History and advanced Telugu.

B. Sc.
i Mathematics, Physics and Chemistry.
ii Zoology, Botany and Chemistry.

B. A.
i Economics- History and Politics.
ii Economics, History, and English
iii History, Politics and English
iv History, Economics and Advanced Telugu
v Economics, Politics and advanced Telugu
vi History, Telugu and English

Applications duly filled, and accompanied by all the documents as per the prospectus should be sndmitted to the College office immediately

The College Classes for P. U. C., B. Sc., and B. A., commence from 21st June, 1966.

—N. Janardana Reddy,
Correspondent.

Nedurumalli Venkata Reddy Memorial Basic Training School,

Vakadu, Nellore Dt., A. P.

Applications are invited from candidates for admission in to Senior Basic Grade Training Course for the years 1966-68. Last date to receive the applications is 20th June, 1966-

1. Stipends will be paid at the rate of Rs. 35/- per mensem to the candidates subject to availability of funds.

2. General qulifications required:
(a) Failed B. A.,
(b) Passed P. U. C., or failed.
(c) Passed Multipurpose or Higher Secondary.
(d) Passed S. S. L. C. or Matriculation.
(e) completed S. S. L. C.

3. The age of the candidate on 1st July, 1966 should not exceed 25 years.

4. Candidates with physical deformities of any kind will not be admitted.

5. The applications should accompany the necessary doouments.

(A) Attested copy of General Educational Qulification certificates and marks.

(B) Satisfactory evidence of date of birth (S. S. L. C. first page Etc.,)

(C) Conduct Certificates issued by two respectable persons.

(D) A statement of immovable property certificate issued by the Tahsildar.

(a) (Property Statement for not less than Rs. 1500/- signed by the village munsiff and counter signed by the Tahsildar)

(b) Security Certificate from the owner of the property which must be signed by the owner and the student in the presence of a Revenue officer not lower in rank than a Tahsildar.

(E) Nativity Certificate.
( ) Certificate of health.
( ) Married women should produce non-pregnency Certificate.
H) Married women should produce willingness Certificate from their husbands.

Note: The candidates who are admitted should reside in the Hostel attached to the Training School compulsorily, and the expenditure have to be met by them.

—N. Janardana Reddy,
Correspondent.

మీరు ప్రతి నిత్యమూ
నమ్మకంగా వాడతగినది

నేషనల్
కాఫీపొడి
వక్కపొడి

అన్నిషాపులలోను
లభించును.

* * *

నేషనల్
కాఫీ వర్క్స్,

స్టోర్‌హౌస్‌పేట—నెల్లూరు

రావూరు పంచాయతీ సమితి
టెండరు నోటీసు

***

ఈ దిగువ పేర్కొనిన వ్యవహారము సోషల్ వెల్‌ఫేర్ వ్యవస్థాపన్టలు రావూరులో వున్న 70 మంది విద్యార్థులకు విద్యము, తదితర అహారవస్తువులు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లు 20-6-66 తేది సాయంత్రము 5 గం॥ పరను రావూరు బ్లాకు డెవలప్‌మెంటు అధికారివారిచే కోరబడుచున్నవి.

వివరములు:-

(1) పనిపేరు:- 70 మంది విద్యార్థులకు విద్యము తదితర సరకులు సరఫరా చేయుట.

(2) ఒక విద్యార్థికి ఒకరోజునకు సరఫరా చేయవలసిన వస్తువులు.

(1) విద్యము 438 గ్రాములు.
(2) పప్పు 44 గ్రాములు.
(3) నూనె 17.5 గ్రాములు.
(4) పాలు 8.8 గ్రాములు.
(5) కూరగాయలు 0-03 న. పై.

పై సరకులకు కావలసిన మిగిలిన వస్తువులు అనగా మిరపకాయలు, ఉప్పు, చింతపండు, దనియాలు, అవాలు, కట్టెలు వగైరాలతోనహా. అన్ని వస్తువులు మొదటి తరగతికే చెందినవిగా యుండవలయును.

(3) సరఫరా చేయవలసిన కాలము:- 10½ మానము అనగా 1-7-1966 నుండి 15-5-1967 తేది వరకు.

(4) చెల్లించవలసిన డిపాజిట్టు:- రు. 100.

(5) ప్రభుత్వంవారు ఒక్కొక్క విద్యార్థికి నిర్ణయించిన రేటు నెల 1-కి రు. 20.

టెండరు ఫారములు తదితర వివరములతో స్వయంగాగాని, పోస్టుద్వారాగాని రావూరు పంచాయతీ సమితి కార్యాలయం నుండి పొందవచ్చును. టెండర్లు 20-5-66 తేది సాయంత్రం 2 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు అధికారివారిచే తెరువబడును.

ధరావత్తుసొమ్ము గవర్నమెంటు ట్రెజరీలో రావూరు పంచాయతీ సమితి నిధికి చెల్లించి వచ్చిన రసీదును టెండరుతో జతపర్చవలయును. మొన్నిచ్చిన టెండరు రద్దుచేయు రు. 100/-లకు సాల్వెన్సు సర్టిఫికేటు దాఖలుచేసి అహారవస్తువులు సరఫరా చేయుటకు అగ్రిమెంటు చేయవలయును.

టెండరుదారునేను కారణము తెలుపకయే నిరాకరించుటకు బ్లాకుడెవలప్‌మెంటు అధికారిగారికి సర్వహక్కులు ఉన్నవి.

డి. సత్యనారాయణమూర్తి,
బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి.

అమ్మకమునకు
ఇల్లు

స్థలము 60 అంకణములు.
ఇల్లు 24 అంకణములు.

గంటసాల సీతారామయ్య,
16/33, బొగ్గులగడ్డవారివీధి,
(మంజుహోటలు ఎదుట)
నెల్లూరు.

నర్సరావుపేట డి॥ము॥ కోర్టులో

E. P. 25 of 66. O. S. 11 of 57.

వల్లూరి అన్నపూర్ణమ్మ —వాది.
వల్లూరి వెంకయ్యవగైరాలు—ప్రతివాదులు.

గుంటూరు డి॥ నర్సారావుపేట సబ్ డి॥ లో చేరిన గోవిందపురం గ్రామములో 1-వ ప్రతివాది వల్లూరి వెంకయ్యగారి తాలూకు ఈ దిగువ నుదహరించిన స్థిరాస్థి పై కోర్టువారి యెదుట 13-6-66 తేది పగలు 11 గంటలనుండి వేలము పాటలు జరుగును. గనుక కావలసినవారు వచ్చి కొనుగోలు చేసుకొనవచ్చును.

నదరాస్తిపైన ఎట్టి అన్యాక్రాంతములులేవు.

(1) డి.నె. 775 రు A గుర్తు యె 3-75 ట్లు
(2) డి. నె. 776 రు యె 12-66 ట్లు
(3) డి.నె. 809 రు A గుర్తు యె 6-77 ట్లు
(4) డి. నె. 473 రు యె 5-12 ట్లు
(5) డి.నె. 767 రు A.B.C యె 4-16 ట్లు
(6) డి.నె. 460 రు C గుర్తు యె 2-06 ట్లు
(7) డి.నె. 460 రు B గుర్తు యె 0-62 ట్లు
(8) డి. నె. 810 రు యె 2-31 ట్లు
(9) డి. నె. 788 రు C యె 1-97 ట్లు
(10) డి.నె. 787 రు C యె 0-45 } యె.ట్లు
డి.నె. 788 రు D యె 0-79 } 1-24
(11) డి. నె. 661 రు B గుర్తు యె 1-96
శెంట్లులోయె 1-40 శెంట్లు.
డి. నె. 660 రు యె 0-90 ట్లు.
—వెరశి యె 2-30 ట్లు.
(12) డి.నె. 388 రు A గుర్తు యె 3-91 ట్లు
డి. నె. 360 రు యె 0-87 ట్లు.
—వెరశి యె 4-10 ట్లు.
(13) డి. నె. 404 రు B గుర్తు యె 8-09
శెంట్లులో యె 1-00 శెంట్లు.
(14) డి. నె, 642 రు యె 1-01 ట్లు.
డి. నె. 643 రు యె 4-18 శెంట్లులో
యె 2-09 శెంట్లు.
—వెరశి యె 3-10 ట్లు.

1 to 14 అయిటములు మొత్తం వీరియా యె 41-14 శెంట్లు మించుమేరె బాయింటు 1/16 వంతు యె 2-57 ట్లు శేరీ మెరక తూమి. నర్కారుపాట రూ. 3000/-

—టి. యస్. యల్. నారాయణ,
వాది వకీలు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

I. A. No. 650 of 1966.

O. S. No. 109 of 1966.

కాకి బుచ్చయ్య వగైరాలు
—(వాదులు) - పిటిషనర్లు.

నల్లారి కృష్ణమ్మ వగైరాలు
—(ప్రతివాద్లు) - రెస్పాండెంట్లు.

— ప్రకటన —

పై నెంబరున వాదులు తమ తరవున, ఇంకా పెదకొత్తవల్లి గ్రామములోని గవర్నమెంటు కుంటలోనుండి నీరు తెచ్చుకునే వల్లెప్రజల తరవున ప్రతివాదులపైన దావా తెచ్చి అట్లు తాము వ్యతినిధులుగా దావాచేయుటకు పై కోర్టువార్ని పర్మిషన్ అడుగుచూ పైనెంబరు పిటిషను దాఖలుచేసి వున్నందుకు ఎవరికైనా ఏలాటి అభ్యంతరములున్న యెడల 30-6-66 తేదిన పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై స్వయముగాగాని, వకీలు ద్వారా గాని తెలియవర్చుకునేది.

—కరవది వెంకటేశ్వరులు,
వాదుల అడ్వొకేటు.

తిమ్మారెడ్డి పదార్థాలు

కాంగ్రేసు రాజకీయ మహాసభ

కాకినాడనభలో కాంగ్రెసు నిండు పేరోలగంలో వేనవేలప్రజల
మధ్య పెద్దలెంతమందో మాట్లాడారు
మూడ్దినాలుపాటు ముర్ధకొడుగు!

వద్దుమనకుఅవట వాదోవవాదాల
చర్చ అర్చలేము తీర్చదోము
తలదరాదుబ్బు తలకాయలెడిపోద్ది
వినుగుపాశకరులకు వేస్టు సైము!

కవినాకుక్రొత్త ఎవరో వెంగళరావు
ఎక్కడోడొఅయ్య ఏమొగాని
వక్తృత్వశ్మారధము వందాయతి వుద్య
మాన్నిగూర్చి తారుమారుజేసి!

కళి! సెబాసు! ప్రజలు బాగువడ్డారంట
ఆర్థికంగవొక్క అడుగుముందు
జేసిరంట! గద్దెనెక్కాక నర్వంచ
లొచ్చినాక, డూవు వుత్తగ్యాసు!

బాగువడిరికొంత బ్లాకుడెవలెప్మెంటు
అపినర్లు సమితిఅధ్యక్షులు
అంతమటుకె, పల్లెలగ్గిగోళములాయె
రుద్రభూములాయె, రోతచెపితె!

ఇనమడుగు హైస్కూలు

ప్రాకులాడుతుంటె ప్రాథేయపడుతుంటె
పూళ్లనాళ్లజనము స్కూళ్లకొఱకు,
తాముకావుదనము తాకించుకోబోదు
వూడబెరుకుతుంటె వున్ననూళ్లు!

బోలెడంతమంది భూస్వాములున్నారు,
కలరువందలాది కలిగినోళ్ళు
అందఱందఱోర! హైస్కూలువిషయంలో
ముందుకొరడురాదు ముష్టిచెట్లు!

అనువర్తిలేంది అది గ్రామమేగాదు,
వుండకుంటెనూళ్లు వూరుగాదు,
అలొచించుకోండి అఱర్లొకొచ్చింది
చేరుమేంతొబొయ్యి చెవ్వుకోండి!

రిక్షావాలా సమ్మె

నేడు నాడుగూడ నెల్లూరుఐస్టీలో
నమ్మెశేర! మంది నందడేర!
నేత్రములకువిందు, సీదేమిబొయ్యింది?
యాదినాల్లొనాయ్న యిదొకషోకు!

అదునుపదునుజూది అయత్రమౌతుంది
మందిమార్బలంతొ మాస్కొదండు
దినిఎజ్జదళము సిగవట్టుగ్వోతాల
లారసాటి, జైలు లాబిదార్తి!

కోడూరు రమణారెడ్డి

అడ్వొకేటు కవికి అభిమానపాత్రుండు
సాధుభాషిఎంతొ సౌమ్యగుణుడు
కోర్టుకింకరాడు కోడూరురమణార్డి
కన్నుమూసినాడు మొన్నవారం!

తిరుమూరు గోపాలరెడ్డి పెళ్లి

ఉన్నతాశయాలు, వుత్సాహవంతుండు,
ముఖ్యమైనవనికి ముందుమనిషి,
వద్దువద్దుఅంటు వరంబంటివాడయ్యె
రాతవుంటె అప జేతగాదు!

——

జనవాణి
(4వ పేజీతరువాత)

ప్రజలు మన రాజకీయనాయకులమీద అధారపడినుండేనమయంలో వ్రజలు స్థానిక రాజకీయవార్తలపై మోజుచూపడం వింతకాదు. పత్రికలం తమదృష్టిని వాటి పైకి మళ్ళించడమూ వింతకాదు.

మద్రాసు —ఎస్. రామచంద్రారెడ్డి

కనిగిరిలోనే కాలేజి

నెల్లూరు మెట్టతాలూకాల్లో ఒక కాలేజి స్థాపించే విషయమై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నంవత్సరంక్రితం ప్రోత్సాహపూర్వకంగా ప్రకటించినప్పటినుండి మెట్టతాలూకాలకు మధ్యప్రాంతమైన కనిగిరిలోనే ఆ కాలేజి స్థాపించడం సముచితమనే భావం అందరిలోనూ యేర్పడ్డది. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు కనిగిరి కాలేజి స్థాపనకు రెండులక్షలు విరాళం వాగ్దానం చేయడంకూడా జరిగింది. కాని ఇప్పుడు ఆ విరాళంతోనే కందుకూరులో కాలేజి నెలకొల్పే కృషి సాగుతున్నట్లు తెలుస్తున్నది. కనిగిరికి పాదిలి 18 మైళ్ళు, దర్శి 30 మైళ్ళు, కందుకూరు 30 మై, వుదయగిరి 45 మై, కంభం 40 మై. దూరంకలిగి అన్నితాలూకాలకు మధ్యనువుంది. కాని కందుకూరుకు వుదయగిరి 75 మై, దర్శి 60 మై, పాదిలి 48 మై కంభం 70 మై, కనిగిరి 30 మైళ్ళ దూరంలో వున్నాయి. అందువలన కందుకూరు యే విధంగాను అర్హంగా వుండదు. అదీగాక కందుకూరుకు 30 మైళ్ళలోనే వున్న ఒంగోలు, కావలిలో యిప్పటికే కాలేజిలువున్నాయి. కనుక యీ కాలేజి విషయమై మంత్రి చెంచురామానాయుడు గారు విశాల దృక్పథంతో వ్యవహరింది ఆరు వెనుకబడిన తాలూకాలకు ప్రయోజనకారిగా వుండేటట్లు చూడగలరని విశ్వసిస్తున్నాను. కేవలం స్థానికంగా, సంకుచితంగా వారు ఆలోచించక వుదారంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నాము.

కనిగిరి, —ఎస్ ఎ రవూఫ్

కరెంటు బాధలు
గమనించేవారు లేరా?

నమ్మదంలో బోలెడన్ని నీళ్ళున్నవిగాని త్రాగడానికి మంచినీటిచుక్క లేదన్నట్లుగా కోవూరు ధర్మల్ స్టేషన్‌లో బోలెడంత కరెంటు వుత్పత్తి అవుతుందిగాని పక్కన బల్బు వెలగడానికి లేదు—అన్నట్లుగా తయారైంది పరిస్థితి. కరెంటుకోతవచ్చింది, నిజమే. కాని వీధిదీపాలకొన్ని నిర్దిష్టసమయాల్లో కరెంటు వాడకాన్ని నరిచేయడం జరుగుతుంది కాని ఈ అబందరలేదిటి? గత 20 రోజులుగా ఎన్నివర్యాయాలు కరెంటు పోతున్నదో గమనించేవాడేడి? ముఖ్యంగా మన ప్రాంతాల్లో రైసుమిల్లులెక్కువ. మిల్లు దంపకం జరిగేటప్పుడు కరెంటుఆగితే ఎక్కడమరలుఅక్కడ 'జామ్'అయిపోయి నిల్చిపోతాయి. వాటిని అడ్డంతీసి నర్దుకొని మరలా మిల్లువడిలిన 10 నిముషాలకే మళ్ళీ కరెంటుపోతున్నది. మళ్ళీ అర్ధగంట ఆటవిడువు ఈవిధంగా నమయం వృధా, కూలీలుదండుగ. ఈవారంలో నాలుగు రోజులు కోవూరులో అనలు మామూలు లైట్లకే కరెంటు విడుదలచేయలేదు. లైట్లకు లేదు, అగ్రికల్చరల్ వంపుసెట్లకులేదు, రైసుమిల్లులకులేదు. 30 శాతం కోత పేరుతో 90 శాతం కోతగా తయారైతే ఎట్లా? ఒక నియమం, ఒకనిర్ణయం లేక పోతేయెట్లా? కోవూరువదలి ఎక్కడికో హైద్రాబాద్ ప్రాంతాలకు కరెంటు విడుదల చేస్తున్నారట. అక్కడికి సరఫరా చేయవచ్చు. కాని ఇక్కడివారిని నిలువునా దోత పెట్టేయడమేనా? దాలవల్లెలకు అనలు కరెంటే అపిపోతేకాదు. వీరిది అందరి, అలోచించేవాయలేరా?

కోవూరు —'ఒక రైసుమిల్లియుడు'

ప్రజాసోషలిస్టు పార్టీ సభ
(3-వ పేజీతరువాత)

వంతమైన వ్యక్తులు ఆ పార్టీల్లోవుండి సేవ చేస్తున్నారు కాబట్టే పార్టీలుగా వాటికి యింకా ఆమాత్రం గౌరవమైనా నిల్చివుంది.

కావలినభలకు విర్లంకా అంబే నాథ్ పాయ్, కామత్, హేమ్‌కారువంటి ప్రజాసోషలిస్టుపార్టీ అతిరథులంతా వస్తారని ప్రచారంజరిగి అనక్తిని రేకెత్తించింది కాని, తీరా సభలనాటికి అఖిలభారత ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షులైన శ్రీ ఎస్. ఎం. గోరే గారొక్కరే రావడంతో 28 తేదినాటికే కావలివాతావరణం చాలవరకు సిరనపడిపోయిందనేచెప్పాలి. ఆంధ్ర ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ కాతా జనార్దనరావు, కార్యదర్శిఅట శ్రీ ఎం. రామచంద్రరావు గారలువచ్చారు. బహిరంగసభలనీ, ప్రతినిధులసభలనీ వేణువేరుగా జరుపుతున్నారు, కావలి జి. వ. హైస్కూలు ఆవరణంలో. వీటన్నిటిలోను గోరేగారు వుపన్యాసాలు చేశారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సమస్యలవల్ల కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలను తూర్పారబట్టారు. ఒక మాటన్నారు గోరేగారు — కాంగ్రెసుకు ఈనాడు ఒకవరన, వాయి చేసుండా పోయిందన్నారు. నేటికాంగ్రెసుకు వంచ ముఖాలున్నాయట. కామరాజ్‌గారిదొక ముఖం; ఎస్. కె. పాటిల్, అతుల్యఘోష్ అండ్ కో వారిదొకముఖం; కృష్ణమీనన్, మాలవ్యాగారలదింకోముఖం; ఇందిరా గాంధీ, అశోకమెహతా, సుబ్రహ్మణ్యంగార్ల దింకోముఖం; మొరార్జీ, చారిఅనుజడుల దింకోముఖం — ఇట్లా ఒక విశాల ప్రభుత్వంపేరుతో ఒక మిశ్రమప్రభుత్వంగా అనేక బురలుకలతోడి పెత్తనంచేస్తున్నదనీ, ఇట్లాంటి కాంగ్రెసుపార్టీని వచ్చే ఎన్నికల్లో దీర్చిచెండాడాలని అన్నారు. మనమూ అటంబాంబు చేయాలన్నారు. అదవ్వారు, ఇదన్నారు, ఇంకా ఎన్నెన్నోఅవ్వారు. మొత్తానికి వారిఉపన్యాసం ఒక టానిక్ లాగానేవుండింది. ఇక ప్రతినిధులసభల్లో కొన్నితీర్మానాలుచేశారు — సోమశిల కావాలనీ, గోదావరిబ్యారేజిఐనంటనే నిర్మించాలనీ, ఇంకా ఇలాంటివే కొన్ని అమోదించారు.

ఎన్నన్నా యీ మహానభలకు మాత్రం ధారి శ్రీ తోట రామమూర్తిగారు. మహానభలను అహ్వాన సంఘాధ్యక్షులుగా వుండడానికి ఐదారు పిచ్చుకలాగా శ్రీ అల్లంటి సుందరరామిరెడ్డిగారు దొరికారు. వారు ఆడాయి సభల నిర్వహణవట్ల శ్రద్ధతీసుకొని కృషిచేశారు. విశ్వోదయా యుడు అయిన శ్రీ ఎఱ. వి. రమణయ్య, కావలి ప్రాంతంలో వ్రజా సోషలిస్టు యువ కార్యకర్తగా పనిచేస్తున్న రమణారెడ్డిగారు- యిత్యాదులంతా ఆటూ యిటూ తిరుగుతూ చక్కని యేర్పాట్లుచేస్తుండినారు.

కొందరు ఇతరతిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులు 'మగ విధవ'ల్లాకనబడితే అడిగాను—ఏమండీ నేరుగా తిరుపతినుండివచ్చారా అని. "అవునండీ, ఎటు తిరిగీ కావలి రావాలిగనుక తిరుపతి మొక్కుబడి చెల్లించుకొని మటీవచ్చాం. స్వామికార్యం, స్వకార్యం—"అనిఅన్నారు. మరికొందరు కార్యకర్తలు సభలు అయ్యీ కాగానే తిరుపతిబస్సుంకోసం వెతుకులాడ్డం ప్రారంభించారు. అవ్వడనిపించింది సోషలిస్టులు మూడనమ్మకాలవట్ల విశ్వాసంలేని అభ్యుదయులే అయినా కమ్యూనిస్టులంతని నాస్తికులుకాదని. అయినా తిరుపతివెళ్లడానికి, సోషలిజం స్థాపించడానికి సంబంధమేముంది కాని, కావలి తిరుపతి వెళ్ళేదారిలోనే వుండడం మూలంగా హాజరైన ప్రతినిధులసంఖ్య యీ మాత్రమైనా పెరిగిందనుకోవాలి. —మా వ్ర. వి.



★ ★ ★ మామద్రాను సినివిలేఖరి ★ ★ ★

- సినిమావారి సన్మానాల వెనుకజరిగే పసందైన భాగోతం
- రామినీడులో పరివర్తనరావాలి
- ఆమంచర్ల ప్రతిభను తెలుగువారికంటే తమిళులు, కన్నడిగులే గుర్తించారు
- బాధల్ని గుర్తించేకళాకారుడురామారావే

సన్మానాల తీపు

వదిచిత్రాలలో నటించి, నాలుగడబ్బులు గడించుకుని, ఇల్లూ, వాకిలీ పిర్పరచుకుని సుఖంగావుండవలసినస్థితిలో సినిమావారికి సన్మానాలపైమోజు ఎందుకు కలుగుతుందో అర్థంకాదు. పోనీ అవైనా ప్రజలుమెచ్చి, వారిపై అభిమానం, ప్రేమ పొంగి చేస్తున్నారాఅంటే అదీకనిపించదు.

ఇటీవల హీరో కాంతారావు నూరు చిత్రాలు పూర్తిఅయిన సందర్భంలో ఆయన స్వగ్రామంలో సన్మానం యేర్పాటైంది. నూరు చిత్రాలు పూర్తిచేసింది, నూరింటా నటించింది మద్రాసులో. అలాంటిది మద్రాసులోకాక కోదాడులో సన్మానం జరగడం ఆశ్చర్యంగానేవుంది. అదే మద్రాసులో జరిగితే, ఆ సందర్భానికి రావలసిన హంగు, పొంగు రావని భయపడ్డారేమో!

స్వగ్రామంవెళ్ళి తన దిన్నవాటినేస్తాలతో, పెద్దనాటి రాజకీయమిత్రులతో, ఈనాటి ప్రాంతీయప్రముఖులతో లాలూచీ పడివచ్చారు. సరే సన్మానంఅన్నారు, ఆ ఊరి హైస్కూలుకు పదివేలు – సారీ, విరాళం–పిదోరూపంలో, ఏదోకారణంగా చదివించేపిర్పాటు జరిగింది.

ఆ సందర్భంలో వాటిక ప్రదర్శన, నృత్యప్రదర్శన, ఊవన్యాసాలు...అన్ని టికీ అర్థంగదామరి. అది పెట్టుకున్నదెవరు? తనేగదా! ఆ కోదాడుప్రాంతంలో కాంతారావునుగురించి తెలిసినవారులేనట్లు అటు హైదరాబాదునుండి, ఇటు మద్రాసునుండి ప్రసంగికులువెళ్లడం, ప్రత్యేక రైల్వేబోగీ పాయిరావడం జరిగింది. పాపం మరో అయిదువేలన్నా ఖర్చయివుంటుంది.

సన్మానాలంటే నవ్వొస్తుంది. క్షితం ఏడాది మద్రాసులో ఓ ప్రముఖదర్శకునికి, నిర్మాతకు, అసంస్థలో పనిచేసిన నటీనటులకు సన్మానంచొరబి జరిగింది. అది ఎందుకుజరిగిందోతెలీదు. ఆ సన్మానానికి ఎంతో కొంత ఖర్చుఅయింది దండలకు, వాటికీ. ఆ దర్శకుడు వేయిరూపాయలు యిచ్చుకున్నాడు పాపం! పింఛర్మ, వేయి రూపాయలుయిచ్చి సన్మానం చేయించుకోకపోతే పింపోయింది!

ఇటీవల భానుమతికి పద్మశ్రీ బిరుదు వచ్చినవుడు కొందరువెళ్ళి 'అమ్మా నీకు సన్మానంచేస్తాం' అన్నారుట. 'ఖర్చు ఎంత? ముందు వు ఎంతచెల్లించుకోవాలి' అన్నది. సినిమావారికిజరిగే సన్మానాల వెనుక భాగోతం మహా పసందుగా వుంటుంది.

రామినీడు ప్రతిభకు నిర్మాతలు అహుతి

శ్రీ రామినీడు మంది మెచ్చదగ్గ దర్శకుడు కావచ్చు. వాకు దర్శకత్వం వహించిన చిత్రాలు రాష్ట్రపతి బహుమతులకు దాల దగ్గరగా వెళ్లిపోవచ్చు. కానీ ప్రతిభకు తగిన ధనం పొందలేదు.

'మాఇంటి మహలక్ష్మి' చిత్రం ఒక్కటి బాగా విజయవంతమైంది. ఆ తర్వాత అబ్బిందం మళ్లీ చిత్రం తియ్యలేదు. 'దివ్యరథమిగిలేది' అంటే, కొందరు ప్రశంసించారు, నిర్మాతలు బోర్డులుతిప్పారు. అనురూపావారు 'అనురాగం' తీశారు; దెబ్బతిన్నారు. అయినా నిలదొక్కుకొని, 'పల్నాటియుద్ధం' తీశారు. నాగమ్మ, బ్రహ్మనాయుడు పోరుతో, పారిపోయి, బోర్డులుతిప్పి, అపీసుకూడా ఖాళీచేశారు.

శ్రీ రామినీడు మరీ అశయాల మనిషి. ఏదేవో వున్నతంగా ఊహిస్తాడు. కానీ వాటిని ఆచరణలో పెట్టేటప్పుడు, వాస్తులు దాటిపోతాడు. అక్కడేదెబ్బ. ఆయన అదృష్టం కొద్దీ వుష్కళంగా డబ్బుపెట్టగల నిర్మాతలే దొరుకుతున్నారు. దివరకు వీమైనా, పీముగిలినా, ఆడబ్బు తనది కాదుగదా అనికాక, తనదీఅనే అభిప్రాయంతో చిత్రంతీస్తే అద్భుతంగా లాభాలు వస్తాయి. శ్రీ రామినీడులో ఆ పరివర్తన రావాలి.

'భక్త పోతన'తయారవుతూంది శ్రీ రామినీడు దర్శకత్వంలో. చూడగా చూడగా ఈసారి శ్రీ రామినీడు దర్శకత్వంకన్న, శ్రీ విశ్వేశ్వరరావు, నిర్మాణపు మెళుకువలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. నిర్మాత, దర్శకుని మించినజాగ్రత్త గుమ్మడి, రంగారావులు తీసుకున్నట్లుంది. పద్మిని, అంజలి, జయశ్రీ మొదలైనవారి ఆకర్షణ వుండనే వుంది. శ్రీ రామినీడు తననుతాను కంట్రోల్ చేసుకుని, నిర్మాతల డబ్బు తిరిగి వసూలు కావాలనే లక్ష్యంతో చిత్రాలుతీస్తే బావుంటుంది.

ఆపైన 'ఇద్దరిక్కన' తీయబోతున్నారు. నెల్లూరు తిక్కనకథ మరి. ఎంతగానాయం చేస్తారో చూడాలి. నటీనటుల సౌకర్యం కోసం కథను వారి యిష్టం వచ్చినట్లు మార్చివేస్తే ప్రాణం వునూరుమంటుంది. పాత్రలలో పాత్రపోషకుల అహం కనిపించకుండా పాత్రలే కనిపించేలా చూడగలిగితే, కరడుగొంకతిరుగుళ్లు తిరక్కుండా వుంటే ఆంధ్ర పేక్షకులు అదృష్టవంతులు.

ఆంధ్రులు గుర్తించని ప్రతిభ

మద్రాసులో తెలుగుసినిమా నిర్మాత లది గొప్ర దౌర్భాగ్యం. తామురా ముందంజవెయ్యరు. అవకాశమిచ్చారువేస్తే 'అబ్బా' అని ముక్కుమీద వేలువేసుకుంటారు. జయలలిత, కాంచన, జయంతి ఇలాంటికొద్దిమందిని చూస్తే వీరిని మొదట గుర్తించింది ఆంధ్రేతరులే. అలాగే కొందరు చిత్రదర్శకుల విషయంలోను జరిగింది.

శ్రీ ఆమంచర్ల శేషగిరిరావు తెలుగు ప్రేక్షకులకు కొద్దిగా తెలుసు; తమిళ ప్రేక్షకులకు బాగా తెలుసు; కన్నడీయులకు మరీ యెక్కువగా పరిచయం. కారణం అయన అదృష్టం, దురదృష్టంకూడా. శ్రీ శేషగిరిరావు పక్కా తెలుగువాడు, నెల్లూరు వాడు. అయన సినిమైరెక్టరు. పి. పుల్లయ్య వంటి ప్రముఖులతో పనిచేసి, దివరకు డి. వి. నారాయణ రంపెసిలో తాలిసారిగా డైరెక్టరయ్యాడు 'పెండ్లిపిలుపు' పెద్దగా విజయం పొందకపోవడానికి కారణం అయినకాదు. రెండవసారి తక్తుల్యుడైన ఎన్. భావనారాయణ రంపెసిలో 'నువ్వా-నేనా' చిత్రానికి దర్శకుడైనాడు. అదీ ఎన్. భావన్నారాయణ చిత్రం మరి.

అందువల్లనే ఆమంచర్ల ప్రతిభ తెలుగులకు తెలిసిరాలేదు. 'నాయింమణిదన్‌దాన్' అనే తమిళచిత్రంలో మంచిపేరు వచ్చింది తమిళనాడులో. అలాగే 'పెళుగుపాళా' అనే కన్నడచిత్రానికి దర్శకత్వం వహించి రికార్డు స్థాపించాడు కర్ణాటకదేశంలో.

ఇంత ప్రతిభావంతుడైన ఆమంచర్ల శేషగిరిరావు తెలుగు చిత్రాలు తక్కువగా తయారుచేశారేమి అనవచ్చు. అదే పాలిటిక్స్. అసలు పాలిటిక్సుకన్నా, సినిమా పాలిటిక్సు మరీ పనందుగా వుంటాయి. నాలుగడబ్బులు జేబులో వేసుకొనివచ్చి నిర్మాణంలో దిగేవారేవుంటే, ప్రైసా, అనవసరవ్యయం లేకుండా, గుట్టుగా, చక్కగా, చౌకగా, చక్కని చిత్రం తయారుచేసియివ్వగల సాహస, ధైర్యవంతుడు ఈయన. పదిలక్షలు ఖర్చుపెట్టింది, దివాలా తీయించే డైరెక్టరునే ఎన్నుకుంటారుగాని, మూడు లక్షల ఖర్చుతో, లక్ష లాభంచూపించే దర్శకుని నమ్మరు. నమ్మి చెడినవాళ్లు లేరు. అనలుకు నష్టం లేకుండా కనీసం నాలుగడబ్బులు లాభం తీద్దామనేవారే శేషగిరిరావును ఆశ్రయిస్తారు, పావం!


ప్రముఖనటుల ఔదార్యం

ఇటీవల బందరు నోబుల్ కళాశాలకు నాగేశ్వరరావు బృందం లక్షన్నర వసూలు చేసి యిచ్చింది. విజయవాడ, బందరు పట్టణాలలో జరిగిన ప్రదర్శనల్లో నాగేశ్వరరావు, జగ్గయ్య, ఎన్. వి. రంగారావు, సావిత్రి, కృష్ణకుమారి పాల్గొన్నారు. 'అంతా ప్రేమమయం' వాటికల్లో వాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, నాగయ్య, సావిత్రి, అంజలి, కృష్ణకుమారి, సూర్యకాంతం పాల్గొన్నారు. 'పెదిబిపేమ'లో రేలంగి, కదలవాడ, గిరిజ పాల్గొన్నారు. 'రైలా మజ్జా'లో చలం, శారద, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. కవూరి దంద్రకళ నృత్యం, రమణారెడ్డి మాటిక్, మంటసాల పాటలు ప్రత్యేకాకర్షణలు. బందరులో ప్రదర్శనలకు విద్యామంత్రి శ్రీ బలరామరెడ్డి అధ్యక్షత వహించాడు. విజయవాడ ప్రదర్శనలకు మంత్రి శ్రీ ఎం. అర్. అప్పారావు అధ్యక్షతవహించారు.

విజయవాడలో మామూలుగా ఈ పిడాదికూడా గృహదహనకాండ జరిగింది. మొదటి సంవత్సరం దహనాలవార్త విని హృదయం ద్రవించగా శ్రీ ఎన్. బి. రామారావు పదివేలరూపాయలు అగ్ని బాధితులకు సహాయం ప్రకటించారు. ఆ తర్వాత వరసగా జరుగుతున్న గృహదహనాల వార్తలు ఎవరూ వినలేదో, ఏమో! గుంటూరులో, అంతటి వివత్తు సంభవించింది. విజయవాడలో, వరినర గ్రామాలలో ఇండ్లు తగలబడ్డాయి. అగ్నిబాధితులసంఖ్యేకాదు, మృతులసంఖ్యా పెరిగింది. శ్రీరామారావు కార మిగిలిన ఏ సినీ కళాకారుడినిగుండె కరగలేదు; కన్నుచెమర్చలేదు. ఎవరూ విరాళం యివ్వలేదు. బాధితుల బాధల్ని గుర్తించే కరుణాకరుడు శ్రీ రామారావు ఒక్కడేనేమో!

ఎందరు ఎన్నిరకాలుగా విమర్శించినా, ప్రజల కష్టాలలో చిక్కుకున్నవుడు వారికి ఇంతో అంతో అండగా నిలిచే దొరవ ఒక్క రామారావుదే సినిరంగంలో!

— —



అగ్గిభరాటా

విశలాచార్య ఇక ఇలాంటి తలాతోకలేని చిత్రాలనుమాని, సాంఘిక ప్రయోజనంగల చిత్రాలను నిర్మించకూడదా?

విశలాచార్యగారి అగ్గిభరాటా విడుదలైంది. మామూలుగా మూడు నెల్లో ఒక చిత్రం నిర్మించే విశలాచార్యగారు, స్టార్ వాల్యూ పిక్చరువాల్యూను పెంచుకుందన్న భ్రమలో శ్రీ ఎ. బి. రామారావును తీసుకొని, పిడాదిపైలుకు ఓర్పుగా,నేర్పుగా కూర్చాగు అగ్గిభరాటాను. అయితే హీరో యెవరూ, హీరోయిన్ యెవరూ అన్న విచికిత్స అయన చిత్రాలకుండదు. విశలాచార్య ప్రేక్షకులు ఒకరకంవారు. అయన చిత్రంలో మొత్తం ఎన్ని అడుగులు కత్తియుద్ధాలున్నాయి, ఎన్ని అడుగుల గజకర్ణ, గోకర్ణ, మంత్రతంత్ర విద్యలున్నాయి అనిమాత్రమే చూస్తారు. అలాంటివారికి రామారావు వున్నా,నాగేశ్వరరావు వున్నా ఒక్కటే.

విశల్ ప్రొడక్షన్సు హీరో కాంతారావు. కాంతారావును కాకుండా రామారావును తీసుకోవటం విశినెస్ కావచ్చు. అగ్గిభరాటా చిత్రం చూచాక అనిపిస్తుంది విశలాచార్య బానవద గారడీ దమక్కు. అమరావతీ రాజ్యంలో సైన్యాధిపతి రాజగార్ని హత్యచేసి, రాకుమార్తె వానవిని చేపిక్కించుకోవాలని ప్రయత్నించడం, అరాజగారు పారిపోయి, బద్మవేషంలో ఓ గుహలో తలదాచుకోవడం, యిక్కడో రామాపురం అనే ఓ గ్రామస్తుడు అగ్గిభరాటా దేశరక్షణ భారాన్ని, రాకుమార్తె భారాన్ని పైవేసుకొనడం, అందుకోసంజరిగే పోరాటాలు, యుద్ధాలు, వేసేవేషాలు, మారువేషాలు వుష్కళంగా వున్నచిత్రం యిది. రామారావుచేత రకరకాల వేషాలు, వగటివేషాలు వేయించారు. అన్నివేషాలలో యీయన ఫలానావ్యక్తి అని మనకు తెలుస్తున్నది కాని, చిత్రంలో వారికి తెలీదు విచిత్రం.

ఏ పాత్ర ఎవరువేసినా ఇది విశలాచార్య మార్కుచిత్రం ముమ్మాటికీ. అయితే రామారావులాంటి ప్రముఖనటుడువున్నాడుగనక, మరికొంతలాభం సంపాదించిపెడుతుంది నిర్మాతకు. కథ ఎక్కడికక్కడ అయిపోయినట్లే అనిపిస్తూ, సాగుతుంది మూడుగంటలు. రాజశ్రీ అందంగా, ఆకర్షణగావుంది. ఈ చిత్రంలో అనేకమంది కొత్తవారిని పరిచయం చేశారు. విలన్‌పాత్రధారి వాచ్యం, భావప్రకటన అధ్వాన్నంగా వున్నాయి. వాణిశ్రీ విరుపులు, ఊపులు రోత పుట్టిస్తున్నాయి.

ఒక్కమాట: శ్రీ విశలాచార్య ఇంత అనుభవం గడించారు. ఇలాంటితలాతోకా, ప్రయోజనంలేని చిత్రాలు నిర్మించేకంటే, సాంఘిక ప్రయోజనంగల చిత్రాలు నిర్మిస్తే, ఇకనైనా బావుంటుంది. వారు ఈసారి మంది సాంఘికచిత్రం నిర్మిందాలని ఆశిస్తున్నాం. —మా. మ. నీ. వి.

— —

మంచి మాగాణిభూమి విక్రయించబడును

నెల్లూరు విలేజ్ II లో చేరిన బలిజపాళెం మిట్టమీద మాలాడ తూర్పులోయుండు య 7-22 టు మాగాణిభూమి విక్రయించబడును. వివరములకు:-

టి. రామచంద్రరావు,
18/1, కృష్ణాపురం కోడంబాకము.
మద్రాసు-24.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయ కమిటి హాస్టలు – నెల్లూరు

(బాలికలకు మాత్రమే)

ప్రకటన

ఈ సంవత్సరము వేసవికాల శలవుల తర్వాత 16-6-1966 తేది నుండి మరల హాస్టలు ప్రారంభించబడును. హాస్టలులో చేరదలచుకొన్న బాలికలు అవగా 1965-1966 సంవత్సరములో హాస్టలులో వుండిపోయినవారు గాని కొత్తగా చేరదలచుకొన్నవారు గాని 15-6-66 తేది లోపుగా దరఖాస్తులను సెక్రెటరీగారికి తప్పక పంపుకొనవలెను. దరఖాస్తుతోకూడ కాంపెక్టు వర్టిఫికెట్టున్న, 1965-66 సంవత్సరపు మార్కుల పట్టిన్ని జతపర్చవలెను.

హాస్టలులో చేరదలచుకొన్నవారు హాస్టలు నిబంధనలకు లోబడి వుండవలెను. అట్టు లోబడి వుండని బాలికలను హాస్టలు నుండి వెంటనే పంపివేయుటకు సెక్రెటరీ గారికి అధికారము గలదు. దరఖాస్తులను అంగీకరించుటకు గాని, నిరాకరించుటకు గాని సెక్రెటరీగారికి అధికారంగలదు. గత సంవత్సరం (1965-66) పరీక్షలలో ఉత్తీర్ణులుకాని బాలికలను సెలెక్టెడ్ గారి వుత్తరవు లేనిదే యీ సంవత్సరము (1966-67) చేర్చుకొనబడరు.

అత్యవసర పరిస్థితులలో తప్ప బాలికలను చూచుటకు తలిదండ్రులకు వ్యక్తి ఆదివారం మాత్రం పర్మిషన్ ఇవ్వబడును.

దరఖాస్తు పారములు హాస్టలు ఆపీసులో దొరుకును.

చెల్లించవలసిన రుసుము:-

ప్రవేశ రుసుము రూ. 2/- లు.
డిపాజిట్టు మొత్తము రూ. 100/- లు.
ఈ మొత్తములు రెండింటిని దరఖాస్తుతో కూడ తప్పక చెల్లించవలెను.

హాస్టలుఫీజు:-

6 మొ॥ 8-వతరగతి వరకు ప్రతినెల రు- 55
9 ,, 12 ,, ,, రు. 60

హాస్టలుఫీజును వ్యక్తినెల 10 తేది లోపుగ తప్పక చెల్లించవలెను. లేనియెడల జరిమానాతో కూడ వసూలుచేయబడును.

యం. చౌడేశ్వరరావు, వార్డను.
ఎ. పద్మనాభరెడ్డి, సెక్రెటరీ.



జమీన్‌రైతు

సంవత్సరం చందా ... రు. 12-00
6 మాసములకు ,, 7-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

మిద్దెయిల్లు అమ్మకము

పెద్ద యిల్లు డోర్ నె. 72 రు, గోపురం వీధి - రంగనాయకులపేట - నెల్లూరు. బజారుస్థలము - దేవళము - రైల్వేస్టేషను సమీపము. కొనదలచినవారు యింటివద్ద విచారించవచ్చును.

కె. టి. ఆళ్వారు,
రంగనాయకులపేట - నెల్లూరు

ఒంగోలు డి॥ము॥ వారి కోర్టులో

E. P. No. 16 of 1966.
O. S. No. 131 of 1964.

కందిపాటి దినసర్పయ్య —డిక్రీహోల్డరు.
(1) చింతల పేరయ్య వగైరాలు
—జెడ్జిమెంటు డెట్టర్సు.

డిక్రీహోల్డరు తరవున దాఖలు చేసు
కొన్న షెడ్యూలు:-

నర్సరావుపేట డిస్ట్రిక్టు, అమ్మనబ్రోలు సబ్ రిజిష్టరులో చేరిన యినమనమెళ్ళూరు గ్రామములో జె. డెట్టర్సురు హక్కుభుక్తములు కలిగి డి. హో. తరవున పైల్ జప్తు రాబడి వేలము కావలసిన స్థిరాస్తివివరం:-

(1) యినమనమెళ్ళూరు గ్రామ సర్వే నెం. 596 రు, య 7-06 ట్లలో య 0-31½ సెంట్లు యీనాం మెట్టభూమికి హద్దులు:- [తూ] మారెడ్డి రోశమ్మ [ద] గంధం పోతురాజు [ప] దేవరపల్లి లక్ష్మారెడ్డి [ఉ] గంధం పోతురాజు. ఈ హద్దులలోని య 0-31½ ట్లు, లేక 13 వర్లు 15½ చ. మీటర్లు. యిందులోని షుమారు 25 జామచెట్లు సహా.

డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 1500/-

(2) డిటో గ్రామంలో జె. డెట్టర్సు నివసించు పెంకుటిల్లు – ఖాళీస్థలము కు హద్దులు:- [తూ] వినకోట ఆంజనేయులు [ద] రాజబాటు [ప] రాజబాటు [ఉ] యండ్రపాటి వెంకటసుబ్బయ్య. ఈ హద్దులలోని పెంకుటిల్లు, వంచలతో సహా షుమారు 8 గదులనూ, డాబా 3 గదులున్నూ, ఈ యింటికి సంబంధించిన [తూ-ద-ఉ] వుండు ఖాళీస్థలం షుమారు 40 గదులున్నూ. యిందుకు సంబంధించిన ఇంటిపై కప్పున్నూ, ద్వారబంధములున్నూ, కిటికీలు, అడుగుస్థలం, వగైరాలతోసహా.

డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 3500/-

(3) డిటో గ్రామములో ప్రతివాదుల తాలూకు పూరియింటికి - ఖాళీస్థలముకు హద్దులు:- [తూ] నిడమనూరు వెంకయ్య స్థలం [ద] తోట కోటయ్య కొంతవరకు, గోరీలదొడ్డి కొంతవరకు [ప] డొంక [ఉ] చింతల వెంకటసుబ్బయ్య వగైరాలు. యీలోని షుమారు య 0-15 ట్లు స్థలము లేక 6 వర్లు 7 చ. మీటర్లు. ఇందులోవుండు 4 గదుల పూరియిల్లు. యిందుకు సంబంధించిన యావత్తు సామానుసహా.

డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 700/-

షరా:- యీ ఆస్తిపై యేలాటి వరాధీనములు లేవు.

వేలం వాయిదా 20-6-1966 తేది.

—వుప్పలపాటి లక్ష్మీనారాయణ,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు

పద్యాలు-గేయాలు

ముందురాత్రి

·రసిక్·

[పరిచయం: ఇది ఒక్కొక్కటిగా పరీక్షాఫలితాలు తెలుస్తున్నతరుణం. ఈ తరుణంలో ఫలితాలకయి ఎదురు చూస్తున్నవిద్యార్థుల మనసులు రకరకాలుగావుంటాయి. ఇలాంటిసందర్భాలలో విద్యార్థుల కాత్మవిశ్వాసం ఎంతైనా అవసరం. ఒకప్పుడు, నేనూ ఇలాంటి విపత్తులో చిక్కుకుని ఉన్నప్పుడు వ్రాసిన కవిత, ఇది. మా బాలయ్యగారి ఆంగ్ల కవిత 'The ordeal' కూడా ఈ రచనకు కొంత దోహదకారి.–]

రాత్రి అరుదెంచినది
ధాత్రి నిదురించినది
ప్రచండ రాత్రమిది
ప్రగాఢ శావమిది
జరుగుతున్నవి క్షణాలు
కరగుతున్నవి గంటలు–

, , ,

పత్రికలు తెలుపనున్నాయి రేపే
పరీక్షల ఫలితాన్ని,–రేపే
మూడేండ్ల చదువుఫలితం
మూడుగంటలవార్త కంకితం
రాత్రిందివాల దీర్ఘతపస్సుకు
ప్రతిఫల మొనగబోతూంది రేపటిఉషస్సు

, , ,

టిక్కుటిక్కుమంటోంది గడియారంముల్లు
ధిక్కుధిక్కుమంటోంది నాగుండె ఇల్లు
సుళ్ళు తిరుగుతున్నాయి కళ్ళు
ఝల్లుమంటోంది వళ్లు
రేగుతోంది హృదిలో సంక్షోభం
సాగుతోంది మదిలో సంగ్రామం

, , ,

క్షణం ఆశ, క్షణం నిరాశ
క్షణం భీతి, క్షణం శాంతి
సగం నీట, సగం నేల
తన్నుకొనే చేపలాగ
భువికికాక, దివికికాక
త్రిశంకు స్వర్గము నాగ

, , ,

కానున్నది కాకమానదని తెలుసు
వినసున్నది వినకతప్పదని తెలుసు
అటోఇటో తెలిసిరీరునని తెలుసు
నిస్సహాయుడనని నాకుతెలుసు
తెలిసినందుననే భయం
తెలియకుంటేనేనయం

, , ,

ప్రార్థింపను ఘనవిజయానికై
ప్రార్థింతును ఆత్మవిశ్వాసానికై
తిరుగలేనివి నీ నిర్ణయాలు
తలనుదాల్చే ధైర్యమిస్తేచాలు
భగవన్! శరణార్థిని
సత్యార్థిని, విద్యార్థిని.

—

మ్యూజింగ్స్

శ్రీ నేతి శివరామశర్మ

ఓర్వలేను ఎదటివాడు బాగుంటే–
కార్చలేను ఓ బొట్టుకన్నీరు
ఎదటివాడు బాధపడ్తుంటే–
పేర్చుతాను ధనధాన్యరాసుల్ని
కూర్చుతాను నావాళ్ళకు సంతోషాల్ని
నేను ధనవంతుణ్ణి–చాలమందికన్నా
అదృష్టవంతుణ్ణి–
అన్నార్తుల హాహాకారాలూ–
దుఃఖ దారిద్ర్య పీడితజనాళి
విన్నప పేలాపాలు–
వినపడకుండా–
మొలపకుండానే మొలుస్తాయి నాచెవుల్లో
మానవత్వపుతారానికి
ఎదురుతిరిగే
ఐదిరమహోన్నజాలు–
దుర్భర జీవితాంధకారంలో
తడబడే అడుగులతో
నడవలేకనడుస్తూ–
సడదిపోవ యత్నించే–
దౌర్భాగ్యుల దురవస్థలు
చూచినా చూడనట్టుంటుందినాకు–
తామరల తిరస్కరించే నాచక్షుల్లో
ధన గర్వాంధకార మహాగవాక్షాలు
మూసుకుంటాయి–
నా అజ్ఞాన తిమిరాన్ని
మేధస్సునుండి తరమడానికి
ప్రయత్నిస్తున్న జ్ఞానజ్యోతులను
గూడుకట్టుకున్న నాలోని–
క్రూరభావ వాయుసంతతి–దాన్ని–
పిద్రో లోకాలకు నెట్టివేస్తుంది–తరుమ
గొట్టివేస్తుంది
ఎదటివాడిలో దాస్యాన్ని కోరుతానునేను
ఎదురుతిరిగితే పిడ్పించి
తీరుతాను నేను–
లోకం నాకు మంగళహారతి నివ్వాలి
లోకులు నాపేరు జయజయ
ధ్వానాలుచేయాలి–

—

మడమనూరు కృతజ్ఞతలు

శ్రీ సి. ఆర్. రాఘవ

(గత 10 తేది నెల్లూరుతాలూకా మడమనూరు ఘోరమైన అగ్ని ప్రమాదానికి గురియైంది. ఆ సందర్భంలో వ్రాసిన గేయం యిది.)

అగ్నిబాధితులమైనమేము
పడుతున్నాము పలుఅవస్థలు.
నిలువ నీడలేని మేము
పరపంచన వాదిగి చేరి
మాడిన చెట్లనీడల్లో
కాలుతున్న రచ్చలపై
ఉడుకెత్తిన అజుగులపై
విశ్రమిస్తున్నాం.
ఆక్రోశిస్తున్నాం.
అభిమానం అడ్డుపడగా
చేయిచాపి అడుగలేని వ్యక్తులుకొందరు
ఇండ్లుకాలకున్నా కాలాయని
ఊరూరా భిక్షాటనచేస్తున్నారుకొందరు
వచ్చినడబ్బుకు
తగువులాడుకునేవారుకొందరు.
'మూక'మనే మూఢంతో
'కత్తిర'నే కత్తెరలోపడి
యిండ్లప్రయత్నమే
చేయకున్నారు ముష్ప్రాతికజనం.
సానుభూతి సహకారం
అందజేసిన గ్రామస్థులుకొందరు.
అన్నం కావిళ్ళతో తెచ్చిపెట్టి
ఆకలిమంటల చల్లార్చినవారుకొందరు.
నిలువనీడచూపించి
తమపంచన చేరనిచ్చి
పుణ్యంకట్టుకున్నవారుకొందరు.
ధనధాన్యాలను సేకరించి
నిరాశ్రయులకందించిన
సహృదయులుకొందరు.
విరాళాల సమర్పించి ఆదుకున్న
పరగ్రామస్థులు, దాతలుకొందరు.
ధనసహాయంచేసింది ప్రభుత్వం
తమప్రకటనలతో పిలుపునిచ్చి
సహాయాన్ని సమకూర్చింది
రైతుకంటే పెద్దరైతు ''జమీన్‌రైతు''
రాజకీయాలకే పరిమితంగాక
నిర్భాగ్యుల, నిరాశ్రయుల
కష్టాలలో పాలువంచుకున్నాడు
రామిరెడ్డి దశరథరామిరెడ్డి.
ప్రజాసేవే తనధ్యేయంగా
దీనజనసహాయం జీవితపరమార్థంగా
నలువైపుల పరుగులిడి
పలుచోట్లకు పిలుపులిచ్చి
పడుగురిలో జోలిగ్రుచ్చి
ధనధాన్యాల ప్రోగుచేసి
బాధితసంసారాల నాదుకున్నాడు
ఆదర్శయువకుడు, దీనజనబంధు
సి. వి. శేషారెడ్డి.
వారికివే మడమనూరు కృతజ్ఞతలు
యికమీదైనా మావూరు
చెడును, దౌర్జన్యాన్ని, క్రౌర్యాన్ని
విసర్జిస్తుందనుకుంటున్నాం.
మంచిని హర్షించి
ప్రగతిమార్గంలో పయనిస్తుందని
ఆశిస్తాం.

—

హాలం... హాలం...

పికె బ్రహ్మమూర్తి

(3 వ పేజీ తరువాయి)

కోసమై స్వతంత్రకాశ్మీర్ వాంఛించే షేక్ అబ్దుల్లాను విడుదలచేయవలెనట!

అబ్దుల్లా ఎరుగునట– కాశ్మీర్ పాక్ సీమలోచేరితే అందులో అనేక మంద లమైపోతుందిని; ఆయనకోర్కె కాశ్మీర్ రాజ్యంకోసంగనక, అయన పాకిస్తానులో కాశ్మీరును చేర్చవలెనని కోరడట.

బాగానేవుంది. కాని ఆ స్వతంత్రకాశ్మీరును పాక్‌దాడినుండి రక్షించేదెవరు? భారతదేశమేగదా? కావున మనం కాశ్మీరును విడదీసుకుని, కాపాడి, పైగా ఆ సీమ స్వాతంత్ర్యరక్షణకై ప్రపంచసంస్థ గ్యారంటీని, అగ్రరాజ్యాలహామీని పొందవలెను.

ఇట్టి తనకుమాలిన ధర్మం ఆచరణ యుక్తమా, సాధ్యమా? ప్రజాస్వామిక దృష్ట్యా జయప్రకాశ్‌జీ సూచన మహోత్కృష్టమైనది. కాని దేశరక్షణ, రాజ్యాంగ స్వరూపం – సుస్థిరస్థాయిలదృష్ట్యా చాల ఉపద్రవకరమైనది.

, , ,

నాగాల విషయంలో ఈ మహాను భావుడు కల్పించుకుని సాధించినదేమిటి? ఆయన ఆదర్శాలు 'భావమున తీర్ణ' మైనవి. స్కాట్ వంటివాడు చివరకు విద్రోహులైన నాగాలకు 'అపకారమే' చేశాడని ఆరోపణ ప్రకటితమైనది.

నాగాలవెంబడి మైతోలు, వారివెంబడి కాశీకొండల జనం, వారివెంబడి మరికొందరట్టివారే నతిలుజరిపి ఒకరకమైన స్వాతంత్ర్యం యిస్తేగాని కాదంటున్నారు.

దక్షిణాదిన ద్రవిడకజగాన్ని రామరాజ్, మున్నేత్ర ద్రవిడకజగాన్ని రాజాజీ మద్దతుచేసి స్వతంత్ర ద్రావిడనాడ్ కోర్కెను రూపుమాపించారు. కాని ఉత్తరాదిన విద్రోహశక్తులను మద్దతుచేయడానికి సాహసించినవారువీరులరై ఆ శక్తులకే మరింత ప్రచారం, బలం సమకూర్చినవారైనారు. వీరనుకొన్నదొకటి, జరిగింది మరొకటి.

రష్యాలో రాష్ట్రాలకు స్వయంనిర్ణయ సూత్రం అన్వయించవలెనని లెనిన్ అనగానే జార్జియా, అజర్‌బైజాన్, యూక్రేన్ రాష్ట్రాలు ఎదురుతిరిగినవి. వెంటనే ఆ విద్రోహులను నిర్దాక్షిణ్యంగా అణచివేయవలసిందని లెనిన్ కోరినాడు. ఆయన కోర్కె ఆదేశంకంటె అధికంగదా! స్వతంత్రపతాకనెగురవేసినవారు దాసోహం అన్నారు. తనచర్యను లెనిన్ ఈవిధంగా సమర్థించుకున్నాడు: 'మన కార్మిక సోషలిస్ట్ రాజ్యవ్యవస్థలోపల స్వయంనిర్ణయం గాని, దాని వెలుపలగాదు.'

లెనిన్ అవలంబన దేశాన్ని రక్షించింది నేటికీ రష్యారాష్ట్రాలకు 'విడిపోయేహక్కు' వున్నది. కాని ఒక్కటీ విడిపోదు. బైలో రష్యా, యూక్రేన్ రాష్ట్రాలకు ప్రపంచసంస్థలో సభ్యత్వమున్నది. అయినా అవి చెక్కుచెదరవు.

కారణం? రష్యా రాష్ట్రాలు 'విడి' ఎక్కడకుపోతవి? విడి, స్వతంత్రంగా వుండడం వూహించరానివిషయం. అందువలన రష్యాలో స్వయంనిర్ణయంవల్ల బాధకలగలేదు.

జార్ (చక్రవర్తుల) హయాంలో ప్రజలకా దేశం ఒక బందిఖానాగా వుండెను. అందువలన ప్రజలకు ఎక్కడివారికక్కడ స్వయం నిర్ణయాధికారం విప్లవానంతరం ప్రసాదించవలసి వచ్చింది. కాని, ఆ అధికారాన్ని దుర్వినియోగం చేసినవారి తల తెగవేయవలసి వచ్చింది.

మనం స్వయంనిర్ణయాధికారం మూలంగానే స్వరాజ్యంపొందినాము. ఈ పొందిన రాజ్యాన్ని ఆ అధికారంపేరిట మళ్లీ ముక్కలుచేయడానికి అంగీకరించడం ఆత్మహత్యకు సమ్మతించడమవుతుంది.

భారత-పాక్ విభజన సమ్మతిమీద జరిగింది. కాని పాకిస్తాన్ మనకు పక్కలో బల్లెంగా తయారయినదిగనక, దానికి సభ్య ప్రపంచంలో రాజ్యార్హతలేదని తేలింది. పర్యవసానం ఏదోఒకరూపాన నేడో, రేపో తేలిపోతుంది.

స్వయంనిర్ణయంపేరిట ధ్వజమెత్తిన మైజోలో, గియిజోలో ఎవరేకాని పాక్ రక్షణపొందితే, మన పార్లమెంట్ సభ్యులకడు, గడునరి, చెప్పినట్లుగా పాకిస్తాన్ లోకి మనంజొరబడి వారిని తరిమివట్టక తప్పదు.

, , ,

దేశాన్ని ఆవరించిన ఈ సంకటసమయంలో దేశమాత 'పదపీఠిని ప్రాణసుమంబులనిచ్చి భజించెదము'. అట్టి పరిస్థితికి అనుగుణంగా నాయకులనేర్పు, నడవడి వుండవలెను.

—

లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

సీమలవట్ల వారి దృక్పథమెట్టిదో తెలుస్తూనే వున్నది. తన మిత్రుణ్ణి వీరి రాయబారిగా జాన్సన్ పాకిస్తాన్ పంపినాడు. స్నేహాన్ని మరింత పెంపుచేసుకోడానికి 18 మంది గల ప్రతినిధివర్గాన్ని పోసిగిన్ పాక్‌సీమకు పంపినాడు. పాకిస్తాన్ అనర్హంగా వర్తించినా, దానినిగూర్చి అమెరికా-రష్యాలు మాట్లాడవు.

దీని తాత్పర్యం? ఆ క్షీణంగా వుండదలచుకుంటే, రక్షించుకో! సాయం కొంత కావలసివస్తే, అడగవచ్చును. లేక సమయ సందర్భాలనుబట్టి తామే సాయపడదలచుకుంటే సరేసరి. అదీవరస.

• • •

ఇటువంటి పరిస్థితిలో మన ప్రధాని గావించిన ఈ ప్రకటన దేశాన్ని సంతోషింపజేయదు: ''అణుశస్త్రములందు ఇండియా విశ్వసించదు. శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తిని దేశం వినియోగిస్తుంది. అటంబాంబు దొరికితే మనకు బలం అధికంగారాదు. ప్రతిష్ఠకోసంచేసినా, అది ఉపయోగించదు. మనంచేస్తే మన ప్రక్కవారు చేస్తారు. అపాయం ఎక్కువవుతుంది.''

మన యిరుగుపొరుగు బాంబులు చేస్తున్నారు. అందువల్లనే మనం చేయవలసి వస్తున్నది. చేస్తే, మన ప్రజల ధైర్యస్థైర్యములను కాపాడుకోడానికి వీలవుతుంది.

యుద్ధం మనమీదకు రానున్నది. యుద్ధంలో ముఖ్యం Morale అనేది. దానినే తెలుగులో ధైర్యస్థైర్యాలపెంపు అంటారు.

—

కూనిరాగాలు

(5-వ పేజీ కొరవ)

గనుక గవర్నమెంటువారే ఈ కాలేజిని వీలుకొమ్మని, నడువుకొమ్మని చెప్పేద్దాం...."

ఎంతబాధతో, వేదనతోకూడిన ప్రవనంగమో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదను కొంటాను. అనాడు "To be. or not to be" (వుండడమో, వూడిపోవడమో) అని బాధపడ్డ (Hamlet) హామ్లేట్‌యువరాజా మాదిరిగా డి. ఆర్ గారుకూడా తపనపడ్డాడు, వడ్తున్నాడు. న్యర్లీయ నెహ్రూనుHamlet of Indian politics అన్నట్లు డి.ఆర్.గార్ని Hamlet of Andhra educational problems-అని అంటాను. ఆదర్శాల వినిర్మలతను ఆచరణలోకితర్జుమాచేసుకోలేని ఒకానొక తపన కనబడుతుంది అయనలో. అదీ అక్కడి క్రయసిస్ న్యరూపమూ, న్యభావమూ. తనచుట్టూ కానుతిరుగుతూ నూర్యుడుచుట్టూ వరిభ్రమించే భూమిలాగా కొన్ని వున్నత ఆశయాలచుట్టూ తిరుగుతూ తనమధ్యకాను దోగాడుతూవుండే విద్యానంత విశ్వోదయ.

అంతరంగికంగా యింతటినంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నమయం లో కావలి కాలేజి బవ్యర్ భారతి ప్రిన్సిపాల్ శ్రీ భుజంగరాయశర్మగారి 'రాజీనామా' వొక నమన్యఅయి కూర్చున్నది. కాలేజి అభ్యుదయ లెక్చరర్లు కొందరు ఆరోపణపత్రం వొకటి నమర్పించారట. కాలేజి నిత్య నిర్వహణలోకూడా 'రెక్టార్' ప్రభావం పెచ్చు పెరిగిపోతున్నదని, ప్రిన్సిపాల్ శేవలం వొక వుత్సవ విగ్రహంగా తయారుకావల్సి వస్తున్నదనీ, అదీగాక కొంతకాలం ఇవతల కాలేజికి సంబంధించిన అనేక విషయాల్లో పరిపాలనా పటిష్టత పడిపోతున్నదనీ, క్రమశిక్షణ నన్నగిల్లిపోతున్నదనీ,ఇట్లాంటి వాతావరణంలో వొకవిధమైన నస్తబ్ధత యేర్పడి కాలేజి ముందుండే అదర్శాలు క్రమంగా దూరమైపోతున్నాయనీ, అందువల్ల నమర్థులైన, మరింత వున్నతులైన వారిని ప్రిన్సిపాల్‌గా తీసుకొని రావడం భావ్యంగా వుంటుందేమొననివారుఅందులో వుదహరించడం జరిగిందట.

ఎట్లయితేనేం, పరమశాంతస్వభావులు, సౌమ్యులు, నిండుకుండగా, గుట్టుగా కనపడే ప్రిన్సిపాల్ శ్రీ భుజంగరాయశర్మగారిపేరు కావలిపీఠుల కెక్కింది. తనవరిస్థితిని, శక్తిని, వునికిని బాగా ఎరిగిన భుజంగరాయశర్మ వెంటనే రాజీనామాను నమర్పించారని, విశ్వోదయ అదర్శాలకు తగిన స్రోమత తనలో లేదని, నమర్థులైన మరొకర్ని యెవరినైనా ప్రిన్సిపాల్‌గా తీసుకొనిరావడం బాగుంటుందనీ వారికై వారే వొప్పుకున్నారట. దీనితో కావలి కాలేజికి ప్రిన్సిపాల్ ఎన్నికనేది వొక బాధ్యతగా అక్కడివారిని బాధిస్తున్నది.

విశ్వోదయలో వొక విచిత్రమైన మంది నంప్రదాయంవుంది. సేవ్యసేవక నంబంధాలు మనకక్కడ కనవడవు, స్నేహితుల నమష్టి యాజమాన్యంగా, నమానులు వుమ్మడి పరిపాలనగా న్పుడించే వాతావరణం మనకు ద్యోతకమవుతుంటుంది. పాలకులు-పాలితులు అని గీతగీచిచెప్పే హద్దులు, కట్టుబాట్లు అంతగా అక్కడ కనబడవు. ఒకవిధంగా యేకకాలంలో పాలించుకొంటూ, పాలింపబడుతూవుండే వొక దిన్నరాజ్యంగా కనపడుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యంపాలు ఎక్కువకక్కడ. కాలేజి నిర్వహణకు, పరిపాలనకు నంబంధించి అనేకానేక విషయాల్లో లెక్చరర్ల అభిప్రాయ వ్యక్తీకరణకు వీలున్నదక్కడ, వీలేకాదు, విలువకూడా లేకపోలేదు; న్వయంగా భాగస్వామ్యం వహిస్తారు. మనకుండే ప్రయివేటు కాలేజుల్లో యీ సాదృశ్యం ఎక్కడా కనవడదు మనకు. అయితే వొక్కమాట-ఎంత ప్రజాస్వామ్యమైనా రెక్టార్ దొడ్డ దానవంద్రా రెడ్డిగారు యేదోవొక రూపంలో 'యజమాని'గా కనపడకపోడు, కడాకు అయన మాటే నెగ్గించుకొనేటట్లు చేసుకొంటాడు.

ఇప్పుడు కావలి కాలేజికి కొత్త ప్రిన్సిపాల్ ఎన్నికవిషయమై అయనకు కొన్ని ఆలోచనలు లేకపోలేదు. ఎవరో ఒక పెద్ద వ్యక్తిని ప్రిన్సిపాల్‌గా తీసుకొని రావాలని అయనచేతులమీదుగా ఇక్కడి విద్యపు రూపకల్పన చేయించాలని అయనకు కొన్ని ప్రగాఢమైన కలలు లేకపోలేదు. ఉదాహరణకు మహసీయులు శ్రీ సి. డి. దేశముఖ్‌గారు ప్రత్యక్ష నంపుజీవితం నుండి 'రిటైరై' తెలంగాణా ప్రాంతంలో స్థిరపడాలనుకొంటున్నారనీ, నవ్యడి లేని సేవాకార్యక్రమంలో పాల్గొనాలని అనుకుంటున్నారనీ వసిగట్టి అయనవద్ద కెళ్లి డి. ఆర్. గారు కోరినట్లున్నారు కావలి విశ్వోదయకురమ్మని. అయితేఅయన ప్రస్తుతానికి బవ్యర్ భారతి ప్రిన్సిపాల్‌గా రావడానికి అంత వుత్సుకత చూపకపోయినా, కనీసం ప్రతి రెండుమూడునెలలకొకసారైనా విశ్వోదయకువచ్చి ఒక వారం వది రోజులపాటైనా 'విశ్వోదయ'లో ఒక విజిటింగ్‌ప్రొఫెసరుగా పాల్గొనడానికి నుముఖత చూపినట్లు తెలుస్తున్నది. అట్లనే ఆంధ్రవిశ్వవిద్యాలయంలో దీర్ఘకాలం పాటు రిజిస్ట్రారుగావుండి, ఒకవిధంగా న్వర్లీయ సి. ఆర్. రెడ్డిగారితర్వాత గణనీయమైన సేవచేసిన భావుకుడు, బైనమోవంటివ్యక్తి శ్రీ కూర్మా వేణుగోలస్వామిగార్ని బవ్యర్‌భారతి 'బ్రహ్మ' అంటే ప్రిన్సిపాల్‌గా ఆహ్వానించినట్లు, వారు అంగీకారంలాంటిది తెల్పినట్లు, అయితే వేరే యితరకారణాలవల్ల అది ప్రస్తుతానికి మానుకోవడం గాకపోయినా వాయిదా వేసుకున్నట్లు తెలుస్తున్నది. ఇట్లా విద్యారంగంలో ప్రముఖంగా సేవచేసిన పెద్దలను తీసుకొనిరావాలని విశ్వోదయ మమ తలకిగలు ప్రాకుతున్నాయి. ఇవన్నీ నఫలమై త్వరలోనే ఒకరూపానికి వస్తాయో రావో చెప్పలేం. వస్తాయనే ఆశిద్దాం. ఇవన్నీ జరిగేంతవరకు ప్రిన్సిపాల్‌గా శ్రీ భుజంగరాయశర్మగారే కొనసాగేటట్లు మాత్రంవుంది.

ఇకపోతే విశ్వోదయ ఆదర్శాలవదిలి వాస్తవానికివస్తే అక్కడ ఎన్నో ఈతిబాధలున్నాయి. అనుష్ఠణమూ వున్న వుత్సాహాన్ని కృంగదీసే నీరసధోరణులూ లేకపోలేదు. వీటిన్గూర్చి మరోవారం చెప్పుకొందాం.ఒక్కమాటమాత్రంచెప్పిముగిస్తాను కావలి విశ్వోదయ నీరసపడి, విఫలమైపోవడమంటూ జరిగితే ఇక మనవిద్యకు మోక్షమంటూ, భవిష్యత్తుఅంటూ లేదని నమ్మేవాళ్లలో నేనొక్కణ్ణి.

— —

ఒంగోలు వార్తలు

(5-వ పేజీకొరవ)

దాసరి నారాయణరావు

శిలావిగ్రహం

న్వర్గీయ దాసరి నారాయణరావుగారి కుమారులు వారి స్మారకార్థం రంగారాయుడుచెరువువద్ద ఒకపార్కును నిర్మించియివ్వగా; తమ సంస్థానికి 15 ఏళ్ళు అధ్యక్షుడుగావుండి, చేసినసేవకు కృతజ్ఞతాసూచకంగా నువర్ణరజతసంస్థ వారు వారి శిలావిగ్రహాన్ని ఆవిష్కరించగా; ఆ న్వర్గీయుని స్నేహ సౌహార్ద, నితి నిజాయితీలతో వరిచయంగల ఘనన నభ్యుడు డాక్టరు వి. వి. ఎల్. నారాయణగారు ఆ విగ్రహాన్ని అవిష్కరించారు-8 శేది. ఈనందర్భంలో జరిగిననభకు మాజీ మునిసివల్ ఛేర్మెన్ శ్రీ శృంగారవు సీతారామయ్యనాయుడుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మంత్రి శివ రామకృష్ణరావు, రాజా లక్ష్మినరసింహస్వామి, వేమూరి లక్ష్మణ, నాగిశెట్టి రంగారావు, కరవది వెంకటేశ్వర్లుగారలు ప్రవనంగిస్తూ, న్వర్గీయ దానరి వారాయణరావుగారి మంచితనము, దాతృత్వము, స్నేహశీలతలను శ్లాఘించారు. వారి కుమారులుకూడా తండ్రివలెనే కీర్తిగడించాలని కోరారు.

స్వతంత్రపార్టీనాయకుడు శ్రీ గొతులచ్చన్న వంపిన నందేశాన్ని శ్రీ సీతారామయ్యనాయుడుగారు చదివారు.

చీమకుర్తి మరణం

స్వాతంత్ర్యోద్యమయోధుడు, 1942 లో కారాగారశిక్ష అనుభవించిన దేశభక్తుడు, చీమకుర్తి మేజర్‌వంద్రాయతి ప్రథమఅధ్యక్షుడు, ఆదార్య రంగా అనుచరుడైన శ్రీ గొల్లపూడి వెంకటనుబ్బయ్యగారు గత 24 శేది మరణించారు. వీరిమరణం కాలూకాన్వతంత్రపార్టీకి తీరనిలోటని, వారికుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నారు నియోజకవర్గపార్టీ కార్యదర్శి శ్రీ వీరేవల్లి వెంకటేశ్వర్లుగారు.

సవరణ

నయింవు వెంకటేశ్వర్లు పాలలో 130 శాతం నీళ్లు కల్తీవున్నట్లు పొరపాటున గతవారం ప్రకటించబడింది. కల్తీ 13 శాతమేనట. పాఠకులు ఈ నవరణను గమనించగోరుతాము.

పోస్టుమాస్టరుకు శిక్ష

పోస్టాఫీసు ధనాన్ని దుర్వినియోగం చేశారని కారుమంది బ్రాంచిపోస్టుమాస్టరు శ్రీ బి. వి. వెంకయ్య, గ్రామమునసబు శ్రీ కె. చెంచురామరెడ్డిలపై మోపబడిన నేరాన్ని ఒంగోలు అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ వై. వి. కుటుంబరావుగారు విచారించి; వెంకయ్యకు మూడుమాసాల శిక్షవిధిస్తూ; మునసబును వదలివేస్తూ తీర్పుచెప్పారు.

— —

పంచాంగం

వృష్టి

జూన్ 11 శేది మొదలు 18 శేదిలోగా వర్షించుహేతువు.

మృగశిర కార్తె

జూన్ 8 శేది వగలు 9-20 గం.కు కర్కట జలరాశిలో మృగశిరకార్తె ప్రవేశం.

ముహూర్తములు

జూన్ 12, 13 శేదులు ముహూర్తదినములు.

జూన్‌నెల తిథులు

11	శని	అష్టమి	రా. 8-53	గం.వ
12	ఆది	నవమి	రా. 10-39	గం.వ
13	సోమ	దశమి	రా. 12-08	గం.వ
14	మంగళ	ఏకాదశి	రా. 1-16	గం.వ
15	బుధ	ద్వాదశి	రా. 2-01	గం.వ
16	గురు	త్రయోదశి	రా. 2-20	గం.వ
17	శుక్ర	చతుర్దశి	రా. 2-10	గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

ఆర్. ఆర్.
ట్యూటోరియల్ కాలేజి
16/639, శంకరవిగ్రహారం,
నెల్లూరు

మార్చి 1967:- మెట్రిక్, యస్. యస్. యల్. సి. మరియు హెచ్. యస్. యస్. యల్. సి. పరీక్షలకున్నూ - అక్టోబరు 1966:- యస్. యస్. యల్. సి. పరీక్షలకున్నూ ఉత్తమ శిక్షణ యివ్వబడును.

బ్యాచ్ మొదటిశేదినుండి అడ్మిషనులు ప్రారంభించబడినవి - త్వరపడుడు

వీ. యన్. ఆర్. చారి,
ప్రిన్సిపాల్.

నెల్లూరు మునిసిపాలిటి
టెండరు నోటీసు

1965-66 నంగరం మున్సిపల్ వర్కర్లకు ద్రవ్యులు నవ్వయిచేయుటకుగాను ఈ క్రింద కనువరచిన చేనేత గుడ్డలు నవ్వయిచేయుటకుగాను 14-6-66 శేది సాయంత్రం 4 గంటలలోగా నెల్లూరు మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు మరియు శెక్రటరీగారిచేత పెండర్లు స్వీకరించబడును. పెండరు ధరావతు రూ. 100/- లు మునిసిపల్ ఆదాయంలో చెల్లించినవారే పెండరు పెట్టుటకు అర్హులు. పెండరు వరత్రులకాపి మునిసిపల్ ఆఫీసునందు పొందవచ్చును.

కావలసినబట్టలు

(1) చేనేత తెలువు మ్యాబీ 190 మీటర్లు
(2) ,, ,, డ్రిల్లు 170 ,,
(3) ,, కాకి మ్యాబీ 1675 ,,
(4) ,, ,, డ్రిల్లు 1229 ,,

యన్. యం. ముర్తూజా,
స్పెషల్ ఆఫీసరు - నెల్లూరు.

అమలాపురం ప్రిం॥ మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

E. P. No. 51 of 66.
గెద్దనవల్లి: P. C. No. 8 of 58.

కొప్పిశెట్టి మరిడెయ్యశెట్టి —వాది.
కొప్పిశెట్టి వెంకటస్వామి —వ్యతివాది.

పై నెంబరు డిక్రిదాకిగాను వ్యతివాది తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా అస్తి పై కోర్టువారియెదుట 20-6-66 శేది పగలు 10 గంటలు లగాయతు యీలము కాబడును. పాడుకోదలచినవారు వచ్చి పాడుకొనవచ్చును.

— షెడ్యూలు —

ముమ్మడివరం నబు రిజిస్టరులో చేరిన కాజేగనికోన గ్రామము తాలూకు:-

(1) తిరాయితీ వల్లం రిబిజను నర్వే నెం. 536/8 రు పూరాయ 0-12 ట్టుకు హద్దులు:- [తూ] పంటబోదె [ద] కొప్పిశెట్టి వెంకన్నభూమి [ప] గొల్లపల్లి రామమూర్తిభూమి [వు] కొప్పిశెట్టి రామమూర్తిభూమి. ఈ హద్దులమధ్య యి 0-12 ట్టు భూమిన్ని, నానాఫలవృక్షములున్ను.

(2) తిబొ తిబొ నెం. 545/3 రు పూరాయ 5-39 ట్టులో యి 0-43 ట్టుకు హద్దులు:- [తూ] బుద్దరాజు చిరంజీవి బాబుగారిభూమి [ద] కొప్పిశెట్టి శీతారామస్వామిగారిభూమి [ప] కొప్పిశెట్టి నుబ్బారాయుడుభూమి[వు]కొప్పిశెట్టి నాగన్నభూమి

—కూచిమంచి ప్రకాశం-ఆద్యకేటు.

WANTED

For R. V. M. High School, Venkatagiri Town, Mathematics B. Ed. Grade II Telugu Pandits, and grade II Hindi Pandit. Graduates also can apply. Apply to correspandent with a copy to the D. E. O. Nellore.

—C. Sitarama Sastri,
Correspondent,
R. V. M. High School,
Venkatagiri Town.

Nellore Municipal
NOTIFICATION

In continuation of this office notification dated 3-6-66 it is hereby notified that the receipt of tenders for the work of construction of 'A' class Bridge at Yeddularevusangam & Widening of Bridge at Atmakur Bus - Stand over surveepalli canal is postponed until further notification.

—S. M. MURTHUJA,
Special officer,
Municipal office, NELLORE.

శ్రీ కస్తూరిదేవి గరల్స్ మల్టిపరపస్ స్కూలు.
నెల్లూరు

పై విద్యాలయములో 6-వ తరగతి వ్యనేశ పరీక్షలు జూన్ 13 మరియు 14 శేదీలలో జరుగును. చేరదలచిన విద్యార్థులు 13-వ శేది ఉదయం 10 గంటలకు పాఠశాలలో హాజరు కావలయును.

నకాలమునకు రానివారికి మరల పరీక్షలు జరుపబడవు. తెలుగు, లెక్కలు, ఇనరల్ నాలెడ్జి, ఇంగ్లీషు నబ్జక్టులయందు పరీక్ష జరుపబడును.

పి. సావిత్రిదేవి,
ప్రధానోపాధ్యాయిని - నెల్లూరు.

వేదసంస్కృత ఉన్నత పాఠశాల
మూలపేట - నెల్లూరు

ప్రైవేటుగ చదివి మొదటిఫారము (6-వ క్లాను) లో చేరదలచినవారికి జూను నెల 13, 14 శేదులలో ఇంగ్లీషు, లెక్కలు, తెలుగు, ఇనరలునాలెడ్జిలలో పరీక్ష లు జరుగును - వివరములు పాఠశాలలో తెలుసుకొనవచ్చును.

వేగూరు వెంకటప్పయ్య,
ప్రధానోపాధ్యాయులు - నెల్లూరు.

ఇల్లు ఏలం

నెల్లూరు నవాబుపేట, నరుకూరురోడ్డులోని నెం. 80 రు యిల్లు 18-6-66 శేదిన ఉదయం 10-30 గంటలకు నదరు యింటివద్ద వేలములో విక్రయించబడును. జీవితబీమా కంపెనివారి కోరికపై యీ వేలము జరుపబడుచున్నది.

—Murrays - Madras-1.

గుంటూరు డిం॥ ముం॥ కోర్టులో

Sc. No. 1041 of 1959.
E. P. No. 707 of 1965.

వసుమర్తి నానరయ్య & Co., Represented by its partners వసుమర్తి నానరయ్య .... —వాది.

తన్నీరు గురుమూర్తి
వరప్ రామమూర్తి } —వ్యతివాది.

వాది తరపున దాఖలు చేసిన షెడ్యూలు:-

గుంటూరు డిం గుంటూరు నబు డిం లో చేరిన వాత్తూరు గ్రామంలోని వ్యతివాది తాలూకు ఈ డిక్రిదాకిందవేలం కావలసిన ప్రిరాస్తి వివరము:-

డి. నెం. 370 రు, రూ. 30-15-0 శిస్తుగల యి 18-32 శెంట్లు దింతోపాటు వ్యతివాది తాలూకు యి 9-16 శెంట్లు భూమికి హద్దులు:- [తూ] దేవగిరి నుబ్బారెడ్డి వగైరాల మీదు హద్దు [ద] గోనం రామయ్య - మువ్వరాజు వీరయ్య వగైరాల భూమిహద్దు [ప] నర్కారు అండం డొంక హద్దు [వు] నర్కారుపాలేరు, డొంక. ఈ హద్దులలోని యి 9-16 శెంట్లు మెరకభూమి.

—నర్కారు కిమ్మతు రూ. 14,000/- లు.

ఇ. సి. దాఖలా అన్యాక్రాంతములు యేమియు లేవు.

యేలమువాయిదా 25-7-1966 శేది.

—జూపూడి యజ్ఞవారాయణపంతులు, వాది ఆద్యకేటు.

ఒంగోలు డిం॥ ము॥ కోర్టులో

Sc. No. 534 of 1965.

బండి కోదేశ్వరరావు —వాది.
తోట వెంకట్రామారావు —వ్యతివాది.

ఈ నెంబరువాది సిపై ప్రొనోటుదారు యి. 262-12 పై. రాబట్టుకొనుటకు దావా చేసి నోటీసులు వంపగా తారీకానందున నబ్‌నర్వీస్‌ద్వారా తారీఖిమిత్తం 20-6-66 శేదికి వాయిదా వేసివారు. ఆరోజు వగలు 11 గంటలకు సివు పై కోర్టుకు హాజరై సి అక్షేపణలు తెలుపుకోవలెను.

—బత్తుల సత్యనారాయణ, ఆద్యకేటు.



(5 వ పేజీ తొరవ)

డంలో గ్రామస్తుల శ్రద్ధానక్తులు, ఐక్య కృషి అదర్శప్రాయమంపే అతిశయోక్తి కాదు.

దిన్నెపెనుకూరుకు వున్నతవిద్యావకాశాన్ని కల్పించిన శ్రీ తిక్కవరపు రామరెడ్డి గారిని; దిక్కిన అవకాశాన్ని శ్రేష్ఠం గా నద్వినియోగంజేసుకుంటున్న గ్రామస్తులను అభినందిస్తున్నాము. శ్రీ రామరెడ్డి గారిపేరుతో అవతరించే ఈ విద్యానంస్థ మాడువూలు అరుకాయలుగా విలసిల్లి, వున్నతసోపానాలను నిర్మించుకోగలదని ఆశిస్తాము. జిల్లాపరిషత్తుకూడా అలస్యం లేకుండా అనుమతించి; గ్రామస్తుల స్వయంకృషిని ప్రోత్సహించవలసి వుంటుంది. —మా. వి.

రావూరు బియ్యం కరవు

రావూర్‌లో బియ్యం కొరత పీర్పడింది శేషా షావులలో, ఇతర అంగళ్లలో బియ్యం దొరకడంలేదు. కూలినాలిజేసు కొని, పి వూటకావూట కొనుక్కొనిగంజో కడుగోత్రాగి జీవించేజనం బాధపడు తున్నారు. ఇదిట్టావుంపే, రోజూ 40, 50 బస్తాలబియ్యం చిట్టివేలురోడ్డుమీద కడప ప్రాంతానికి ప్రయాణం సాగిస్తున్నాయి. దీన్ని అరికట్టేవారులేరు. ఇకనైనా ఈ దొంగరవాణాను అరికట్టి, రావూరులో బియ్యం కొరతను పిర్చవలసిందిగా కోరు తున్నాము. —ఖ. వి.

నాగమాంబాపురం వుత్సవాలు

బుర్రినమిత్తిలోని నాగమాంబాపురం గ్రామంలోకోడ్డుకు ప్రారంభోత్సవము, ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు కలెక్టరు శ్రీ ఎఱ్ఱా. కె. మురళీధర రావు. 1 వ తేది జరిగిన ఈ కార్యక్రమానికి జి. వ. చేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు అధ్యక్షత వహించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కాజుల వెంకట కృష్ణయ్య కలెక్టరు – చేర్మెన్‌గారలకు సన్మానపత్రాలు సమర్పించారు. సమితి అధ్యక్షుడు శ్రీ దొడ్డ లక్ష్మినరసారెడ్డి, సమితి సభ్యుడు శ్రీ ఎం. చంద్రశేఖర్, కోవూరు సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి, శ్రీ కోరాబత్తినచిన్నయ్య గారలు వుపన్యసించారు.

చేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు వుపన్యసిస్తూ హరిజనుల ఇండ్ల స్థలాలకుగా జిల్లాకు కేటాయించిన ధనం వినియోగం కానందున తిరుగా ప్రభుత్వానికి ఇచ్చివేయ వలసి వచ్చిందని; నిబంధనల అడ్డంకే ఈ వినలతకు కారణమని; 15 పిల్లనుండి వరిష్కారం కాకుండా నిల్చివున్న నంద ర్భాలుకూడా వున్నవని చెప్పారు. సక్ర మంగా నిర్వహింపబడడంలేదని తనిఖీలో తేలిన హాస్టల్లకుఆదనవుగ్రాంటు మంజూరు కావడంఆశ్చర్యకరమని శ్రీచంద్రశేఖరరెడ్డి నిశితంగా విమర్శించారు. బి. డి. ఓ. శ్రీ ఎం. శంకరయ్య వందననమర్పణం జేశారు. సర్‌పంచ్ చల్లని అల్పాహారవిందు చేశారు.

—ఖ. వి.

మడమనూరు సహాయనిధి

అగ్నిప్రమాద బాధితుల సహాయనిధికి కనువర్తి పాడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వల్లంరెడ్డి హరిశ్చంద్రారెడ్డిగారు రూ100లు ఇచ్చారు. దీనితోకలిసి మొత్తం రు 2914లు ద్రవ్యం, 9 కట్టల బియ్యం వసూలయ్యా యని చెప్తూ, అవసరు అదుకున్న దాత లందరికీ సహాయసంపు అధ్యక్ష కార్య దర్శులు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి, శ్రీ సి. వి. శేషారెడ్డిగారలు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

భారతరెడ్‌క్రాస్ సంపం వారిచ్చిన వస్త్రాలుకూడా నెల్లూరుకు చేరాయి. కలె క్టరుగారి నతీమణి వాటిని త్వరలో పంపకం చేస్తుంది.

పొదిలి సమితి

ఇటీవల జరిగిన సమితి 7 వ స్థాయి సంపు సమావేశంలో అధ్యక్షుడు శ్రీ రామరెడ్డి, అంపే అధికారవర్గం, ప్రతిపాదించిన 10 విషయములు వీగిపోయినవి. అధికారవర్గానికి, వ్యతిరేక వర్గానికి ఈ అంశాలపై దీర్ఘ వాదోపవాదాలు జరిగి, కడకు ఓటింగుకురాగా, అధికారవర్గానికి 2, వ్యతిరేక వర్గానికి 4 ఓట్లు వచ్చాయట. రామిరెడ్డిగారు అధ్యక్షులైనప్పటినుండి ఇలాంటి పరాజయ మెరుగడు.

దీనితర్వాత ఈ విషయాలు స్థాయి సంపూల సంయుక్తసమావేశం ముందు వుంచబడుతాయని తెలిసింది. అది జరిగిందోలేదో తెలియదు. —ఖ. వి.

నూళ్లూరుపేట వార్తలు

వి. డి. ఓ. గా కోవూరులోవుండిన ఐ. ఎ. ఎస్. ఆఫీసరు శ్రీ రంగాచారిగారు నియమింపబడి 6 తేది చార్జితీసుకున్నారు.

ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ను వీ సమితికి వేస్తామన్నా, సమితిఅధ్యక్షులు అదిరిపో తారు. ఒక్క సమితులేకాదు; ప్రెయినింగు ఏపిర్కారీలుపేస్తారన్నా, వీగ్రామానికి వేస్తారన్నా ఆ రివిన్యూవుద్యోగులుకూడా విముఖతచూపుతారు. సాధ్యమైనంతవరకు వారురాకుండా ప్రయత్నంచేసుకుంటారు. ఐ. ఎ. ఎస్. వార్డంపే అంత భయమెం దుకోమరి! వారికి కష్టసుఖాలు తెలియక పోవడం, కాగితాలతోతప్ప మనుషులతో సంబంధంలేకపోవడం; చట్టాలుతప్ప సమ స్యలు అర్థంకాకపోవడం; లౌకికం బొత్తుగా లేకపోవడం; అధికారఅధిక్యతపాలు ఎక్కు వగావుండడం– నిత్యం ప్రజలతో మెలగ వలసిన, మొగమోటాలుతప్పని అనధికా ర్లకు అలాంటివారితో కాస్త ఇబ్బందిగానే వుంటుంది. అందువల్లే కోవూరుసమితి అధ్యక్షుడు ఈ ఆఫీసరు తన సమితినుండి కదిలేవరకు నిద్రపోయినట్లులేదు. ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లనుండి తప్పించుకోడానికి ప్రయత్నించడంకాక, వారితోనూ మెల గడం నేర్చుకొని, వారిని ఒప్పించి మెప్పించి నమితిపాలనసాగిస్తే ఎంత బాగుంటుంది అనుకుంటుంటాం మా బోంట్లం. సూళ్లూరుపేట రామకృష్ణారెడ్డి గారు ఐ. ఎ. ఎస్. వి. డి. ఓ. తో సుహృ ద్భావంగా మెలగగలరని ఆశిస్తాం.


' ' '

జిల్లా వ్యవసాయ కాఖాధికారి శ్రీ ఎం. నరసింహారావుగారు 5, 6 తేదుల్లో సూళ్లూరుపేటలో క్యాంపుజేసి, కొత్తగా ప్రవేశపెట్టిన రైపింగ్ నేటివ్ వరికాలను పరిశీలించారు. సూళ్లూరుపేట కాలాకాలో నలుగురు రైతులు యు 5-60 లు హామిలో ఈపైరు సాగుచేశారని; ఇందులో కొగరా మాడి వాసి శ్రీ వి. రామమూర్తి నాయుడు ఒకరని; వారు 20 సెంట్ల నేలలో రైపింగ్ సాగుచేయగా, ఎకరాకు 32 బస్తాల (బస్తా 75 కిలోలు) దామాషాన వండిందని, శ్రీ నరసింగరావుగారు చెప్పారు. రైపింగ్ 120 రోజులలో వంటకొచ్చిందట. రావి సీజనులో గూడూరులో నంకరజాతి నల్ల పేయగా ఎకరాకు 2 వుట్లు పండిందని, ఈ ధరల్లో ఎకరాకు రూ 1500 లు ఆదాయం వచ్చిందనికూడా చెప్పారు. సూళ్లూరుపేట కాలాకాలోకూడా స్థానిక వ్యవసాయ కాఖాధికారి ఈ నంకరజాతి నల్ల, కొన్న పైర్లను పెట్టించుటకు కృషి జేస్తున్నారు.

' ' '

వ్యవసాయశాఖ డెమాన్స్ట్రేటరు శ్రీ సుబ్బయ్య కాళహస్తికి బదిలీ చేయబడి నారు. ఎరువు వు వ్యా గా మార్పుచెంద డంలో, పట్టుకున్న ఎరువులారీలు పరారు కావడంలో సుబ్బయ్యగారి పేరును పాత కులు వినివుంటారు. —మా. వి.

——



(వెందటి పేజీ తొరవ)

"స్లీపింగ్ పార్టనర్లు"కూడా హాజ రయ్యారు.

సీలం నంజీవరెడ్డిగారితో తమకు జరి వల నిశ్చయంగా పీర్పడిన విపేదాల గురించిన్ని, పి.సి. సుబ్బారెడ్డిపై తాము తీసుకోబోతున్న చర్యగురించిన్ని దేవర కొండలో ముఖ్యమంత్రి ప్రసంగించి తీర్తా రనే కావం విలేఖరులకు కలిగింది. ఇలా ఆశించిన వారందరికీ అశాభంగం కలిగిం దని వేరే చెప్పనక్కరలేదనుకుంటాను.

ఐతే దేవరకొండలో అనాడు ముఖ్య మంత్రిచేసిన ప్రసంగంలోను, మరునాడు మహబూబునగరంజిల్లా జరచర్లలో కాలేజి భవనానికి శంకుస్థాపనజేస్తూ ఆయనచేసిన ఉపన్యాసంలోను, రాష్ట్ర కాంగ్రెసులో కొంతకాలంగా పీర్పడుతున్న కొత్త వాతా వరణంవల్ల బాధ, కాంగ్రెస్ భవిష్యత్తు గురించి ఆసిశ్చితభావం వ్యక్తమయాయి. "న్యప్రయోజనాలకోసం, ద్వేషంతో నియం తృత్వ ధోరణిలో ప్రవర్తిస్తూ, మూడు నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర కాంగ్రెస్ ఐక్యతను విచ్ఛిన్నంచేయడానికి" కొందరు పూనుకున్నారు; దీన్ని కాంగ్రెస్ కార్య కర్తలు సహించకూడదని దేవరకొండ సభలో ముఖ్యమంత్రి చెప్పారు. "మాలో మాకే విపోవుట్టి కుట్ర ప్రవేశిస్తేతప్ప" కాంగ్రెస్ విజయంవల్ల తమకెలాంటి సంచేహం లేదని జరచర్లసభలో పేర్కొ న్నారు. ఈరెండు సభల్లోను కాంగ్రెస్ వాదుల్లో ఐక్యతనుగురించి ఆయన పదేపదే నొక్కిచెప్పడం చూస్తే, ఈ ఐక్యత లోపించింది, దీన్ని ఎవరో ప్రముఖులైన వారు పనికట్టుకొని లోపింపజేస్తున్నారు అనేభావం అయనలో ద్యోతక మవుతున్న దని చెప్పవచ్చును.

ఈనాటి స్థితినిబట్టి గోచరమవుతున్న వాస్తవమేమిటంపే బ్రహ్మానందరెడ్డిగారికి, కొన్నాళ్ళక్రితం–అరుమాసాలక్రితంకూడా– ఎవరూ ఊహించడానికికూడా అస్కారం లేనివిధంగా, అగాధమైన బేధాభిప్రా యాలు వీర్పడ్డాయి. "పి. సి. ప్రవర్తన వ్యవహారాన్ని ముఖ్యమంత్రి అంతగా పట్టించుకోవడంలేదు. పినాశైనా అయన్ను మంత్రి పదవిలోనుంది తొలగించడానికి ముఖ్యమంత్రి సంసిద్ధంగా వున్నారు. ఒక వేళ ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి పిదోవిధంగా నర్దుకొనమని కాంగ్రెస్ అధ్యక్షుడో, ప్రధానమంత్రో యిచ్చిన సలహాను పాటించి మంత్రివర్గంలోనుంది తొలగించకపోయినా మంత్రిగా చికాకు లను కలిగించలేని స్థితిలో "పి. సి."ని ఉంచగలగడంబ్రహ్మానందరెడ్డిగారికేమంత కష్టమైన పనికాదు. అయన ప్రధానంగా ఎదుర్కొనవలసినదీ తట్టుకోవలసినదీ సం జీవరెడ్డిగారే. ఈ విషయం అయనకు బాగాతెలుసు. ఈనాడు బ్రహ్మానందరెడ్డి వర్గమంటూ ఒకటి స్థిరంగా యేర్పడి పోయింది. ఐతే దీని బలమెంత యింకా తేలలేదు. కాంగ్రెస్ శాసన సభ్యుల్లో దాదాపు ప్రతివ్యక్తి పుట్టుపూర్వోత్తరాలు పుట్టంగా తెలిసిన బ్రహ్మానందరెడ్డిగారికి తెలియకపోలేదు. కాని ఇంకా బయటపడ లేదు.

సంజీవరెడ్డిగారికి సన్నిహితమైన అనుయాయులకు బ్రహ్మానందరెడ్డిగారిపై అవరి మితమైన అగ్రహం కలిగినమాట నిజం. పిరుకాక ఇంతవరకు సంజీవరెడ్డి–బ్రహ్మా నందరెడ్డిగార్లలో వేరం చూడలేని అనం ఖ్యాక కాంగ్రెసువాదులు రాష్ట్రమంతటా అయోమయంలో పడిపోయారు. పిరిద్దరిలో ఎవరినెన్నుకోవాలో అర్థంకాని స్థితిలో వున్నారు. కాని పివరికి బ్రహ్మానందరెడ్డి– తిమ్మారెడ్డిగార్లదని పైకేయి కావచ్చునని ఇప్పటివరకు సూచనలు కనిపిస్తున్నాయి.

సంజీవరెడ్డిగారికి బ్రహ్మానందరెడ్డిగారి కంపే నమర్థుడైన అనుయాయుడూ నమ చరుడూ ఆంధ్ర ప్రదేశంలో కనిపించరు. "పి. సి."ని అయనెవ్వడూ నమ్మలేదు. ఇక నూకల రామచంద్రారెడ్డినే సంజీవరెడ్డి గారు ఎన్నుకోవలసి వుంటుంది. కాని సంజీవరెడ్డిపట్ల అవంచల విశ్వాసమున్న వలువురికి రామచంద్రారెడ్డి నాయకత్వం అంగీకార యోగ్యంకాదు.

ఈవిధంగా సంజీవరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి ఉభయులుకూడా ఎదమొఖమూ పెద మొఖముగావున్నా ఒకేరకమైన మానసి కాందోళనలోనున్నారు. పిరివైపులేమిటో తేలని మూడ్నాం అనే ధోరణిలో సంజీవయ్య వర్గమున్నది. పిరిద్దరూ మళ్ళీ పికమైనా కావచ్చునన్న భయం వారికింకా లేకపో లేదు. అలాంటి అవిలాషే సంజీవరెడ్డివర్గం లోనూ వుంది.

——

విద్యను అర్జించు విద్యార్థుల్లారా! అపజయమొందిన బిడ్డల్లారా!!
ఆనందముతో అడుగు ముందుకు వేయండి!!!
మా విజయ పతాకాన్ని యెగురవేస్తున్నాం!!!

12-6-66 తేదిన కమిటీఅధ్వర్యమున

శ్రీ ఆనం వెంకటరెడ్డిగారి ప్రారంభోత్సవముతో

వ్యూపిల్సు ట్యుటోరియల్ కాలేజి,

ఏ. ఆర్. కాలేజి ఎదుట – నెల్లూరు.

P. U. C., 7th Form, S. S. L. C., Matric

లేబరేటరీ - లైబ్రరీ - హాస్టలు వసతులు.

బాలికలకు - ఉద్యోగులకు ప్రత్యేకపర్చాట్లు - లేడీటీచర్లు - స్కాలర్‌షిప్పులు
ప్రశంశనీయమైన ఉపాధ్యాయవర్గం - వ్యక్తిగత శిక్షణ గ్యారంటీ బాండ్లు.
త్వరపడుడు - సదవకాశం - విజయవాహనం - జయంమిది - సారధ్యంమాది.

——— జై హింద్ ———

అధ్యక్షులు :
శ్రీ R. సుబ్బారెడ్డి, M.A. B.ED.
ప్రిన్సిపాల్ (ఏ. ఆర్. కాలేజి)

పూర్తివివరములకు:-
ప్రాస్పెక్టస్
(10 పై.)

శ్రీ వేంకటేశ్వర ట్యుటోరియల్ కాలేజి

ఉస్మాకాసాహెబుపేట–నెల్లూరు-2

P. U. C., VIIth Form., S. S. L. C., & Matric

లకు తరగతులు ప్రారంభమైనవి.

వెంటనే చేరండి! విజయము తథ్యము!!

షరా:- హైస్కూలు తరగతులకు కూడ GOACHING
యేర్పాటు చేయబడును.

కె. వెంకటరమణయ్య, B. A., B. Ed., ప్రిన్సిపాల్.

తక్కువ చార్జీలతో - ఎక్కువమంది యాత్రికులతో పాల్గొని సుఖమైరుగని యాత్రా ప్రయాణమును కోరుకారా!
లేక 38 మంది యాత్రికులతో మాత్రమే పాల్గొని సుఖమయ యాత్రా ప్రయాణమునే కోరుకుంటారా!
మీరే నిర్ణయింది **4-7-66** తేదిన బయలుదేరనున్న "మా స్పెషల్ టూరిస్టు రైలుకారు"లో
పాల్గొని 55 రోజులలో 8000 కిలో మీటర్లు వయనింది ఆనందించండి.

సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలు

(కాశీ – బదరి – కాశ్మీర్‌లతో సహా)

2 పూటల భోజనము - కాఫీటిఫిన్ - కాశ్మీర్ - బదరిబస్సు - వసతి చార్జీలు - మరియు
ముఖ్యపట్టణములు చూచుటకును బస్సుచార్జీలతోసహా టికెట్టు 1-కి రూ. 750 లు మాత్రమే.

వివరములకు వేడే వ్రాయండి:- **ఆంధ్రా ట్రావెల్ సర్వీస్,**

బి. వి. రఘునాథం – నెం. 4 రు, రాయజీపిధి – నెల్లూరు.

Eidted, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thippirajuvari Street, Nellore (A. P.)